

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 97 పేజీలు : 10+4 వెల : 6.50


మంత్రి కెటిఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం

కాంగోలో వరద బీభత్సం.. 200 మందిపైగా మృతి

3లో

# బిజెపి, కాంగ్రెస్ హోరాహోరీ



నేటితో ప్రచారానికి తెర

అధికారాన్ని నిలబెట్టుకోవాలని బిజెపి, ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కర్ణాటక క్షేత్రంలో హోరాహోరీ పోరాడు తున్నాయి. ప్రధాని మోడీ, అమిత్‌షా, సోనియా గాంధీ సహా ఉభయులకు చెందిన అతిరథ, మహారథులందరు కర్ణాటకలోనే తిష్ఠవేసి తమ బల ప్రదర్శన చేస్తున్నారు. అసలు పరీక్ష ఇక రెండు రోజుల్లోనే.. ప్రచారానికి సోమవారంతో తెరపడుతోంది.

**కర్ణాటకలో పోటాపోటీగా ప్రచారం**

**బెంగళూరు నగరం చుట్టేసి వచ్చిన ప్రధానిమోడీ**

డెలివరీబాయ్ వేషం కట్టి ప్రచారం నిర్వహించిన రాహుల్

ఎన్నికల ప్రచారంలో రాహుల్ వెంట నడిచిన సోనియా

**బెంగళూరు, మే 7:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారగడువు సమీపిస్తున్న కొద్దీ ప్రధాన పార్టీలప్రచారం తారస్థాయికి చేరింది. భారతీయ జనతాపార్టీకే మళ్లీ అధికారం సాధించుకునే దిశగా బిజెపి ఆమూలాగ్రం తన బలం బలగాలను ఉపయోగిస్తోంది. మరోపక్క బిజెపి ప్రచార స్టార్‌గా రంగంలోకి దిగిన ప్రధానిమోడీ ఏకంగా రెండురోజుల పాటు 23 నియోజకవర్గాల్లో సుడి గాలి ర్యాలీ నిర్వహించారు. ≫2

# వచ్చే ఎన్నికల్లో బిఎస్పీ తెలంగాణలో పాగా

రాజ్యాంగాన్ని అవమానించిన కెసిఆర్‌ను ఓడించాలి

బిఎస్పీ అధినేత్రి మాయావతి

నేటికీ నెరవేరని అంబేద్కర్ లక్ష్యాలు



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ భరోసా సభలో బిఎస్పీ అధినేత్రి మాయావతికి ఏనుగు బొమ్మను బహూకరిస్తున్న ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ (సైదాబాద్), ఆగస్టు 7 ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని మారుస్తానన్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఓడించాలని బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయవతి అన్నారు. హైద్రాబాద్ ఎల్‌బినగర్ లోని సరూర్‌నగర్ స్టేడియంలో బిఎస్పీ ఆధ్వర్యంలో తెలంగాణా భరోసా' పేరిట నిర్వహించిన సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లక్ష్యాలు నేటికి కూడా నెరవేరలేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టిల కోసం అంబేద్కర్ రిజర్వేషన్లు తెచ్చినా ఇంకా ఆవర్గాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ఎస్‌సి, ఎస్‌టిల కోసం మరిన్ని చట్టాలు తేవాలని న్యాయమంత్రిగా అంబేద్కర్ భావించినప్పటికి ఆయన మాటలను అప్పటి ప్రధాని నెహ్రూ పట్టించుకోలేదన్నారు. జ్యోతిభా పూలే, అంబేద్కర్, నారాయణ గురు చూపిన బాటలో పయనిద్దామని ఆమె పిలుపునిచ్చారు.అంబేద్కర్ లక్ష్యాలను కాన్షిరామ్ ముందుకు తీసుకువెళ్లారని అన్నారు. కాన్షిరాం చూపిన పోరాట మార్గంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు బలహీనవర్గాల కోసం తాను తన జీవితాన్ని అంకితం చేశానని అన్నారు. అంబేద్కర్ పేరుతో తెలంగాణలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందని ఆమె ≫2



ఆదివారం హైదరాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

# 'నీట్' ప్రశాంతం

కష్టంగా ఫిజిక్స్ ప్రశ్నలు

మణిపూర్‌లో పరీక్ష వాయిదా వేసిన కేంద్రం

ఖమ్మంలో తండ్రి, కూతురు పరీక్షకు హాజరు

**నిమిషం నిబంధనతో పరీక్ష రాయలేకపోయిన పలువురు విద్యార్థులు**

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్‌తోపాటు 10 మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ -2023 పరీక్ష ఆదివారం దేశ వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. మణిపూర్‌లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఆదివారం జరగాల్సిన నీట్ పరీక్షను వాయిదా వేశారు. ఎప్పుడు ≫2

# వారు రాజకీయ పర్యాటకులే

ప్రియాంక పర్యటనను ఎడ్యుకేషన్ టూర్‌గా మార్చుకోవాలి

**కాంగ్రెస్ చాలా ఫ్రస్టేషన్‌లో ఉంది.. ఆ పార్టీ తరపున ప్రియాంక క్షమాపణ చెప్పాలి**

నిరుద్యోగ సమస్య పరిష్కరించలేని కాంగ్రెస్, బిజెపి: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే7:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తనదైన శైలిలో స్పందించారు. ప్రియాంకగాంధీ తన పొలిటికల్ టూర్‌ని ఎడ్యుకేషన్ టూర్‌గా మార్చుకుని,తెలంగాణలోని తమ పరిపాలన విధానాలను.. ప్రజలకు అందుతున్న వాటి ఫలాలలను తెలుసుకోవాలని కోరారు. కాంగ్రెస్,బిజెపిలు ఎంప్లాయిమెంట్ పాలసీ ఒకటి ఉంటే దేశంలో ఇప్పుడు నిరుద్యోగ సమస్య ఉండేది కాదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగాన్ని పెంచి పోషించినందుకు యువతకు ముందుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సకాలంలో తెలంగాణ ఇవ్వక... నీళ్ల నిధులు నియామకాలు నినాదంతో పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారుల బలిదానాలకు కారణమైనందుకు ప్రియాంకగాంధీ కాంగ్రెస్ పార్టీ తరఫున క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో 2.2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు.. ప్రైవేటు రంగంలో 22లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ తరహాలోనే జాతీయ పార్టీలైన కాంగ్రెస్,బిజెపిలు పనిచేస్తే ఏ ఒక్కరూ నిరుద్యోగిలా మిగిలే వారు కాదని కెటిఆర్ స్పష్టం చేశారు.యువ సంఘర్షణ సభ పేరుతో



రాష్ట్రానికి వస్తున్న ప్రియాంక గాంధీ.. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ చేసిన నియామకాలు, కల్పించిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు, యువతకు చేసిన మంచిని చెబితే బాగుంటుందని పేర్కొన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో సంక్షోభానికి కేంద్రంగా ఉన్న తెలంగాణ... తొమ్మిదేళ్ల కెసిఆర్ పాలనలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఎదిగిందని కెటిఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో తాగునీటి కోసం కిలోమీటర్లకు కిలోమీటర్లు నడిచిన విషయాన్ని... తెలంగాణ ఆడబిడ్డలు ఇంకా మరిచిపోలేదన్న సంగతిని ప్రియాంకగాంధీ గుర్తుంచుకోవాలని కెటిఆర్ అన్నారు. 2004 కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో పెట్టినప్పుడే తెలంగాణ ఇచ్చి ఉంటే వందల మంది తెలంగాణ బిడ్డల బలిదానాలు జరిగి ఉండేవి కాదన్న సత్యాన్ని ఆమె తెలుసుకోవాలని పేర్కొన్నారు. సోనియాగాంధీని బలిదేవత అన్న వ్యక్తికే సిపిసి చీఫ్ పదవి ఇచ్చిన కాంగ్రెస్ నాయకత్వానిదని కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఈ విషయం అమాయకత్వమో,ఆత్మహత్యా సదృశ్యమో తేల్చుకోవాలని కెటిఆర్ స్పష్టం చేశారు. కానీ తెలంగాణ ప్రజలు తమ చిరకాల స్వప్నమైన రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ చేతిలోనే భవిష్యత్తును పదిలంగా భద్రపరుచుకున్న సంగతిని... పొలిటికల్ టూరిస్ట్ ప్రియాంకగాంధీ ఈ పర్యటనలో తెలుసుకుంటారని కెటిఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

పదేళ్లుగా అధికారంలో లేకపోవడంతో కాంగ్రెస్ నేతలు ఫ్రస్టేషన్‌లో ఉన్నారని సంగతిని తాము అర్థం చేసుకోగలమని పేర్కొన్నారు. రాజకీయ నిరుద్యోగులుగా మారిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం కోసం ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతను రెచ్చగొట్టాలని చూస్తే తెలంగాణ సమాజం సహించదని హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఏపీపీఎస్సీ ద్వారా కాంగ్రెస్ భర్తీ చేసిన నియామాకలెన్ని? అని ప్రశ్నించారు. కేవలం తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నియామకాలెన్నో తెలుసుకోవాలన్నారు. రాత పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన తెలంగాణ బిడ్డలకు ఇంటర్వ్యూల్లో అన్యాయం చేసిన నాటి చేదు జ్ఞాపకాలు ఇంకా తమ కళ్ల ముందే కదలాడుతున్నాయన్నారు. నాటిఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ≫2



# 11న సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్

హాజరు కానున్న వేలాది మంది

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**హైదరాబాద్, మే 7 ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్‌తో న్యాయ విచారణ జరిపించాలని, బాధ్యుడైన మంత్రి కెటిఆర్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరీక్షల రద్దుతో నష్టపోయిన ప్రతి నిరుద్యోగికి లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు నిరుద్యోగులందరికి నిరుద్యోగ భృతి ఇవ్వాలనే డిమాండ్‌తో ఈనెల 11న ఉమ్మడి మెదక్ జిలాన కేంద్రంలోని సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్ నిర్వహించబోతున్నామన్నారు. బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ నిరుద్యోగ మార్చ్‌కు నిరుద్యోగులు, ప్రజాస్వామిక వాదులంతా భారీ ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ≫7

# రేపు ఇంటర్ ఫలితాలు

**రెండు విడుతలుగా చెక్‌చేసి ఫలితాలు సిద్ధం చేసిన బోర్డు**

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి 15 నుంచి 23 వరకు జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను ఈ నెల 9న విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఇప్పటికే మూల్యాంకనాన్ని పూర్తి చేసిన ఇంటర్ బోర్డు.. మూల్యాంకనం అనంతరం నిర్వహించాల్సిన కోడింగ్, డీకోడింగ్ పనులను సైతం పూర్తి చేసింది. వార్షిక ఫలితాలను విడుదల చేయడానికి ఇప్పటికే రెండు విడతలుగా డీకోడింగ్ చేసిన ఫలితాలను క్రాస్ చేసుకున్నట్టు సమాచారం. అయితే ఫలితాల వెల్లడికి సంబంధించి ప్రభుత్వ అనుమతి కోసం ఇంటర్ బోర్డు అధికారులు ఎదురుచూస్తున్నట్టు సమాచారం. విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కేటాయించే సమయం మేరకు ఫలితాలను వెల్లడించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మంత్రి అనుమతిస్తే ఈ నెల 9న ఫలితాలను విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు అధికారులు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ≫2

# నేడు, రేపు ఎఇఇ పరీక్షలు

పరీక్షకు 45 నిమిషాల ముందు వరకు కూడా హాల్‌టికెట్ డౌన్‌లోడ్‌కు అవకాశం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వశాఖల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ (ఏఈఈ) పోస్టుల భర్తీ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నేడు(సోమవారం), రేపు(మంగళవారం) పరీక్షలను నిర్వహించనున్నారు. నేడు 100 ఏఈఈ(అగ్రికల్చర్) పోస్టుల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) పరీక్షను నిర్వహించనుంది. అలాగే మరో 97 ఏఈఈ(మెకానికల్) పోస్టులకు సంబంధించి రేపు(మంగళవారం) పరీక్షను నిర్వహించనున్నారు. వీరి హాల్ టికెట్స్‌ను ఈ నెల 2 నుంచే టీఎస్‌పీఎస్‌సీ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్‌కు అవకాశం కల్పించారు. పరీక్షకు 45నిమిషాల ముందు వరకు కూడా తమ హాల్ టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు.నేడు, రేపు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో ≫2



# నేడు నగరానికి ప్రియాంకగాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే7:** ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ టూర్ షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నాయి. సోమవారం సాయంత్రం 3.30 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేటకువస్తారు. బేగంపేట నుంచి రోడ్డు మార్గాన ఎల్బీనగర్ చౌరస్తాకు చేరుకుంటారు. అక్కడ శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళి అర్పిస్తారు. ఎల్బీనగర్ నుంచి సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకుంటారు. సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ సంఘర్షణ సభలో ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ఇటీవలి కాలంలో వివిధ ప్రామాదాల్లో చనిపోయిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు బీమా సాయం అందించనున్నారు. ప్రియాంక ప్రసంగం 20 నుంచి 25 నిమిషాల పాటు ఉంటుంది. సభముగిసిన తర్వాత... బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనమవుతారు. ప్రియాంకగాంధీకి తెలంగాణలో ఇది తొలి రాజకీయ సభ కావడంతో విజయవంతం చేసేందుకు పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ఉన్న ప్రియాంక ఆ రోజు తనకున్న టైట్ షెడ్యూల్‌తో అతి తక్కువ సమయం మాత్రమే ≫2

# బంగారు బాతును చంపేస్తారా?

ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే విధంగా ఒఆర్ఆర్ టెండర్ ప్రక్రియ

**తప్పు చేయకుంటే విచారణకు సిద్ధమా?**

**బిజెపి సర్కార్ వచ్చాక ఒఆర్ఆర్ భూములపై విచారణ జరిపిస్తాం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, మే 7 ప్రభాతవార్త:** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డును అతి తక్కువ ధరకు ప్రైవేటు సంస్తకు కట్టబెట్టడం వెనుక ఒక పెద్ద స్కాం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఔటర్‌రింగ్ రోడ్డు ఒకబంగారు బాతులాంటిదన్నారు. అలాంటి బంగారు బాతును కెసిఆర్ కుటుంబం చంపేస్తుందని అన్నారు. ఈటెండరు ప్రక్రియపై ఆడిట్ చేయిస్తారా? లేదంటే సిబిఐ దర్యాప్తుకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ఇందులో అక్రమాలు జరగలేదని అంటే మీరు నీతి వంతులైదే మీరు సిబిఐ విచారణకు కల్వకుంట్ల కుటుంబం సిద్దంగా ఉందని ప్రశ్నిస్తున్నా అన్నారు. పట్టపగలు హైదరాబాద్ చుట్టూ వేలాది కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడుతున్నారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తామన్నారు. ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. బాధ్యులు ఎవరైనా కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు. ఈ కుంభకోణానికి ఎవరెవరికి ఎంత వాటా ఉందో తేలాల్సిన అవసరం ఉందన్నారు.

ఒఆర్ఆర్ బిడ్‌లో తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేసుకున్న ఐఆర్‌బి ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ లిమిటెడ్ కంపెనీకి రింగ్ రోడ్డు బాధ్యతలు అప్పగించారన్నారు. రూ.7380 కోట్ల రూపాయలు చెల్లించి, 30 సంవత్సరాల పాటు ఔటర్ రింగ్‌రోడ్డు నిర్వహణ చేస్తూ ఆ కంపెనీకి కట్టబెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇప్పటికే అక్కడ ఔటర్‌కు సంబందించిన టోల్ వసూలు చేసే ఈగల్ ఇన్‌ఫ్రా కంపెనీకి రూ.415కోట్ల రూపాయలు హెచ్‌ఎండిఏకు చెల్లించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. దీని ద్వారా యేడాదికి రూ.415 కోట్ల రూపాయలు పెట్టబడి హెచ్‌ఎండిఏకు చెల్లించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. దీని ద్వారా యేడాదికి రూ.415కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి టోల్ ద్వారా వస్తుందన్నారు. ఈగల్ ఇన్ ఫ్రా కంపెనీ చెల్లిస్తున్న బేస్ ప్రైస్ తీసుకున్నప్పుడు యేడాదికి 5శాతం పెంచి చూసుకుంటే 30 ఏళ్లకు హెచ్‌ఎండిఏకు రూ.30వేల ≫2



ఆదివారం బెంగళూరులో ప్రధాని మోడీ రోడ్‌షో



ఆదివారం బెంగళూరులో డెలివరీబాయ్ వేషం కట్టి ప్రచారం నిర్వహించిన రాహుల్

# బిజెపి, కాంగ్రెస్ హోరాహోరీ

≫ ముందురోజు 26 కిలోమీటర్లమేర 13 నియోజకవర్గాల్లో ఎన్నికల ర్యాలీ నిర్వహించిన ప్రధానిమోడీ ఆదివారంసైతం పదికిలోమీటర్లమేర మరో పదినియోజకవర్గాల్లో చుట్టివచ్చారు. అనంతరం నాలుగు బహిరంగసభల్లోకూడా ప్రసంగించారు. ఈసారి పర్యటనల్లో అభివృద్ధి అజెండాను పక్కనపెట్టి పార్టీలపై విమర్శలు పెరిగాయి. సుమారు వారంరోజులపాటు కర్ణాటకపైనే ఫోకస్‌పెట్టిన ప్రధానిమోడీ తన ప్రచారాన్ని మరింత ఉధృతంగానిర్వహించారు. అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాసైతం భారీ ఎత్తున రోడ్‌షోలు నిర్వహించారు. ప్రచారానికి 48 గంటలముందు గడువు ముగుస్తున్న దశలో కాంగ్రెస్, బిజెపిలు రెండూ కూడా పోటాపోటీగాప్రచారంనిర్వహించాయి. సోమవారం సాయంత్రం ఐదుగంటలతోనే ప్రచారగడువు ముగుస్తుండటంతో ఇక ప్రధాన పార్టీలనేతలు తెరవెనుక రాజకీయాలు షురూచేస్తున్నారు. ఓటు బ్యాంకును పటిష్టంచేసుకునేందుకు తాపత్రయపడుతున్నారు. నియోజకవర్గాలవారీగా అభ్యర్థులతోపాటు బాధ్యులకు ఎన్నికల విధులు అప్పగించారు. ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు మాజీ ఎంపి రాహుల్‌గాంధీ సైతం నియోజకవర్గాలను చుట్టి వస్తున్నారు. అన్నింటికంటే సుదీర్ఘకాలం పాటు ఎన్నికల ప్రచారానికి ఆరోగ్యకారణాలరీత్యా దూరంగా ఉన్న ఎఐసిసి మాజీ అద్యక్షురాలు సోనియా గాంధీ ఈసారి కర్ణాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్‌తో పాటు పాల్గొన్నారు. ఆమెతోపాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, కెపిసిసి చీఫ్ డికెశివకుమార్, ఎఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్, మాజీ సిఎం సిద్ధరామయ్యఇతర అగ్రనేతలందరూ ప్రచారంలో తోడునిలిచారు. ఓటర్లను ఆకర్షించేందుకు రాహుల్ డెలివరీ బాయ్ వంటివేషాలు కూడా కట్టి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేసారు. ఇక ఇతర పార్టీలపరంగా ప్రచారం జరిగినా ప్రధానపోటీ ఈరెండు పార్టీలమధ్యనే జరిగింది. ఇక మూడోపార్టీగా ఉన్న జెడిఎస్ ఈసారి ప్రచారంలో వెనుకబడిందనే చెప్పాలి. పార్టీ అధ్యక్షుడు మాజీ సిఎం కుమారస్వామి, మాజీ ప్రధాని దేవెగౌడ తదితరులతోపాటు ఇతర కీలక నేతలుప్రచారంచేస్తున్నారు. పలువురు కన్నడ నటులు కూడా ఈ రెండుపార్టీలతరపున అభ్యర్థులకోసం ప్రచారంనిర్వహించారు. ఏపార్టీ అధికారంలోకి వచ్చినా తమ పార్టీ మద్దతు తప్పదని సంకీర్ణ ప్రభుత్వం ఖాయం అన్న ధీమా జెడిఎస్‌లో వ్యక్తం అవుతోంది. ఎన్నికల సర్వేలు ఓపక్క కాంగ్రెస్‌పార్టీకే ఓటర్లు అనుకూలంగా ఉన్నారని బాహాటంగానే చెప్పాయి. దీనితో బిజెపి ఫోకస్ మరింతపెరిగింది. కర్ణాటకలో ప్రభుత్వంపై వ్యతిరేకత భారీ ఎత్తున ఉన్నట్లు గుర్తించింది. దీనికితోడు ఓటర్లలో నెలకొన్న నిరుద్యోగం, పేదరికం కూడా పార్టీని ఓటమి పాలుచేయగలవన్న భావన వ్యక్తం కావడంతో వేలకోట్లు ప్రాజెక్టులరూపంలో కుమ్మరించి ఉపాధికల్పనకు పెద్దపీటవేసింది. మొత్తం 224 అసెంబ్లీస్థానాలకు ఒకేరోజు ఎన్నికలు నిర్వహిస్తుండటం, 12వతేదీనే ఓట్లలెక్కింపునిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిర్ణయించడంతో ఇపుడు ప్రధానపార్టీలన్నీ తమ ఓటుబ్యాంకును పరిరక్షించుకునే కార్యక్రమంలోపడ్డాయి. ప్రస్తుత అసెంబ్లీలో భారతీయ జనతాపార్టీకి 119 మంది ఎమ్మెల్యేలుండగా కాంగ్రెస్‌పార్టీకి 75, జెడిఎస్‌కు 28 స్థానాలున్నాయి. ఇపుడు పార్టీప్రతిష్టాత్మకంగాతీసుకుంటున్నందున ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అత్యంత కీలకంగా మారాయి. మెజార్టీమార్కు 113 స్థానాలు దాటి కనీసం 120 స్థానాలైనా దక్కించుకోవాలనే కృషిలో ఇపుడు పార్టీలు తహతహలాడుతున్నాయి. గతంలోజరిగిన తిరుగుబాటుతరహా ఎదురయినా కూడా ప్రభుత్వానికి ఢోకాలేనివిధంగా సీట్లు సాధించే లక్ష్యంతోప్రధానపార్టీలు కృషిచేస్తున్నాయి. కర్ణాటక గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలన్నీ కూడా ఇపుడు పార్టీల జెండాలతో రెపరెపలాడుతున్నాయి. మోడీ పర్యటన సందర్భంగా బెంగళూరు నగరాన్ని కాషాయ మయం చేసేసారు.

# రేపు ఇంటర్ ఫలితాలు

≫ ఈ నెల 15 నుంచి 23 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరిగాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు. పరీక్షలకు 9,47,699 మంది పరీక్ష ఫీజును చెల్లించారు. ఫీజు చెల్లించిన వారిలో 96 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇంటర్ సంస్కృతం జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాంకనాన్ని మార్చి 24 నుంచే ప్రారంభించి.. సబ్జెక్టులు.. మిగిలిన లాంగ్వేజెస్‌కు సంబంధించి మొత్తం 4 విడతల్లో మూల్యాంకనాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని నిర్వహిచారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:07/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 639752
2nd Prize Rs.7000/- 84137
3rd Prize Rs.3500/-
12719 17221 17453 19597 24218
25152 28184 61293 73963 77854
4th Prize Rs.200/-
0272 1416 2391 5410 6177 6562 6695
7234 9809 9984
5th Prize Rs.100/-
0454 4745 6432 6653 7318 7512 7805
7948 8252 9629
6th Prize Rs.50/-
0358 0948 2467 4719 5934 7535 8894
0418 0964 2834 4814 6079 7677 9205
0459 1070 2973 4893 6259 7755 9343
0558 1313 3004 4934 6531 7764 9361
0601 1339 3088 4962 6666 7938 9411
0609 1516 3109 5047 6741 7986 9535
0610 1538 3111 5269 6939 8083 9627
0640 1793 3714 5272 7026 8240 9745
0714 1836 4016 5338 7136 8303 9815
0717 2179 4124 5398 7153 8584 9830
0767 2194 4145 5661 7198 8670
0787 2214 4370 5819 7228 8680
0800 2233 4453 5833 7383 8719
0864 2238 4560 5842 7408 8742
0895 2313 4659 5851 7502 8745

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 485623
2nd Prize Rs.7000/- 69042
3rd Prize Rs.3500/-
11361 11441 13744 29538 37191
46308 56968 81813 86250 91977
4th Prize Rs.200/-
0130 1258 3516 4679 5475 6099 6184
6838 6918 9271
5th Prize Rs.100/-
2202 2276 4911 5545 7410 7678 8144
8511 8792 9273
6th Prize Rs.50/-
0117 1808 2993 4991 6059 7526 9249
0271 1867 3044 5153 6100 7566 9345
0322 1899 3099 5252 6332 7656 9362
0360 1984 3267 5273 6431 7707 9407
0393 2004 3323 5334 6512 8023 9625
0429 2014 3388 5445 6522 8026 9661
0606 2364 3486 5464 6667 8053 9669
0646 2521 3616 5566 6724 8269 9776
0755 2535 3719 5631 6881 8423 9894
0899 2751 3844 5722 7019 8434 9954
0926 2758 4339 5727 7174 8506
1296 2774 4381 5746 7202 8821
1458 2901 4412 5757 7311 8911
1587 2960 4443 5800 7363 8998
1644 2964 4591 5842 7462 9157

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:07/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 779387
2nd Prize Rs.7000/- 54907
3rd Prize Rs.3500/-
07682 14903 15467 47743 51573
56100 59288 61760 81304 99168
4th Prize Rs.200/-
0466 1742 1834 3022 3181 4586 6149
8136 8437 9268
5th Prize Rs.100/-
0875 3329 4544 5027 5261 7677 7855
8134 8442 9884
6th Prize Rs.50/-
0025 1565 2556 3707 5432 7569 9002
0312 1659 2646 3739 5472 7607 9016
0348 1672 2665 3935 5750 7643 9057
0380 1750 2881 4092 5989 7756 9172
0431 1842 2926 4130 6115 7792 9237
0440 1976 2960 4173 6165 7831 9762
0513 2033 3078 4237 6279 7852 9791
0617 2060 3303 4423 6305 7873 9833
0667 2111 3451 4647 6412 8178 9849
0751 2223 3465 4717 6551 8253 9944
1131 2293 3466 4807 7056 8278
1261 2350 3516 4859 7397 8430
1373 2473 3518 4870 7430 8607
1394 2501 3573 5110 7479 8870
1468 2539 3621 5115 7489 8899

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 536244
2nd Prize Rs.7000/- 47736
3rd Prize Rs.3500/-
03474 12476 21150 25707 40370
53083 65249 82466 85404 90826
4th Prize Rs.200/-
0177 2023 2487 2852 3087 4033 4335
6568 7166 9617
5th Prize Rs.100/-
0348 1439 4441 7137 7320 7367 8025
8392 9423 9934
6th Prize Rs.50/-
0027 1608 3213 4579 5885 7384 9127
0077 1793 3283 4589 5926 7470 9203
0316 1865 3358 4803 6002 7625 9272
0435 2010 3391 4834 6012 7775 9393
0479 2124 3415 4886 6061 7931 9454
0615 2233 3496 5138 6110 8121 9455
0747 2465 3539 5271 6161 8181 9753
0895 2468 3636 5543 6219 8188 9767
0901 2489 3679 5559 6326 8290 9890
0920 2563 3729 5566 6339 8399 9894
0997 2805 3849 5610 6574 8401
1159 2935 3933 5683 7051 8402
1196 2982 4113 5719 7103 8528
1368 3061 4255 5746 7115 8794
1592 3094 4533 5860 7374 8934

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:07/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 116980
2nd Prize Rs.7000/- 42199
3rd Prize Rs.3500/-
16621 34787 43855 44609 46852
56161 57235 72267 87084 93824
4th Prize Rs.200/-
1788 2213 4228 5477 5820 6225 6365
6777 8261 9778
5th Prize Rs.100/-
0858 1510 2144 2605 4972 5212 6197
8238 9365 9543
6th Prize Rs.50/-
0117 1450 3297 4813 6444 7878 9506
0173 1504 3409 4836 6474 8078 9517
0368 1586 3471 4856 6531 8345 9526
0444 1881 3512 4904 6538 8406 9588
0484 2271 3516 5024 6550 8413 9652
0503 2408 3658 5091 6834 8427 9756
0518 2456 3702 5102 6853 8456 9771
0549 2643 3806 5313 6929 8511 9850
0653 2651 3821 5690 7037 8513 9868
0718 2855 3993 5863 7069 9024 9978
0801 2918 4008 5969 7172 9044
0855 3146 4014 6011 7267 9183
0962 3179 4233 6064 7529 9225
1162 3263 4427 6263 7593 9373
1394 3273 4641 6276 7723 9374

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 964645
2nd Prize Rs.7000/- 93478
3rd Prize Rs.3500/-
01417 17006 32808 46273 51662
53539 55382 56924 81216 99227
4th Prize Rs.200/-
0442 0836 3203 4004 5325 5518 5546
6145 7892 8489
5th Prize Rs.100/-
0997 1397 1586 1623 4433 6245 7232
8854 9325 9621
6th Prize Rs.50/-
0157 1457 3334 4275 5403 6753 8475
0288 1561 3336 4355 5429 7037 8576
0390 1570 3350 4481 5432 7416 8628
0409 1765 3468 4516 5503 7494 8817
0525 1916 3532 4520 5539 7496 8836
0696 2024 3580 4585 5611 7571 9181
0710 2113 3779 4700 5754 7651 9441
0763 2230 3914 4799 5794 7741 9705
0952 2459 4026 4800 5867 7765 9794
1047 2887 4056 4912 5900 7789 9901
1110 2965 4135 4959 6087 7862
1128 3075 4190 4985 6202 7887
1248 3102 4229 5039 6313 8061
1292 3240 4235 5055 6665 8142
1400 3304 4274 5348 6716 8368

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:07/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 267217
2nd Prize Rs.7000/- 82049
3rd Prize Rs.3500/-
02599 04159 13567 16964 23340
27176 44040 62097 66283 79835
4th Prize Rs.200/-
2796 3345 4332 4564 6643 7316 7519
8313 9493 9569
5th Prize Rs.100/-
2012 2397 2832 2855 4206 5023 5100
5341 6146 6759
6th Prize Rs.50/-
0001 1324 3126 4546 5861 7983 9087
0011 1477 3314 4604 6168 8048 9137
0040 1673 3357 4630 6173 8107 9221
0214 1680 3370 4723 6229 8119 9263
0328 1803 3429 4838 6241 8310 9433
0387 2106 3488 4929 6469 8340 9489
0481 2197 3553 5046 6525 8407 9522
0654 2266 3638 5049 6578 8474 9540
0719 2342 3724 5211 6819 8630 9712
0748 2493 3842 5230 7134 8632 9818
0856 2859 3880 5258 7570 8884
1070 2981 3894 5591 7585 8986
1117 3008 4072 5631 7714 9012
1311 3032 4315 5659 7810 9013
1319 3118 4369 5684 7936 9031

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 885329
2nd Prize Rs.7000/- 75617
3rd Prize Rs.3500/-
10442 11693 19007 19996 41103
55766 66566 73395 78903 99066
4th Prize Rs.200/-
0611 2532 3936 4125 5756 6432 7121
8086 8373 8626
5th Prize Rs.100/-
0077 1248 3376 5688 6094 6680 7757
7894 7917 9505
6th Prize Rs.50/-
0302 1807 3317 4726 6675 7750 9340
0308 1879 3485 4728 6690 7780 9379
0393 1918 3633 4930 6696 7788 9450
0443 1927 3685 4939 6862 7876 9490
0596 2070 3823 5131 6937 7989 9555
0768 2114 3837 5630 6997 7993 9564
0862 2115 3983 5657 7073 8056 9593
0940 2137 4000 5711 7157 8107 9683
1368 2202 4105 5742 7243 8729 9838
1407 2344 4219 5760 7343 8973 9972
1521 2726 4287 5899 7425 9082
1562 2778 4304 6048 7508 9095
1620 2874 4450 6294 7639 9143
1627 3047 4527 6480 7645 9164
1675 3213 4621 6562 7663 9322

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:07/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 669618
2nd Prize Rs.7000/- 45330
3rd Prize Rs.3500/-
10970 18233 21983 45597 48383
78749 79383 80858 82305 95658
4th Prize Rs.200/-
1070 1315 1874 2435 4574 4665 5349
6136 6405 9129
5th Prize Rs.100/-
1619 2059 3215 4722 6288 6541 6614
7067 8598 9186
6th Prize Rs.50/-
0110 1852 2892 4136 5348 6892 9117
0121 1946 2950 4208 5360 7286 9190
0204 2036 2971 4255 5361 7442 9219
0395 2180 2994 4356 5395 7488 9330
0523 2329 3023 4504 5484 7494 9478
0580 2330 3073 4568 5495 7761 9588
0984 2382 3110 4606 5578 7777 9629
1149 2457 3174 4687 5888 7786 9782
1216 2496 3359 4755 6209 7917 9853
1309 2567 3506 4866 6233 8010 9940
1343 2676 3599 4948 6254 8290
1532 2679 3600 5024 6633 8439
1704 2772 3642 5058 6764 8581
1747 2785 3650 5093 6822 8917
1805 2825 3918 5269 6837 8969

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 135712
2nd Prize Rs.7000/- 73921
3rd Prize Rs.3500/-
02330 09161 15090 17027 69501
74255 75370 77582 81775 93346
4th Prize Rs.200/-
2171 2970 3601 4405 4559 6314 6712
7665 8523 9874
5th Prize Rs.100/-
1185 1406 1848 1979 2488 5233 6684
6812 7341 9516
6th Prize Rs.50/-
0082 1844 3402 4916 6564 7794 9410
0085 1993 3584 5340 6915 7873 9439
0441 2141 3701 5362 6964 7893 9580
0508 2228 3777 5391 7064 8088 9640
0604 2243 3820 5394 7124 8385 9680
0722 2261 3949 5514 7309 8386 9735
1004 2364 3986 5592 7325 8582 9817
1033 2557 4186 5757 7380 8588 9843
1122 2558 4234 5872 7411 8625 9856
1396 2572 4409 5945 7522 8724 9950
1451 2598 4439 6097 7558 8768
1477 2711 4487 6267 7696 9213
1722 2940 4634 6320 7699 9249
1765 3251 4641 6452 7723 9287
1838 3349 4794 6499 7781 9310

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:07/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 351703
2nd Prize Rs.7000/- 62619
3rd Prize Rs.3500/-
16721 27846 38228 38738 49589
51144 62228 73428 84960 95412
4th Prize Rs.200/-
1195 2155 2765 3211 3299 6182 6439
6680 7305 9990
5th Prize Rs.100/-
0489 2425 2885 5291 6551 6586 6879
8678 8685 8862
6th Prize Rs.50/-
0099 1732 2815 5023 6534 7732 9276
0201 1807 3025 5137 6644 8070 9301
0272 1902 3140 5150 6654 8141 9476
0511 1949 3234 5265 6774 8172 9492
0564 1970 3388 5319 6815 8180 9499
0580 2082 3519 5353 6846 8287 9530
0704 2294 3749 5749 7047 8531 9610
0971 2344 3787 5764 7205 8533 9762
1113 2371 3958 5829 7230 8633 9840
1322 2428 3969 5923 7313 8646 9886
1346 2457 4050 6111 7357 8817
1416 2467 4081 6188 7376 9058
1475 2634 4105 6245 7472 9070
1498 2780 4366 6302 7639 9137
1556 2785 4691 6361 7678 9151

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 859328
2nd Prize Rs.7000/- 61121
3rd Prize Rs.3500/-
15858 26407 26851 37692 48949
59648 61650 72795 83570 94407
4th Prize Rs.200/-
1116 1656 2328 3635 4009 4312 5040
7504 8537 9835
5th Prize Rs.100/-
0875 1008 2361 3463 7283 7503 7648
9352 9759 9940
6th Prize Rs.50/-
0002 1193 2610 4597 5982 7924 8959
0143 1218 2664 4710 6025 7986 8976
0163 1397 2918 4862 6235 8007 9565
0212 1513 3055 4920 6421 8013 9573
0354 1657 3180 4998 6736 8117 9599
0596 1734 3449 5185 6793 8161 9612
0610 1836 3476 5352 6945 8300 9823
0822 1995 3829 5361 6969 8463 9970
0842 2119 3859 5374 6973 8492 9972
0877 2223 3899 5509 7658 8505 9986
0911 2245 3943 5743 7708 8513
0916 2258 3952 5795 7731 8514
1143 2377 4023 5833 7886 8645
1164 2412 4417 5899 7907 8798
1166 2464 4451 5922 7911 8932

# వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో పాగా

≫ మండి పడ్డారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టి మరోసారి రాజకీయ స్వార్థం కోసం ఓట్ల రాజకీయం చేస్తున్నారని మండి పడ్డారు. అంబేద్కర్ పేరుతో రాజకీయాలు చేయడం ముఖ్యమంత్రి కెసిఆర్ మానుకోవాలని ఆమె హితవు పలికారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులను మోసం చేయడం బిఆర్‌ఎస్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. నిరుద్యోగ భృతి కాదని నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణాలో బిఎస్‌పి బలోపేతమవుతుండడంతో కెసిఆర్ ప్రభుత్వం భయపడుతుందన్నారు. బిఎస్‌పికి కార్యకర్తలే బలమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల మద్దతుతో యుపిలో తాము ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యుపిలో దళితులకు మూడెకరాల భూమి ఇచ్చామని, మా పథకాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ కాపి కొట్టి ఇక్కడ భూమి ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ తీరుతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. యుపిలో ఎస్‌సి, ఎస్‌టి. ఓబిసిలకు విస్తృతమైన రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో బిఎస్పీ బలహీన పడిందన్నది అర్ధరహితమని, బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు జరిగితే గెలుపు తమదేనని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో బిఎస్పీ పాత్ర ఉందని మాయవతి అన్నారు. తెలంగాణా బిల్లుకు పార్లమెంటులో మొట్టమొదటగా బిఎస్పీ పార్టీ మద్దతు తెలిపిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. బిఎస్పీ కేవలం ఎస్సీల కోసం కాదని, సబ్బండ వర్గాల అందరి సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. తెలంగాణాలో బహుజన రాజ్యం వస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణాకు చెందిన ఐఎఎస్ కృష్ణయ్య హత్య కేసులో నిందితుడిని బీహార్ ప్రభుత్వం విడుదల చేస్తే ముఖ్యమంత్రి కెసిఆర్ మౌనంగా ఉన్నారని విమర్శించారు.

**ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమారే ముఖ్యమంత్రి..**

రాష్ట్రంలో బిఎస్‌పి అధికారంలోకి వస్తే ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ముఖ్యమంత్రిని చేస్తామని మాయవతి బహిరంగ సభలో ప్రకటించారు. ఐపిఎస్ పదవిని వదులుకుని ప్రజలకు సేవ చేయడానికి ప్రవీణ్ కుమార్ వచ్చారని, అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణాలో బిఎస్‌పిని బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. యుపిలో అన్ని పార్టీలలాగా ముందే తాము మేనిఫెస్టోను ప్రకటించలేదని, అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోను ప్రకటించడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణా కూడా యుపి తరహా పాలన అందిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణాలో పాగ వేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేశారు.

**తెలంగాణాలో ఎక్కడ చూసిన కన్నీళ్లే..రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్**

ఒక రోజు తప్పని సరిగా ప్రగతి భవన్‌పై నీలి జండా ఎగురవేస్తామని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణా భరోసా సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణాను దోపిడి, గడీల పాలన నుంచి విముక్తి చేయాలన్నారు. యువకులు, విధ్యార్థుల చేతిలో తెలంగాణ భవిష్యత్తు ఉందన్నారు. 213 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన తిరగడం జరిగిందని, ఎక్కడకు వెళ్లినా, ఎవరిని కదిలించినా కన్నీళ్లు కష్టాలే ఉన్నాయని అన్నారు. కొటా ్లడి అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణా ఒక కుటుంబం పరమైందన్నారు. బిఆర్‌ఎస్ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందన్నారు. ఔటర్ రింగు రోడ్డు లీజులో భారీ కుంభకోణం ఉందన్నారు. గతంలో అంబేద్కర్‌కు దండ వేయని, రాజ్యాంగాన్ని రద్దు చేస్తానన్న ముఖ్యమంత్రి కెసిఆర్ బిఎస్‌పికి భయపడి అంబేద్కర్ విగ్రహం పెట్టారని ఆయన విమర్శించారు. దళిత మహిళను సిఎస్ కాకుండా అడ్డుకున్నారని అన్నారు. చీకటి జీవోలతో వేల కోట్లను అక్రమంగా సంపాదించారని ఆయన ఆరోపించారు. తాను బిఎస్‌పిలో చేరిన తర్వాత ప్రభుత్వం దళితబంధు తెచ్చిందన్నారు. దళిత బందులో కమీషన్ తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టా తన వద్ద ఉందంటున్న ముఖ్యమంత్రి దాన్ని వెంటనే బయటపెట్టి అవినీతి నిరోధక శాఖకు అప్పగించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో పంటలు పోయి రైతులు ఆందోళన చెందుతుంటే ముఖ్యమంత్రి మాత్రం విందులు, వినోదాల్లో మునిగి తేలుతున్నారని ఆయన ఆరోపించారు. బిఆర్‌ఎస్ నాయకులే టిఎస్‌పిఎస్‌సి పేపర్లను అమ్ముకున్నారని ఆరోపించారు. ఆర్టిజన్ కార్మికులపై ఎసా ్మ ప్రయోగించడం దారుణమని అన్నారు. తెలంగాణాలో విజయ పాలను బంద్ చేసి గుజరాత్ అమూల్ పాల కాంట్రాక్ట్ ఇవ్వడానికి కుట్ర జరుగుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో బిజెపి మత కల్లోలాలు సృష్టించాలని చూస్తుందన్నారు. మైనార్టీల రిజర్వేషన్లు తొలగిస్తామని కేంద్ర హోంమంత్రి చెప్పడం దారుణమని, ఇలాంటి వ్యాఖ్యాలు మరోసారి చేస్తే తెలంగాణాలో అడుగుపెట్టనీయబోమని ఆయన హెచ్చరించారు. బిఆర్‌ఎస్, బిజెపిలు రెండు ఒకటేనని ఇద్దరు కలిసి డ్రామాలు ఆడుతున్నారని, మరోసారి వీరి మాయ మాటలకు మోసపోవద్దని ప్రజలను కోరారు. తెలంగాణా ప్రస్తుతం కొందరిదిగా మారిందని, అందరిదిగా చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గ్రామ గ్రామాన బిఎస్పీ బూత్ కమిటీలను నియమించుకోవాలని, రాబోయే బహుజన రాజ్యం గొప్పగా ఉండబోతుందన్నారు. రాష్ట్రంలో బిఎస్పీ అధికారంలోకి వచ్చిన తర్వాత పది లక్షలు ఉద్యోగాలు ఇస్తామని, ఓపిఎస్‌ను తిరిగి తీసుకువస్తామని, భూమి లేని వారికి భూమి ఇస్తామని, ఇంట్లో ఉండే ఇద్దరికి వృధ్యాప్య పెన్షన్‌ను ఇస్తామని, గల్ఫ్ కార్మికులు, కౌలు రైతుల కోసం సంక్షేమ నిధిని తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు రాంజీ గౌతం తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన బిఎస్పీ తెలంగాణ భరోసా బహిరంగ సభకు హాజరైన ప్రజలు

# వారు రాజకీయ పర్యాటకులే

≫ కాసుల కమిషన్‌గా మార్చిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడొచ్చి నీతులు చెబితే ఎవరూ నమ్మరని కెటిఆర్ వ్యాఖ్యానించారు. తప్పుడు కేసులు వేసి ప్రాజెక్టులు ఆపినా,అభివృద్ధి నిరోధకులుగా వ్యవహరిస్తున్న సొంత పార్టీ నేతలకు ప్రియాంకగాంధీ బుద్ధి చెప్పాలన్నారు. గాంధీ భవన్‌ను గాడ్సేకు అప్పగించి తన అంతానికి కాంగ్రెస్ వీలునామా రాసుకుందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగ సమస్యను పట్టించుకోకుండా యువతను కేవలం రాజకీయాలకు మాత్రమే వాడుకోవడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైందన్నారు. హైదరాబాద్ నగరం విశ్వనగరంగా రూపుదిద్దుకుంటుందని లక్షలాది మంది టూరిస్టులకు స్వాగం పలుకుతున్నదన్న కెటిఆర్ ఢిల్లీ నుంచి వచ్చే ప్రియాంకగాంధీ లాంటి పొలిటికల్ టూరిస్టులకు కూడా స్వాగతం పలుకుతుందన్నారు. అంతరించే జాబితాలో అగ్రస్థానంలో ఉన్న కాంగ్రెస్‌పై దింపుడు కళ్లెం ఆశతో ఉన్న ప్రియాంకగాంధీ తన ఈ పొలిటికల్ టూర్‌ను ఎడ్యుకేషన్ టూర్‌గా మార్చుకోవాలని కెటిఆర్ హితవు పలికారు. శంషాబాద్ విమానాశ్రయంలో దిగి నగరంలోకి వచ్చే సమయంలో కనపించే అందమైన రోడ్లు,అద్భుతమైన ప్లే ఓవర్లు,కేబుల్ బ్రిడ్జి లాంటి అధునాతన నిర్మాణాలు, ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీల కార్యాలయాలు చూసైనా పరిపాలన పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. హైదరాబాద్ నగరం న్యూయార్క్‌ను తలపిస్తోందని సూపర్‌స్టార్ రజనీకాంత్ లాంటి ప్రముఖులు ఇటీవల చేసిన ప్రశంసల గురించి కాంగ్రెస్ లీడర్లను అడగాలని కెటిఆర్ సూచించారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదివే కాంగ్రెస్ మార్క్ సంస్కృతిని పక్కనపెట్టి ఇక్కడి పరిస్థితులను అధ్యయనం చేస్తూ ' ఆవో,దేఖో,సీఖో' అని ప్రియాంకగాంధీకి కెటిఆర్ స్వాగతం పలికారు.

# బంగారు బాతును చంపేస్తారా?

≫ కోట్లకు ఆదాయం వస్తుందన్నారు. 10శాతం ఆదాయం పెరిగితే 30 సంవత్సరాలలో రూ.75వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందన్నారు. 15శాతం అభివృద్ధిని లెక్కిస్తే 30 సంవత్సరాలలో 2.07లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందన్నారు. ఇక సదరు సంస్థ రూ.7,380కోట్లు ఇవ్వాలని చెప్పారని, అయితే ఈ మొత్తం కూడా ఎప్పుడు జమ చేయాలో స్పష్టత ఇవ్వలేదన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో మూలధనం కోసం వేసిన టెండర్‌లో పాల్గొంటాం, ప్రైవేటీకరణను ఆపుతాం అని చెప్పి హడావుడిచేశారన్నారు. అధికారులను ఆదరాబాదరగా పంపించారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై బిఆర్‌ఎస్ కబుర్లు చెప్పింన్నారు. అక్కడ ప్రైవేటీకరణ అడ్డుకుంటున్నారు. ఇక్కడ ఔటర్‌ను 30 సంవత్సరాలు ఇచ్చేస్తున్నారన్నారు. యేడాదికి యేడాది అంచనా వేసి టెండర్లు ఇస్తే ప్రభుత్వానికి ఆదాయం వచ్చేందన్నారు. ప్రభుత్వ ఆదాయానికి టెండరు కొట్టే విధంగా ఉందన్నారు. ఇదొక పెద్ద కుంభకోణం అన్నారు. 2031 వరకే మాస్టర్ ప్లాన్ ఉంటే దానికి మించి 21 సంవత్సరాలకు ఔటర్‌ను కట్టబెట్టడం ఏమిటన్నారు. ఇది హెచ్ఎండిఏ మాస్టర్‌ప్లాన్‌కు విరుద్దంగా ఉందన్నారు. గతంలో క్రిసల్ అనే సంస్థ ఔటర్‌పై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చిందని, కానీ ఆ నివేదికను బయటపెట్టలేదన్నారు. నమ్మించి గొంతు కోయడంలో కల్వకుంటబం ఆరితేరిందన్నారు. ఆ నివేదికనున ప్రభుత్వం భయటపెట్టాలన్నారు. హైదరాబాద్‌లో అనేక భూముల కేసుల కోసం పోరాటం చేయకుండా ప్రైవేటు వ్యక్తులకు మేలు జరిగేలా దారదత్తం చేస్తున్నారన్నారు. దీని ద్వారా వేల కోట్లు సంపాదిస్తున్నారు. ఖచ్చితంగా ఈ అవినీతి కుంభకోణాల, భూములు వ్యవహారంపై బిజెపి అధికారంలోకి రాగానే విచారణ చేయిస్తామన్నారు.

# నేడు నగరానికి ప్రియాంకగాంధీ

≫ తెలంగాణకు కేటాయించగలిగారు.ఒక విధంగా ఆమె సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మొత్తంగా సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే యువ సంఘర్షణ సభలో ప్రియాంకగాంధీ 45 నుంచి 50 నిమిషాల పాటు గడపనున్నట్లు వెల్లడించారు. ప్రియాంక సమక్షంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, పిసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారు. బట్టి పాదయాత్ర ముగింపులో ఉంది. ఆదివారం రాత్రి నగరంలోని ఎల్‌బినగర్‌కు చేరుకుంది. సోమవారం ఉదయం ఎల్‌బి నగర్ నుంచి సరూర్‌నగర్ వరకు పాదయాత్ర చేస్తారు.

## వారం - వర్జ్యం

**8-5-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి భరణి
తదియ రా.07-17; జ్యేష్ఠ రా.08-18
వర్జ్యం లేదు
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** ఖర్చులధికం. ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** సొంతింటి స్వప్నం సాకారమవుతుంది. చర్చలు ఫలిస్తాయి..

**సింహం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** విశేష వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన యోగం.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఉద్యోగులకు స్థానచలన సూచనలున్నాయి.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మీనం:** సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'నీట్' ప్రశాంతం

≫ నిర్వహించేది త్వరలోనే ఎన్‌టీఏ ప్రకటించనుంది. ఆదివారం జరిగిన నీట్ పరీక్షలో ఫిజిక్స్‌కు సంబంధించిన ప్రశ్నలు కష్టంగా ఉన్నట్టు విద్యార్థులు, నిపుణులు చెబుతున్నారు. లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకున్న వారి కూడా కష్టంగా ఉన్నట్టు విద్యార్థులు తెలిపారు. నీట్(యూజీ)-2023 పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహించన సంగతి తెలిసిందే. పరీక్షను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు నిర్వహించారు. పరీక్షా కేంద్రా ల్లోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించారు. మధ్యాహ్నం 1.30 గంటల తరువాత వచ్చిన వారిని అధికారులు పరీక్షా కేంద్రంలోని అనుమతించలేదు. ఖమ్మం జిల్లాలోన తన కూతురుతోపాటు ఒక తండ్రి కూడా నీట్ పరీక్షకు హాజరయ్యాడు. తాను ఇప్పటికే నీట్ పరీక్షకు హాజరయ్యే వారికి కోచింగ్ ఇస్తున్నప్పటికీ.. తనకు డాక్టర్ కావాలనే కోరిక ఉన్న నేపథ్యంలో తాను చదువుకున్న సమయంలో ఎంపీసీ చదివి ఆ తరువాత ఇంజనీరింగ్ పూర్తి చేసిన రాయల్ సతీష్ బాబు.. ఇప్పుడు తన కుమార్తె జ్యోషిక స్వప్నికతో కలిసి నీట్ పరీక్షకు హాజరయ్యాడు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని వారం రోజుల్లో ఎన్‌టీఏ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. నీట్ పరీక్షను తెలుగుతోపాటు మొత్తం 13 ప్రాంతీయ భాషల్లో నీట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దేశ వ్యాప్తంగా 499 నగరాలు, పట్టణాలతోపాటు ఇతర దేశాల్లోని 14 నగరాల్లో కలిపి మొత్తం 513 నగరాల్లోనీట్ పరీక్షను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్‌లో మొత్తం 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. దేశ వ్యాప్తంగా నీట్‌కు 20,87,449 మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారు 70వేల మంది దరఖాస్త చేసుకోగా వారిలో సుమారు 95 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిసింది.

# నేడు, రేపు ఎఇఇ పరీక్షలు

≫ పరీక్షలను నిర్వహిస్తున్నారు. వాస్తవంగా టీఎస్‌పీఎస్‌సీ వివిధ ప్రభుత్వ శాఖల్లోని 1540 ఏఈఈ పోస్టుల భర్తీ కోసం గత ఏడాది సెప్టెంబర్ 3న నోటిఫికేషన్ రాగా.. ఈ ఏడాది జనవరి 22న ఏఈఈ పరీక్షలకు ఒకేసారి ఓఎంఆర్ విధానంలో పరీక్షలను నిర్వహించారు. అయితే టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన ఏఈఈ ప్రశ్నాపత్రం లీక్ కావడంతో తిరిగి పరీక్షలను 4 దఫాలుగా నిర్వహిస్తున్నారు. ఈసారి కంప్యూటర్ బేస్ట్ టెస్ట్(సీబీటీ) విధానంలో పరీక్షలను నిర్వహించనున్నారు. అందులో భాగంగానే సోమవారం 100 ఏఈఈ(అగ్రికల్చర్) పోస్టులకు మంగళవారం ఏఈఈ(మెకానికల్) పోస్టులకు పరీక్షలను నిర్వహించనున్నారు. అనంతరం ఈ నెల 21, 22 తేదీల్లో 1343 సివిల్, ఎలక్ట్రికల్ ఏఈఈ పోస్టులకు పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు.

# యుపిలో ఘోర రోడ్డుప్రమాదం

## 8మంది మృతి, 15 మందికి గాయాలు

**లక్నో, మే 7:** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న మినీ వ్యాన్‌ను ట్రక్కు ఢీకొట్టడంతో ఓ చిన్నారిసహా 8మంది చనిపోయారు. మరో 15మంది గాయపడ్డారు. మృతులంతా వ్యాన్‌లోనివారు కాగా, గాయపడినవారిలో ట్రక్కులోని వారు కూడా ఉన్నారు.



ఈ ఘటనలో ట్రక్కు పూర్తిగా వ్యాన్‌పైకి పడిపోయింది. మొరాదాబాద్ జిల్లాలోని ఖైర్‌ఖాతా గ్రామ సమీపంలోని దల్పత్‌పూర్..కాశీపూర్ హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఓ వివాహ వేడుకకు వ్యాన్‌లో వెళ్తున్న ఓ కుటుంబానికి చెందిన వారు, వారి బంధువులు ఈ దుర్ఘటనలో విగతజీవులయ్యారు. వేగంగా వస్తున్న ట్రక్కు..వ్యాన్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై సమాచారమందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. వ్యాన్‌పైకి ట్రక్కు పూర్తిగా పడిపోవడంతో బాధితుల్ని బయటకు తీయడంలో ఒకింత ఇబ్బందిపడ్డారు. గాయపడిన 15మందిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు.

# రాజశ్యామల అమ్మవారి అనుగ్రహంతోనే ప్రగతిపథంలో రాష్ట్రం

● విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతిస్వామి

**హైదరాబాద్ (నార్సింగి), మే 7, ప్రభాతవార్త :** మహిమాన్విత అమ్మవారైన రాజశ్యామల అనుగ్రహంతోనే తెలంగాణ ప్రగతి సాధించిందని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి పేర్కొన్నారు. ఆదివారం గండిపేట మండలంలోని కోకాపేట్ మూవీ టవర్స్ సమీపంలో రాజశ్యామల ఆలయ నిర్మాణంకు శాస్త్రోక్తంగా భూమిపూజలు నిర్వహించారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో కరెంటు కోతలు, నీటి కొరత తెలంగాణను వెంటాడుతాయని అంతా భావించారని గుర్తు చేశారు. కానీ సీఎం కేసీఆర్ రాజశ్యామల అమ్మవారిని ఆరాధించడం వలన సమస్యలన్నింటిని అధిగమించారని వివరించారు. రూ.8.కోట్ల వ్యయం అంచనాతో ఈ ఆలయంను నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. కాకతీయుల శిల్ప కళా నైపుణ్యంతో ఈ ఆలయంను నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణలో రాజ శ్యామల అమ్మవారి ఆలయం కోసమే సీఎం కేసీఆర్ మా పీఠానికి రెండెకరలా స్థలాన్ని కేటాయించరాని తెలిపారు. రాజ శ్యామల అమ్మవారి మహిమ గురించి సాక్షాత్తు సీఎం కేసీఆర్, కెప్టన్ లక్ష్మీకాంతరావు కుటుంబాలను అడిగితే చెబుతారన్నారు. విశాఖ శారదా పీఠానికి ఆర్థిక వనరులు లేకపోయినా రాజశానయమల ఉపాసనా బలంతో అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కలియుగంలో శక్తివంతమైన అమ్మ వారు రాజశ్యామలేనని స్పష్టం చేశారు. రాజశ్యామల అమ్మవారిని ఆరాధించడం వల్లనే మాజీ ప్రధాని పీవి నర్సిహ్మారావ్‌తో సహా అనేక మంది గొప్ప వారయ్యారని గుర్తు చేశారు.

కొంత మంది ప్రముఖులు ఈ ఆలయ నిర్మాణం కోసం ముందుకొచ్చారని, కానీ భక్తులందరి భాగస్వామ్యంతోనే ఆలయ నిర్మాణం పూర్తి కావాలని భావించామని తెలిపారు. అమ్మవారు ఏ ఒక్కరి సొత్తు కాదని చెప్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పవిత్ర గంగాజలాలు, అలకానంద, భగీరథ నదుల నుంచి రప్పించిన పుణ్య జలా లను శంకుస్థాపన సమయంలో వినియోగించారని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సతీష్ కుమార్, రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావ్, తెలంగాణ ఆర్టీసి చైర్మన్ సజ్జనార్, కపెంసీస్ లాట్రిబ్యునల్ జడ్జి బరదినాథ్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.



కోకాపేట్‌లో రాజశ్యామల ఆలయ నిర్మాణ శంకుస్థాపనలో పూజలు చేస్తున్న విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతిస్వామి

# 12 వరకు ఐసెట్ దరఖాస్తుల స్వీకరణ

## రూ. 500 అపరాధ రుసుంతో 18 వరకు అవకాశం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2023 దరఖాస్తు గడువును మరోసారి పెంచారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి మే 6 వరకు ఉన్న గడువును ఈ నెల 12 వరకు పొడిగించారు. మే 12 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు ఐసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పి వరలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలపారు. అపరాధ రుసుం 250తో మే 15 వరకు.. రూ. 500 అపరాధ రుసుంతో మే 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు ప్రకటించారు. అభ్యర్థులు తమ దరఖాస్తుల్లో తప్పులను సరి చేసుకోవడానికి ఈ నెల 12 నుంచి 15 వరకు అవకాశం కల్పించినట్టు కన్వీనర్ ప్రకటనలో స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 45వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. పరీక్షను ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించనున్నారు. ప్రతి రోజూ రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు. తెలంగాణలో 16 రీజినల్ కేంద్రాల్లో.. ఏపీలో 4 రీజినల్ కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 75 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# తెలంగాణ యువ సంఘర్షణ సభలో యువ డిక్లరేషన్ వెల్లడించనున్న ప్రియాంకగాంధీ

## డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ యువ సంఘర్షణ సభలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ యువ డిక్లరేషన్ ఇవ్వనున్నట్లు డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం టిపిసిసి అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్‌రెడ్డి, సీనియర్ నేతలు చేకోలకర్ శ్రీనివాస్, సరిత, వెంటకరామారెడ్డిలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సోమవారం యువసంఘర్షణ సభ మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు జరుగుతుందన్నారు. యువతకు మార్గదర్శకాలు ఇవ్వనున్నారన్నారు. 1200 మంది యువత ప్రాణాలు బలిదానం చేసుకోవడం తెలంగాణ వచ్చిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ తెచ్చుకుని తెలంగాణ యువతనుమరిచిపోయారన్నారు. సొంత కుటుంబానికి ఉద్యోగాలిచ్చి తెలంగాణ యువతను మరిచిపోయారన్నారు. నోటిఫికేషన్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. తెలంగాణ ప్రజలను మరిచిపోయి, ఇతర రాష్ట్రాలకు వెళ్లి దేక్కి నేత పేరుతో ప్రజలను మోసం చేయడానికి ఇతర రాష్ట్రాలలలో తిరగడం ఎంత వరకు సమజసం అన్నారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 20

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 7:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 20 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్టంలో 8,43,887పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 2891 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,32,179మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,532 మంది కోలుకోగా (99.48శాతం) ఆదివారం 40 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 244కు చేరింది. ఆదివారం జిహెచ్ఎంసి పరిధిలో 10 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# పశువులకు మేతగా దెబ్బతిన్న వరి చేలు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణలో కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి చేలతో భారీ నష్టాలకు గురైన అన్నదాతలు చివరకు వాటిని పశువులకు మేతగా వదలివేస్తున్నారు. గత నెల నుండి కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానలకు రైతాంగం నష్టాల బారిన పడ్డారు. అప్పు చేసి పెట్టుబడులు పెట్టినా సాగు చేసిన రైతులను ఈ వరాన్నలు నిలువునా ముంచాయి. పంట చేతికందివస్తున్న తరుణంలో వడగండ్ల వాన, ఈదురు గాలులతో వరి పైరంతా నేలవాలి నీటిపాలైంది. పెద్ద పెద్ద వడగండ్లతో వరి పంట అంతా నాశనం అయింది. దీంతో కంకుల మీద ఉన్న ధాన్యం అంతా నేల రాలి నీటమునిగింది. ఫలితంగా కనీసం పెట్టుబడులు కూడా రాని దయనీయ పరిస్థితి రైతాంగానికి ఏర్పడింది. ఈ క్రమంలో నేలవాలిన వరి చేలను కోయడం కూడా వృధా అనుకున్న పలువురు రైతులు వాటిని పశువులకు మేతగా వేస్తున్నారు. ధాన్యమంతా రాలిపోయి నీటి పాలైన నేపథ్యంలో నేలవాలిన వరి చేలను గత్యంతరం కన్నీటి పర్యాంతమవుతున్న రైతాంగం పశువులకు గ్రాసంగా వినియోగిస్తోంది.

# కాంగోలో వరద బీభత్సం

## 200కుపైగా మృతి

**కిన్‌షాసా, మే 7:** ఆఫ్రికా దేశమైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో(డిఆర్‌సి)లో వరదలు బీభత్సం సృష్టించాయి. కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల 200కుపైగా ప్రజలు మృతి చెందగా, పలువురు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. దక్షిణ కివూ ప్రొవిన్స్‌లోని కలేహే ప్రాంతం వరదలతో పోటెత్తింది. నదులు పొంగిపొర్లడంతో బుషూషు, న్యాముకుబీ గ్రామాలు నీట మునిగాయి. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో మృతి చెందినవారికి చెందిన 203 శవాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. విపత్తు సమయంలో బాధితుల్ని ఆదుకునేందుకు ఆ దేశానికి చెందిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, వైద్యుడు డెనిస్ ముక్వేగే చొరవ చూపారు. దక్షిణ కివూ రాజధాని బుకావులో క్లినిక్ నడుపుతున్న ముక్వేగే తన వైద్య సిబ్బందిని అక్కడికి పంపి అత్యవసర సేవలందించాల్పిందిగా సూచించారు. పొరుగు దేశమైన రువాండాలో భారీ వర్షాలు, వరదలు సంభవించి 130 మంది మృతి చెందిన రెండు రోజులకే కాంగోను వరదలు ముంచెత్తాయి.



# మంత్రి కెటిఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం

## ఏసియా బెర్లిన్ సమ్మిట్‌కు హాజరుకావాలని ఆహ్వానం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావుకు మరో అంతర్జాతీయ ఆహ్వానం లభించింది. జర్మనీలోని బెర్లిన్‌లో జరిగే ఏషియా బెర్లిన్ సమ్మిట్ 2023 సదస్సుకు హాజరు కావాలని మంత్రి కెటిఆర్‌కి నిర్వాహకులు ఆహ్వానాన్ని అందించారు. ఈ సమావేశం జూన్ 12 నుంచి 15వ తేది వరకు జర్మనీలోని నగరంలలో జరుగుతుంది. కనెక్టింగ్ స్టార్టప్ ఈకో సిస్టం అనే అంశంపైన ఈ సమవేశం జరగుతుందని ఈ సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకు హాజరై ప్రసంగించాలని కెటిఆర్‌కి ఆహ్వానం అందింది. జర్మనికి సెనెట్ ఎకనామిక్స్, ఎనర్జీ,పబ్లిక్ ఎంటర్‌ప్రైసెస్ మంత్రి కెటిఆర్ ఆహ్వానం పంపింది. ఈ సదస్సులో ప్రసంగించడం ద్వారా భారత్‌తో పాటు తెలంగాణ, ఇతర దేశాల మద్య బలమైన భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకోవటానికి అవసరమైన ప్రయత్నాలను బలోపేతం చేయాలని కోరింది.

ప్రతియేటా ఈ సందస్సు ద్వారా జర్మనీ, ఆసియా దేశాల మద్య ఆర్థిక సంబంధాలను, భాగస్వామ్యలను బలోపేతం చేసేందుకు నిర్వహిస్తారు. ముఖ్యంగా జర్మనీలో ఉన్నస్టార్టప్‌లను ఆసియా ఖండంలోని మార్కెట్‌లతోన అనుసంధానం చేసేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సంవత్సరం జరగనున్న సదస్సు మొబిలిటీ, లాజిస్టిక్స్, ఎనర్జీ, గ్రీన్ టెక్, వాతావరణ మార్పులు ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ వంటి ప్రధానమైన అంశాలను విస్తృతంగా చర్చిస్తుందన్నారు. దీంతో పాటు ఈ సమావేశంలో భాగంగా పెట్టుబడిదారులను ప్రత్యేకమైన సెషన్ ఉంటుందని, అద్భుతమైన ఐడియాలున్న స్టార్టప్ కంపెనీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునని తెలిపారు.

జర్మనీలో ఉన్న స్టార్టప్ ఈకో సిస్టం బలాన్ని ఆసియా ఖండంలోని స్టార్టప్‌లతో పంచుకునేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని నిర్వాహకులు మంత్రి కెటిఆర్‌కు పంపిన ఆహ్వానంలో పేర్కొన్నారు.

# తల్లిదండ్రుల కోసం గుడి

## ప్రముఖ హోమియో వైద్యుడు డా. దండెపు బస్వానందం అమరప్రేమ

**నర్సాపూర్, మే 7, ప్రభాతవార్త:** కన్నతల్లిదండ్రులకు పట్టెడన్నం కూడ పెట్టని కొడుకులున్న ఈ కాలంలో జన్మనిచ్చిన తల్లి దండ్రుల రుణం తీర్చుకునేందుకు ఏకంగా వారికి గుడి కట్టి విగ్రహాలను ప్రతిష్టించి ప్రేమను చాటుకున్న హోమియోపతి వైద్యుని ఉదంతమిది.



గుడిలో ప్రతిష్టించనున్న డా. బస్వానందం తల్లిదండ్రుల విగ్రహాలు

నర్సాపూర్ మండల పరిధిలోని రుస్తుం పేటకు చెందిన ప్రముఖ హోమియోపతి వైద్యుడు దండెపు బస్వానందం˘తల్లిదండ్రులు దండెపు పెంటమ్మ (2006), దండెపు ఈశ్వరయ్య (1985) కన్నుమూసారు. గ్రామంలోని సొంత వ్యవసాయ పొలం రెండు గుంటల్లోనే వారికి గుడి కట్టించారు. తల్లిదండ్రుల విగ్రహాలను మర్బుల్ రాయితో తయారు చేయించారు. పెంటమ్మ, ఈశ్వరయ్య దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. వీరిలో రెండో కుమారుడు డాక్టర్ దండెపు బస్వానందం. తన తల్లిదండ్రులు ఎంతో కష్టపడి వ్యసాయంచేసి తనను డాక్టర్ కోర్సు చదివిం చారని ఆయన తెలిపారు. తమ రెక్కలు ముక్కలు చేసుకున్న అదే పొలంలో తల్లిదండ్రులకు గుడి కట్టించానన్నారు. అయితే తమ పొలంలో వాగు ఉండేదని, ఆరుగాలం కష్టించి పండించిన పంటలు వరదలు వచ్చినప్పుడు కొట్టుకుపోయేవని గతం గుర్తు చేసుకున్నారు. ఆ పొలంలోనే ఊటబావి నుండి మోట కొట్టి పంటకు పాగునీరందంచి పంట పండించే వారమని చెప్పారు. ఇదిలా ఉండగా ఈ 9న తల్లిదండ్రుల విగ్రహాలను గుడిలో ప్రతిష్టించి దాన్ని ప్రారంభించనున్నట్లు బస్వానందం తెలిపారు. తల్లిదండ్రులు తనను ఇంతవాడిని చేసినందుకు వారికి గుడి నిర్మించి రుణం తీర్చుకునే అవకాశం లభించిందన్నారు. వారు తనకు దైవసమానులని అన్నారు.

# నిజామాబాద్‌లో దారుణం..

## సుపారి ఇచ్చి భర్తను హత్య చేయించిన భార్య

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** నిజామాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. మద్యానికి బానిసగా మారి తనను హింసిస్తున్న భర్తను ఓ మహిళ సుఫారి ఇచ్చి మరీ హత్య చేయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. జిల్లాలోని ఇందల్వాయి పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఇందల్వాయి గ్రామానికి చెందిన గోపాల్, పీరు బాయి దంపతుల మధ్య కొంతకాలం గా గొడవలు జరుగుతున్నాయి. గోపాల్ మద్యానికి బానిసగా మారి భార్యను నిత్యం హింసించే వాడు. ఈ క్రమంలో పీరుబాయి తనకు తెలిసిన చందర్, మహేష్ అనే ఇద్దరితో మాట్లాడి తన భర్త గోపాల్‌ను హత్య చేయాలని కోరింది. ఇందుకు వారు రెండు లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. దీ నికి అంగీకరించిన పీరుబాయి తన నగలు అమ్మి రెండు లక్షల రూపాయలను వారికి చెల్లించింది. దీని తరువాత గత ఏప్రిల్ 30వ తేదీన గోపాల్‌ను రోడ్డు పక్కన మా టువేసి దారుణ ంగా హత్యచేశారు. కాగా గోపాల్ హత్య ఇందల్వాయిలో సంచలనం రేపింది. తన భర్తను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారని, ఏమీ ఎరగనట్లు పీ రుబాయి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ ఫిర్యాదుపై రంగంలో దిగిన ఇందల్వాయి పోలీసులు భిన్న కోణాల్లో విచారించగా దీని వెనుక కుట్ర వుందని తేల్చా రు. కిరాయి హంతకుల చేత పీరుబాయి తన భర్తను హత్య చేయించిందని తేల్చారు. ఈ కేసులో పీరుబాయితో పాటు గోపాల్‌ను హత్య చేసిన మహేష్, చందర్‌లను కూడా పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లతో పాటు ఒక బైక్‌ను జప్తు చేశారు. నిందితులను రిమాండుకు తరలించారు.

# ఆరేళ్ల బాలికపై లైంగిక దాడియత్నం

## రంగంలోకి దిగిన పోలీసులు..

## నిందితుడిపై పోక్సో కింద కేసు నమెదు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** ఆరేండ్ల బాలికపై కామాంధుడు లైంగిక దాడికి యత్నించిన ఘటన పంజాగుట్ట పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. చందానగర్‌కు చెందిన ఓ ర్యాపిడో డ్రైవర్ కస్టమర్ను పికప్ చేసుకునేందుకు ఎర్రమంజిల్ మెట్రోస్టేషన్‌కు చేరుకున్నాడు. అదే సమయంలో స్టేషన్ మెట్ల మూలాన ఓ వ్యక్తి ఆరేండ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు గుర్తించాడు. వెంటనే ఆ డ్రైవర్ అక్కడికి వెళ్లి ఎంచేస్తున్నావని ప్రశ్నించగా, తన కుమార్తె అని అబద్ధం చెప్పాడు. ఎందుకో అనుమానం వచ్చి బాలికను ప్రశ్నించగా సదరు వ్యక్తి ఎక్కడపడితే అక్కడ చేయి వేస్తున్నాడని చెప్పడంతో పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో పండ్ల వ్యాపారి అఫ్రోజ్ ఖాన్(19)గా గుర్తించారు. ర్యాడిపో డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ-చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో అలజడి

- ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి
- అంతా బూటకమే.. పట్టుకుని కాల్చి చంపారు
- బిఆర్ఎస్ నేతలు, ఎస్పీ, సిఐలే బాధ్యత వహించాలి
- మావోయిస్టు నేత ఆజాద్

**చర్ల, మే 7, ప్రభాతవార్త :** తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో అలజడి నెలకొంది. గత రెండేళ్లుగా మావోయిస్టులకు పోలీసులకు మధ్య ఎటువంటి అలజడి జరిగిన దాఖలాలు లేవు. దీంతో అంతా ప్రశాంతంగా ఉంది. అనుకున్న ఆదివాసీ పల్లెలు తాజా ఘటనతో మరోమారు ఆందోళన మొదలైంది. అయితే అటు మావోయిస్టులు ఇటు పోలీసులు తాజాగా జరిగిన ఘటనపై విరుద్ధమైన ప్రకటన విడుదల చేయడంతో ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఎదురుకాల్పులు జరిగాయని పోలీసులు చెప్తుండగా పట్టుకుని కాల్చిచంపారని మావోయిస్టులు ఆరోపిస్తున్నారు. మావోయిస్టులకు పోలీసులకు జరుగుతున్న కోల్డ్‌వార్‌లో దండకారణ్యంలో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది.

### పుట్టపాడులో ఎదురుకాల్పులు

ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలోని కిష్టారంపాడు పోలీసు స్టేషన్ పరిధిలోని పుట్టపాడు అటవీ ప్రాంతంలో మావోయిస్టు యాక్షన్ టీం సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు గ్రే హౌండ్స్ పోలీసులకు కూంబింగ్ చేపట్టగా పోలీసుల రాకను గమనించిన మావోయిస్టులు ఎత్తైన గుట్ట మీద నుండి పోలీసులపై కాల్పులు జరిపారని, ఈ క్రమంలో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయని, ఈ కాల్పుల్లో ఇరువురు మావోయిస్టులు మృతిచెందారని పోలీసులు తెలిపారు. మృతిచెందిన వారిలో మడకం ఎర్రయ్య అలియాస్ రాజేష్ కాగా మరో దళ సభ్యుడు ఉన్నారని తెలిపారు. రాజేష్ ప్రస్తుతం చర్ల ఎల్వోఎస్ కమాండర్‌గా పనిచేస్తున్నాడని తెలిపారు. మృతుల వద్ద ఒక ఎస్ఎల్ఆర్‌తో పాటు మరో సింగిల్‌బోర్ తుపాకీ లభ్యమయ్యాయని తెలిపారు. ఇంకా ఎదురుకాల్పులు జరుగుతున్నాయని పోలీసులు మీడియాకు ప్రకటన విడుదల చేశారు. కాగా ఎదురుకాల్పులు జరిగాయని, ఇంకా కాల్పులు జరుగుతున్నాయని కొద్ది గంటల్లోనే మావోయిస్టు నేత ఆజాద్ పేరిట మరో ప్రకటన విడుదలైంది.

### అంతా బూటకమే.. పట్టుకుని కాల్చి చంపారు : ఆజాద్

పుట్టపాడు ఎన్‌కౌంటర్ అంతా బూటకమని నిరాయుధుడిని చేసి పట్టుకుని చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని, ఇది పోలీసుల పిరికిపంద చర్య అని, ఈ బూటకపు ఎన్‌కౌంటర్ బీఆర్ఎస్ నాయకులు, ఎస్పీ వినీత్, డీఎస్పీ సత్యనారాయణ, సీఐ అశోక్‌లు బాధ్యత వహించాలని మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం జిల్లా - అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కార్యదర్శి ఆజాద్ మరో ప్రకటన విడుదల చేశారు. మడకం ఎర్రాల్ అలియాస్ రాజేష్ పనిమీద పుట్టపాడు గ్రామానికి నందాల్‌తో పాటు వచ్చాడని, వీరు వస్తున్నారని ఓ ద్రోహి పోలీసులకు ఇచ్చిన ముందస్తు సమాచారంతో పోలీసులు ముందుగానే అక్కడకు చేరుకుని ఇరువురిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. నిరాయుధులుగా ఉన్న వీరిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసి ఎదురుకాల్పులు జరిగినట్లు కట్టు కథ అల్లారని ఆజాద్ ఆరోపించారు. ఇది నిజమైన ఎన్‌కౌంటర్ కాదని అన్నారు. ముందుగానే తెచ్చిన తుపాకీని అక్కడ పెట్టారని అన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌కు తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు.



స్వాధీనం చేసుకున్న మావోయిస్టు సామాగ్రి

### రాజేష్ ప్రస్తానం ..

మడకం ఎర్రాల్ అలియాస్ రాజేష్ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కంగాల్ గ్రామంలో నిరుపేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడని, ఇతనికి తల్లిదండ్రులు పెట్టిన పేరు ఎర్రాల్ అని తన 19వ ఏటా మావోయిస్టు ఉద్యమం పట్ల ఆకర్షితుడై పార్టీలో చేరాడని, 2016 నుండి 2022 అక్టోబర్ వరకు చర్ల ఎల్వోఎస్ సభ్యుడిగా పనిచేశాడని, అనంతరం 2022 అక్టోబర్ నుండి ఎల్వోఎస్ కమాండ్‌గా బాధ్యతలు స్వీకరించి పార్టీకి సేవలందిస్తున్నాడని ఆజాద్ తెలిపారు. విప్లవ ఉద్యమంలో అంకితభావంతో పనిచేస్తూ సహచరులతో ప్రజలతో మంచి సంబంధాలు నెలకొల్పాడని, కమ్యూనిస్టు విలువలను పార్టీ క్రమశిక్షణను పాటించే గొప్ప విప్లవకారుడని కామ్రేడ్ రాజేష్ అమర్‌హై .. రాజేష్ ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు.

### మృతదేహాలు భద్రాచలం తరలింపు

పుట్టపాడు ఎదురుకాల్పుల్లో మృతిచెందిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశానికి మీడియా సభ్యులు వెళ్ళేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతదేహాల తరలింపు ప్రక్రియ జరిగింది. ఎన్‌కౌంటర్ ఘటనపై అటు మావోయిస్టులు ఇటు పోలీసుల భిన్న కథనాల నేపథ్యంలో అసలేం జరిగిందో అన్న ఆందోళన ఆదివాసీ ప్రజల్లో ఆందోళన నెలకొంది.

### బిఆర్ఎస్ నేతల్లో గుబులు

పుట్టపాడు ఎదురుకాల్పుల ఘటన నేపథ్యంలో మావోయిస్టు నేత ఆజాద్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనతో ఏజెన్సీలోని అధికార పార్టీ (బీఆర్ఎస్) నేతల్లో గుబులు పుట్టుకుంది. ఈ బూటకపు ఎన్‌కౌంటర్ అధికార పార్టీ నేతలు బాధ్యత వహించాలని అనడంతో వారిలో ఆందోళన మొదలైంది. ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులకు, మావోయిస్టులకు నడుస్తున్న కోల్డ్ వార్ నేపథ్యంలో అధికార పార్టీ నేతలను మావోయిస్టులు టార్గెట్ చేయడం పరిపాటే. మావోయిస్టు హెచ్చరికలు చేసిన కొన్ని సందర్భాల్లో అధికార పార్టీ నేతలను హతమార్చిన ఘటనలు ఉన్నాయి.

తాజా ప్రకటన నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం అయ్యారు. ఏజెన్సీ ప్రాంతంలోని అధికార పార్టీ నేతలను మావోయిస్టు హిట్ లీస్టులో ఉన్న వారిని పోలీసులు ఇప్పటికే అప్రమత్తం చేశారు. తాజా సంఘటన నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతం వీడి మైదాన ప్రాంతాలకు వెళ్ళి తలదాచుకోవాలని రాత్రి సమయాల్లో ఇంటి వద్ద ఉండవద్దని ఆదేశించినట్లు తెలిసింది.

వార్త


రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి విషఫలితాలను లక్షలు, కోట్ల మంది అనుభవించవలసి వస్తుంది.

-గోథే

# ఆగని మాటల యుద్ధం

చర్చలు సంప్రదింపులే లేనివిధంగా రెండుదేశాలమధ్య గడచినకొన్నేళ్లుగా కొనసాగిన పరిస్థితులు నెలకొన్న తరుణంలో షాంఘై సహకార సంస్థ సదస్సుకు దాయాది దేశం నుంచి విదేశాంగశాఖమంత్రి మొట్టమొదటిసారి హాజరయ్యారు. ఎస్‌సిఒ విదేశాంగ మంత్రుల సదస్సుకు హాజరైన పాక్ విదేశాంగమంత్రి బిలావల్‌భుట్టోజర్దారి భారత విదేశాంగమంత్రి జైశంకర్‌లమధ్య మళ్లీ మాటల యుద్ధం తప్పలేదు. చర్చలద్వారానే పరిస్థితులను చక్కబెట్టుకోవాలని దాయాది ప్రతినిధి చేసిన వ్యాఖ్యలు మంచివే అయితే కాశ్మీర్‌పై చేసిన ప్రస్తావనకు భారత విదేశాంగమంత్రి కౌంటర్ ఇచ్చారు. ఆగస్టు ఐదవ తేదీకి ముందున్న హోదాను కాశ్మీర్‌కు కల్పించాలన్న డిమాండ్‌ను తీసుకువచ్చిన భుట్టో తీరుచూస్తుంటే ఇప్పటికీ కాశ్మీర్‌కోసమే కుట్రలుచేస్తున్నట్లు స్పష్టంగాకనిపిస్తోంది. సంప్రదింపులతో పరిష్కారానికి తాము సిద్ధమేనని చెపుతున్న పొరుగుదేశం భారత్ గడ్డపైకి వచ్చినా అదేతీరు అదేధోరణి అవలంభించిందని చెప్పకతప్పదు. షాంఘైసహకారసంస్థ విదేశాంగ మంత్రుల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి ఇతర దేశాలతోపాటు పాక్ ప్రతినిధిగా భారత్‌కు వచ్చిన ఆదేశ మంత్రి బిలావల్ భుట్టోజర్దారి వచ్చారు. ఉగ్రవాదం పెంచి పోషిస్తూ భారత్ పైకి రెచ్చగొడుతూ దాడులకు తెగబడుతూ ఇరుదేశాల మధ్య చర్చలుకూడా లేనిస్థితిలో ఉన్న తరుణంలో భుట్టో పర్యటన ఇపుడుచర్చనీయాంశంగా మారింది. ఇరుదేశాలు డిజిటల్ విప్లవం, ఉక్రెయిన్‌రష్యా యుద్ధం, అంతర్జాతీయ పరిస్థితులు, పెట్టుబడులు ఇతర వాణిజ్యఅంశాలు కీలకంగా చర్చించుకోవాలని అజెండా రూపొందించినా సమావేశంలో కాశ్మీర్ ప్రస్తావనకు సైతం తీసుకురావడం ఇపుడు ఇరుదేశాలమంత్రులమధ్య వాగ్యుద్ధానికి దారితీసింది. పాక్ మంత్రి పర్యటన సందర్భంగా ఇరుదేశాలమంత్రులమధ్య జరిగిన మాటల యుద్ధంచూస్తుంటే చర్చలకు ఎక్కడా తావులేదన్న వాతావరణమే కనిపించింది. బిలావల్ భుట్టో జర్దారిని ఉగ్రవాదాన్ని పెంచిప్రోత్సహించే దేశ ప్రతినిధిగా భారత మంత్రిజైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదానికి బాధితులైనవారు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న ప్రతినిధులతో కలిసి కూర్చుని చర్చలుజరపడం కల్ల అని స్పష్టంచేసారు. కుట్రదారులతో కూర్చుని చర్చలేమిటన్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. ఈ తీరుతోనే ఇద్దరుమంత్రుల మధ్య ఎలాంటి ద్వైపాక్షిక చర్చలుకూడా జరగలేదు. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్‌సెక్టార్‌లో ఐదుగురు సైనికులు చనిపోయిన సంఘటన జరిగిన తరుణంలోనే భారత్‌లో పాక్‌మంత్రి పర్యటన ఇపుడు చర్చలకు తావిచ్చింది. చర్చలు సంగతి అటుంచితే 2011తర్వాత భారత్‌లో మళ్లీ పాక్‌మంత్రి పర్యటించారు. ఆనాటి విదేశాంగమంత్రి హినా రబ్బాని ఖర్ భారత్‌లో పర్యటించి చర్చలుజరిపారు. మంత్రి హోదాలో సర్తాజ్ అజీజ్ 2016లో పర్యటించారు. ఆ తర్వాత ఇరుదేశాల మధ్యదౌత్య, సంబంధాలు పునరుద్ధరించుకోవాల్సిందిపోయి పాక్ మళ్లీ అదేధోరణిలోవ్యవహరించింది. పుల్వామా ఘటన తర్వాత ఇరుదేశాలమధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనే వాతావరణం ఉంది. ఈ తరుణంలో కూడా భారత్ తన దౌత్యనీతిని ప్రదర్శించిందనే చెప్పాలి. పాక్ విదేశాంగమంత్రిని సాదరంగా ఆహ్వానించింది. సదస్సులో విదేశాంగమంత్రి ఉగ్రవాదాన్ని సమిష్టిగా ఎదుర్కొనాలని, సమిష్టి కార్యాచరణ, ప్రణాళికలతోనే ముందుకుపోవాలని భారత్ విదేశాంగమంత్రి వెల్లడిస్తే పాక్‌మంత్రి తనధోరణిలో తాను ప్రసంగించడం ఆశ్చర్యపరిచింది. తన పర్యటన ద్వారా ప్రతి ముస్లింఉగ్రవాది అనుకునే భావన తొలగిపోతుందని విశ్వసిస్తున్నామని, భారత్‌తో ఇప్పటికీ చర్చలు సంప్రదింపులకు తాము సిద్ధమేనని ఆగస్టు ఐదవ తేదీకి ముందున్న స్థాయిని కాశ్మీర్‌కు కల్పించాలని, ప్రత్యేక రాష్ట్ర హోదా ఇవ్వాలని, ముస్లిం మైనార్టీలకు రక్షణ పెంచాలని చేసిన వ్యాఖ్యలు పొరుగుదేశం అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడమే. భుట్టో, జైశంకర్‌లమధ్య ద్వైపాక్షిక భేటీ జరగకపోయినా ఇరువురునేతలమధ్యమాటలయుద్ధం మాత్రం పతాకస్థాయిలోనే జరిగింది. ఉగ్రవాదంపరంగా పాకిస్థాన్‌ప్రతిష్ట ఆదేశ విదేశీకరెన్సీ రిజర్వులకంటేవేగంగా తగ్గిపోయిందని, తీవ్ర ఆర్థికసంక్షోభంలో చిక్కుకున్న ఆ దేశం ఇపుడు అప్పులకోసం ప్రతిదేశం తలుపుతడుతున్నదని జైశంకర్ చేసినవ్యాఖ్యలు భుట్టోకు సూటిగా తగిలాయి. ప్రతిష్ఠాత్మకమైన జి20దేశాల సదస్సును వచ్చే సెప్టెంబరులో గతంలో ఎన్నడూలేని విధంగా నిర్వహించేందుకు సిద్ధం అవుతున్న భారత్ ముందుగా సన్నద్ధ సమావేశాలు కూడా భారీస్థాయిలోనే నిర్వహిస్తోంది. ముందుగా జరిగిన షాంఘై సహకారసంస్థ విదేశాంగ మంత్రుల సదస్సు ఈ సదస్సులోభాగమే. అయితే ఇతర ఉజ్బెకిస్తాన్, తజకిస్తాన్, కజికిస్తాన్, కిర్గిజ్, వంటిదేశాలతోపాటు పాకిస్థాన్, భారత్‌లు కూడా ఈ కూటమిలో శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నాయి. చైనాపాకిస్థాన్ ఆర్థిక కారిడార్‌కోసమే ఈ కూటమి ఆవిర్భవించిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే భారత ఆక్రమిత కాశ్మీర్ గుండా ఈ కారిడార్ వెళుతుండటం పై భారత్ తీవ్ర అభ్యంతరాలు ఆక్షేపణలు తెలియ జేసింది. ఈకోణం నుంచి చూస్తే ఆక్రమిత కాశ్మీర్‌లో కార్యకలాపాల ద్వారా ఇపుడు కాశ్మీర్‌వైపు పాకిస్థాన్ ఫోకస్ పెంచిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇరుదేశాల మధ్య కనీసం మాటలు కూడా లేనిస్థాయిలో ఆదేశమంత్రి భారత్ పర్యటనలో అయినా కనీసం రెండుదేశాలమధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు పెంచుకునే ప్రయత్నాలు కూడా కనీసం జరగలేద నిపిస్తోంది. అసలు పాక్‌మంత్రి ఎప్పుడూ కూడా కాశ్మీర్ పాకిస్థాన్‌లో అంతర్భాగమని ఎప్పటికైనా సాధిస్తామని చేసిన ప్రకటనలు కూడా ఈసందర్భంగా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఐక్యరాజ్యసమితిలో నిత్యం కాశ్మీర్ పైనే గళం విప్పి భంగపడుతున్న పొరుగుదేశం ఇపుడు ఎస్‌సిఒ సదస్సులో కూడా తన హుందాతనాన్ని కాపాడుకోలేకపోయిందని చెప్పవచ్చు.

> రాజకీయం అనేది గొప్పకళ. పేదల నుండి ఓట్లు, సంపన్నుల నుండి నోట్లు తీసుకొని ఒకరి నుంచి మరొకరిని రక్షిస్తానని చెప్పడమే రాజకీయం.
>
> 
>
> ఆస్కార్ అమెరింగర్

> రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడినని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.
>
> 
>
> డబ్ల్యు.ఆర్.అల్జర్

## ప్రజావాక్కు

### రైతులను ఆదుకోవాలి

రాష్ట్రవ్యాప్తంగా గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలు, వడగళ్ల వాన వల్ల అన్ని గ్రామాలలో వడగళ్లవానతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. కోతకి వచ్చిన మామిడి, మిర్చి, పత్తి, అరటి పండ్లతోటలు పూర్తిగాదెబ్బతిన్నాయి. అకాల వర్షాల వల్ల అపార నష్టాన్ని కలిగించింది. మిరప, వరి, మొక్కజొన్న, మామిడి, టమాటో, వరి, కూరగాయలు వంటి పంటలతోపాటు కొన్ని చోట్ల ఇండ్లు దెబ్బతిన్నాయి. పిడుగుపాటుకు సుమారు 13 దుక్కిటెద్దులు మరణించాయి. నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అధికారులు పంట నష్టాల అంచనా వేయాలి. వ్యవసాయ, రెవెన్యూ వంటి శాఖల అధికారులు సర్వే నిర్వహించి, పంటనష్టాలు అంచనాలు తేలిన తర్వాత పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఇసుక అక్రమాలు!

రాష్ట్రంలో ఇసుకసరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలకుల ఆర్భాటప్రచారం శృతి మించిపోయింది. అంతా పారదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత తొమ్మిది నెలలుగా ఇసుక డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ లపలుకూ లేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రి అక్రమ తవ్వకాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. పాలకపార్టీలోనే ఈ అక్రమ దందాల్లో కొట్లాటలు నిత్యంపత్రికల్లో చూస్తున్నాం. ఇసుక అక్రమ లావాదేవీల్లోచిక్కుకొని ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్న వార్తలు వెలుగుచూస్తున్నాయి. గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### కలుషితం అవుతున్న జలాలు

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునికసాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాలి. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా చూడాలి.

-జి.నవీన్‌కుమార్, హైదరాబాద్

### జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రాష్ట్ర హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి ప్రజల సౌలభ్యం కోసం రాష్ట్ర లోకాయుక్త కర్నూల్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే 15 నెలలుగడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాల ఏర్పాటు చేయలేదు. ఆదిశగా ప్రయత్నాలు కూడా లేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులులోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు. అలాగే లోకాయుక్త కార్యాలయంలో దాదాపు 70పోస్టులు భర్తీచేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రాష్ట్ర రాజధాని విషయం వివాదాస్పదం చేసినప్రభుత్వం కార్యాలయం నిర్వహణ గాలికి వదిలేయడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రభుత్వ విద్యపై నిర్లక్ష్యమెందుకు?

ప్రాథమిక విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్రప్రభుత్వాల నుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలలో దశాబ్దాలతరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షలమంది, ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షలమంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగు పర్చడం, పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడంలో సంస్థా గత లోపాలు అనేకం. ప్రైవేట్ పాఠశాలల్లో నాల్గవ వంతు సీట్లను పేద పిల్లల కోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడం లేదు. ఆఖరుకు పేదపిల్లల కోసం ప్రవేశపెట్టిన మధ్యాహ్నభోజన పథకం కూడా లోపభూయిష్టంగా అమలవుతోంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### మరమ్మతులు చేపట్టాలి

శ్రీకాకుళంజిల్లా మత్స్యలేశంలో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఆర్‌అండ్‌బి బంగ్లా శిథిలావస్థకుచేరింది. గతంలో ఇక్కడ బీచ్‌ను సందర్శించేందుకు వచ్చేపర్యాటకులు, అధికారులు, ప్రజాప్రతినిధులుఈబంగ్లాలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొనేవారు. తర్వాత కాలంలో పర్యాటకాభివృద్ధిలో భాగంగా బీచ్‌లో ప్రభుత్వం గెస్ట్ హౌస్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ రహదారి బంగ్లాను వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది.

-ఎన్.రమణ, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు కంట నీరు దేశానికి అరిష్టం

**దేశంలో రైతులు లేనిదే పంటలు లేవు. ఏ రంగంలో అభివృద్ధికైనా వ్యవసాయ పంటలే ఆధారం. ఒకవైపు చైనాను అధిగమించి ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా భారతదేశం పేరుపొందింది. మరోవైపు పట్టణీ కరణ వల్ల పారిశ్రామిక అవసరాలకు వ్యవసాయ భూములు తరిగి పోతున్నాయి. రియల్ ఎస్టేట్ బిజినెస్ బాగా పెరిగింది. రైతులకు వ్యవ సాయం చేయడానికి భూమిలేదు. ఉన్నా వివిధ కారణాల వల్ల పంట దిగుబడి తగ్గింది. పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించడం లేదు. ఆహార కొరత ఏర్పడితే 145 కోట్ల జనాభా పోషణ దుర్భరమవుతుంది. ఈ విపత్కర పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుచూపుతో వ్యవ హరించి ఆహారసమస్యలు తలెత్తకుండా చూడాలి.**

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

మనదేశంలో గ్రామీణ పేదల అభ్యున్నతికి భూమి యాజమాన్యం కీలకం. బ్రిటిష్ వలసవాదం నుండి స్వాతంత్ర్యం పొందిన డెబ్బై సంవత్సరాల తరువాత కూడా ధనిక భూస్వామ్యవర్గాలు విస్తారమైన భూమిని ఆక్రమించగా 80 శాతం మంది రైతులు, వ్యవసాయ కౌలుదార్లు కొద్దిపాటి భూమిని మాత్రమే కలిగిఉన్నారు. పేదరిక నిర్మూలన ప్రక్రియలో వ్యవసాయోత్పత్తి అలాగే ఉత్పాదకతను గుణాత్మకంగా, పరిమాణాత్మకంగా పెంచడంలో భూమిలేని పరిస్థితి వారికి ప్రధాన అడ్డంకి. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు అమలును సౌకర్యవంతంగా విస్మరించి భూ సంస్కరణల అజెండాను కూడా తారుమారు చేశాయి. నయా ఉదారవాద ఆర్థిక సంస్కరణలు భూమిని, ఆహారాన్ని అమ్ముకోదగిన వస్తువులుగా మార్చడానికి తోడ్పడ్డాయి. దక్షిణాసియాలో మిలియన్ల మంది పేద రైతులనూ భూమిలేని గ్రామీణ పేదలను దూరం చేశాయి. మనదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, జమీందారీ వ్యవస్థను రద్దు చేశారు. రైతులకు భూమిని పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో భూ సంస్కరణలు ప్రతిపాదించారు. భూమి లేని వారికి కొంత భూమిని అందించి చిన్న రైతులుగా మార్చడమే అసలు ఉద్దేశం. కానీ ఇది మన దేశమంతటా విజయవంతంగా అమలు కాలేదు. చాలా తక్కువ పరిమాణంలో భూమి ఉన్న రైతులు దానిని లాభదాయకంగా ఉపయోగించలేని పరిస్థితుల్లో వాటిని వేగంగా కోల్పోతున్నారు. 1960వ దశకం చివరిలో హరిత విప్లవం, ఆహారోత్పత్తిని పెంచింది. అయితే గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు అలాగే ధనిక భూస్వాముల మధ్య అసమానతలు కూడా పెంచింది. దేశంలో భూ సంస్కరణల ఫలితాలు వేగంగా తిరోగమిస్తున్నాయి. భూస్వామ్య దోపిడీకి, బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా కార్మికవర్గంతో కలిసి పోరాడిన రైతాంగానికి చాలా ద్రోహం జరిగింది. 1950 ప్రారంభంలో తెలంగాణ (పశ్చిమ బెంగాల్)లో భూ యాజమాన్యంలోని అసమాన భూపోరాటాలు సమగ్రంగా అలాగే ప్రజానుకూలమైనవి కానందు వల్ల వాటి అమలు బలహీనంగా, టోకెన్ పంపిణీకి దారితీసింది. చివరిగా గ్రామాల్లో భూమి యాజమాన్యం నిర్మాణంలో గణనీయంగా మార్పుఏమీ జరగలేదు. అధిక మొత్తంలో భూమి ధనిక రైతాంగం, మధ్య తరగతి రైతు వర్గాల చేతుల్లోనే ఉండిపోయింది. వెనుకబడిన దళిత, నిమ్నవర్గాలకు చెందిన చిన్నపాటిరైతులకు కొద్దిపాటి భాగం మాత్రమే అందుబాటులోకి వచ్చింది. అసలు సెంటు వ్యవసాయ భూమిలేని వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. కాలక్రమంలో ప్రభుత్వం చేపట్టిన భూ సంస్కరణల వైఫల్యంతో మిగులు భూములు ప్రభుత్వం జప్తు చేసింది. సాగు భూమిలో కేవలం 2.1 శాతం భూమి మాత్రమే అతి తక్కువగా పేదలకు పంపిణీచేశారు. చాలా భూమి పెద్దమొత్తంలో ధనిక రైతుల ఆధీనంలో కొనసాగుతుంది. కొన్నిచోట్ల చట్టవిరుద్ధంగా అధికార ప్రతిష్టంభనలో భాగంగా కోర్టు వివాదాల్లో చిక్కుకొని అపరిష్కృతంగా మిగిలిపోయింది. చట్టపరంగా వివాదాలులేని మిగులు భూములను, భూమిలేని రైతులకు పంపిణీ చేయాలన్న ఆలోచనే నెరవేరలేదు. నేషనల్ శాంపిల్ సర్వే, 2020 ప్రకారం చిన్న, సన్నకారు రైతులకు భూస్వాములకు చెందిన దాదాపు పది లక్షలఎకరాల భూమిలో 84.2శాతం భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని, ఆయా రాష్ట్రాల్లో 1960-70లలో అఖిల భారత కిసాన్‌సభ పోరాటాలు చేసింది. అలాగే ఈ సమస్యను భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ భూ సంస్కరణలను ప్రధాన ఎజెండాగా మళ్లీ ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చింది. ఈపోరాటాల కారణంగా భారతప్రభుత్వం, వివిధ రాష్ట్రప్రభుత్వాలు భూ సంస్కరణల అమలును పునఃపరిశీలించవలసి వచ్చింది. ఫలితంగా కొన్ని రాష్ట్రాల్లో చట్టాలు చేశారు. భూపరిమితి చట్టంచేశారు. మరికొంత భూమి భూస్వాముల నుండి జప్తు కూడా చేశారు. ముఖ్యంగా వివిధ రాష్ట్రాల్లో పేదరికం, నిరుద్యోగం అధికంగాఉన్న గ్రామాల్లో భూమి పంపిణీ సమస్య ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉంది. 2020 నాటికి చిన్న, సన్నకారు రైతులు 84.2 శాతం మంది రైతులు రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమినే కలిగి ఉన్నారు. చిన్న, సన్నకారు



రైతులు కలిసి సొంతంగా సాగు చేసుకుంటున్నారు. పంట విస్తీర్ణంలో 47.3శాతం మాత్రమే మిగిలిన 52.7 శాతం పెద్ద, మధ్య తరగతి వర్గాల రైతుల వద్ద ఉండిపోయింది. తెలంగాణలో 1973 భూసంస్కరణల చట్టం వ్యవసాయ హోల్డింగ్స్‌పై సీలింగ్ నిబంధనల ప్రకారం అమలు చేశారు. 2.0హెక్టార్ల కంటే తక్కువ భూమిని కలిగి ఉండి మొత్తం రైతుల జనాభాలో 13.8 శాతం ఉన్నారు. భూమి కలిగిన ధనికరైతులు 47.3 శాతం కలిగి ఉన్నారు. పంట భూమి పంపిణీలో వివిధరాష్ట్రాలలో భూయాజమాన్య నిర్మాణంలో కూడా భారీ వ్యత్యాసం ఉంది. పంజాబ్, బీహార్‌లలో 80 శాతం భూమి కేవలం 10 శాతం ధనిక భూస్వాముల ఆధీనంలో ఉంది. అయితే తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటకలలో 55 శాతం వ్యవసాయ భూమి 10శాతం ధనికుల ఆధీనంలోఉంది. భారతదేశంలో కేవలం 4.9శాతం మందిరైతులు 32శాతం వ్యవసాయ భూమిని నియంత్రిస్తున్నారు. ఒక పెద్దరైతు చిన్నపాటి రైతు కంటే 45 రెట్లు ఎక్కువ భూమిని కలిగి ఉన్నారు. నాలుగు మిలియన్ల ప్రజలు లేదా 56.4 శాతం గ్రామీణ కుటుంబాలు భూమిలేనివారుగా మిగిలిపోయారు. మొత్తం నికరపంట విస్తీర్ణంలో దాదాపు 82 శాతం సారవంతమైన, నీటిపారుదల భూమి అగ్రశ్రేణిధనిక రైతుల స్వాధీనంలో ఉంది. దేశంలో చిన్న, సన్నకారు రైతుల వద్ద ఉన్న భూమి తక్కువ సారవంతమైన, ఎక్కువగా వర్షాధార సాగు భూమిగా ఉంది. చాలా మంది రైతులు తమ భూమిని కోల్పోవడంతో వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. చిన్న, మధ్యతరహా రైతులు తమ భూమిని కోల్పోవడానికి గల కారణాలలో సాగుఖర్చు పెరగడం ముఖ్యమైనది. రసాయన ఎరువులు, డీజిల్ విత్తనాల అధిక ధరలు రైతులు భరించలేకపోవడం. మార్కెట్లో దోపిడీ, పెద్ద అగ్రిబిజినెస్ కార్పొరేషన్ల ద్వారా చిన్న రైతులు ఎక్కువగా దోపిడీకి గురవుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల, కనీస మద్దతు ధర లభించకపోవడం, మార్కెట్‌లో వ్యవసాయక ఉత్పత్తులకు విలువ లేకపోవడంతో చిన్న, సన్నకారురైతులు గ్రామీణ రుణభారానికి గురయ్యారు. చిన్నరైతులను స్థానభ్రంశం చేసి కార్పొరేట్ యాజమాన్యానికి భూమిని అప్పగించడానికి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చడానికి భూ సంస్కరణల నమూనాను పూర్తిగా తారుమారు చేయబడింది. రైతుల ఆదాయం 2018-19లో వ్యవసాయ కుటుంబాల సగటు నెలవారీ నికరఆదాయం రూ.8,337. కానీ వ్యవసాయ కుటుంబాల నెలవారీ ఆదాయంలో దాదాపుసగం ఇతర రంగాలలో, వ్యవసాయ కూలీలుగా సంపాదించినవి. కూలీ ఆదాయం పంటల సాగు నుండి కాకుండా కూలీ పని, పాడి పశువులు, కోళ్ల పెంపకం ద్వారా సంపాదించినందున ఇది పెద్ద మార్పు కనపడుతుంది. ఒకహెక్టారు కంటే తక్కువ భూమి ఉన్న వ్యవసాయ కుటుంబాలకు బయటి పంటలసాగు ప్రధాన వనరుగా మారింది. ఆదాయ నష్టం, విద్యావైద్య ఖర్చుల భారంతో రైతులు అప్పులపాలై తమ భూములను తక్కువ ధరలకే అమ్ముకుంటున్నారు. ఈభూమిని రియల్‌ఎస్టేట్ లాబీలు లేదా పెద్ద సంస్థలు లేదా ధనిక భూస్వాములు స్వాధీనం చేసుకుంటున్నారు. రైతుల కౌలుదారుల సంఖ్యపెరగడం సాగుకు అధికఖర్చులు కావడం పంటలకు కనీస మద్దతు ధర లభించకపోవడంతో రైతులు భూములు కోల్పోవడానికి, రైతులు పేదలుగా మారడానికి ప్రధాన కారణాలు. భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం 127.3 మిలియన్లు భూమిని కలిగి ఉన్న రైతులున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో భూమిని కలిగిఉన్న రైతులసంఖ్య 8.6 మిలియన్లు తగ్గింది. భూమిలేని, చిన్న రైతులు కౌలు రైతులుగా మారారు. తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో దాదాపు 40 శాతం వరకు ఇదే పరిస్థితులలో ఉన్నారు. పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాల్లో భూమి పంపిణీ జరిగింది. దేశవ్యాప్తంగా వామపక్షాలు చేసిన భూ ఆక్ర మణ పోరాటాలతర్వాత ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, త్రిపుర, పంజాబ్, తమిళనాడులలో రాష్ట్రప్రభుత్వాలు భూ సంస్కరణలను అమలు చేశాయి. భారతదేశం అంతటా 68.72 లక్షల ఎకరాల భూమి సీలింగ్ మిగులుగా ప్రకటించబడింది. ఇందులో 60.27 లక్షల ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోగా, 2006 వరకు 48.99 లక్షల ఎకరాలనుపంపిణీ చేశారు. దేశంలో రైతులు లేనిదే పంటలు లేవు. ఏ రంగంలో అభివృద్ధికైనా వ్యవసాయ పంటలే ఆధారం. ఒకవైపు చైనాను అధిగమించి ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా భారతదేశం పేరుపొందింది. మరోవైపు పట్టణీకరణ వల్ల పారిశ్రామిక అవసరాలకు వ్యవసాయ భూములు తరిగిపోతున్నాయి. రియల్ ఎస్టేట్ బిజినెస్ బాగా పెరిగింది. రైతులకు వ్యవ సాయం చేయడానికి భూమిలేదు. ఉన్నా వివిధ కారణాల వల్ల పంట దిగుబడి తగ్గింది. పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించడం లేదు. ఆహార కొరత ఏర్పడితే 145 కోట్ల జనాభా పోషణ దుర్భరమవుతుంది. ఈ విపత్కర పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుచూపుతో వ్యవహరించి ఆహారసమస్యలు తలెత్తకుండా చూడాలి. ●

# రిజర్వేషన్లలో బిసిల వెనుకబాటు

దుండ్ర కుమారస్వామి

భారతదేశ జనాభాలో సింహభాగం ఉన్న వెనుకబడిన తరగతులు కేంద్ర విధానాలతో ఇంకావెనుకబాటుతనం నుంచి విముక్తులు కాలేకపోతున్నారు. కేంద్రంలో ఎన్ని ప్రభుత్వాలు మరినా ప్రజల తలరాతలలో మార్పు రాకపోవడం ఇది భారతదేశ ప్రజల కర్మ. వెనుకబడిన తరగతుల ప్రజలు కోరుకున్నంత శాతం రిజర్వేషన్స్ ఇంకా ఇవ్వలేదు. ఆ డిమాండ్లను నెరవేర్చుకోవడం కోసం ఎన్నో సంఘాలు ముందుకు వచ్చాయి. ఎన్నో సంఘాలు ఉద్యమబాటలో నడుస్తూ ఉండడం కూడా మంచి పరిణామం. సమాజంలో వ్యాపార, ఉపాధి రంగాల్లో బిసిల శక్తిని తక్కువ చేసి చూడకూడదు. దేశ భవిష్యత్తుకు బీసీలే మూలకారణమని కూడా కేంద్ర ప్రభుత్వాలు గమనించాలి. ఏరంగంలో అయినా బిసిలు రాణిస్తూ ఉన్నారు. కానీ చాలా వరకు ప్రజలు ఇంకా వెనుకబడే ఉన్నారు. గుంపులో గోవిందయ్యల్లా నిస్తేజంగా బీసీలు ఉండటానికి కేంద్రవిధానాలేమూలం. బీసీల అభివృద్ధికి తెలంగాణ లాంటి రాష్ట్రాలు ముందుకు వచ్చినా కేంద్ర ప్రభుత్వం దెబ్బకు వెనక్కు వెళ్లకతప్పడం లేదు. బీసీలకు రాజ్యాధికారం లక్ష్యందిశగా పయనం సాగుతున్నా ఆలక్ష్యం దూరం పెరుగుతూనే వస్తోంది. సమాజ ప్రగతి రథపగ్గాలు పట్టే సత్తా బీసీలకు ఉన్నా వారికి తెలియకుండానే ఆ పగ్గాలను కొన్ని శక్తులు లాక్కుంటూవస్తున్నాయి. రాజ్యాధికారం వారు అనుభవిస్తూ బీసీలను పల్లకీ మోయడానికి ఉపయోగిస్తూ వస్తున్నారు. ఒక పథకం ప్రకారం అగ్రకులాల పెద్దలు బీసీలను తొక్కేస్తూ వస్తున్నారు. బీసీలందరూ కలిస్తేనే అనుకున్నది సాధిస్తాం. రాజ్యాధికారాన్ని సొంతం చేసుకోగలుగుతామనే సత్యాన్ని ఎప్పుడూ తెలుసుకుంటారో ఎప్పుడు ఐక్యంగా ముందుకు వస్తారో. బీసీలు తమ హక్కుల సాధన, రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తున్నారు. అయితే కొంతవరకే ముందుకువచ్చి ఆగిపోతూ ఉన్నారు. కొన్ని వృత్తుల వారు లేదా కొన్ని రంగాలకు చెందిన వారికే బీసీ హక్కుల సాధన అవసరమా? అలా అనుకోకూడదు తెగించి ముందుకు రావాలి. అందరూ కలిసి ఓ గొడుగు కిందకు వస్తే ఎలాంటి శక్తినైనా ఎదిరించగలిగే సత్తా ఉన్నట్లే. ఇక పొలిటికల్ పార్టీలు ఓట్ల కోసం మాత్రమే బీసీలతో ఆడుకోకూడదు. వాడుకోకూడదు. బీసీల కోసం ఒక ఐక్యకార్యాచరణ సమితిని రూపొందించడానికి అన్నిసంఘాలు కలిసి ముందుకు రావాలి. బీసీల హక్కుల గురించిన అవగాహన క్షేత్రస్థాయికి వెళ్లాలి. క్షేత్రస్థాయిలో ప్రతి బిసి కుటుంబానికి బిసిరిజర్వేషన్లు హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఒక ఉద్యమంగా ముందుకు సాగాలి. పట్టణాల్లోనే కాదు గ్రామాలలో కూడా బిసి ప్రజలలో రాజ్యాధికార ఆకాంక్షను రగల్చాలి. అందుకు తగ్గట్టుగా వాళ్లను ఉద్యమానికి సిద్ధం చేయాలి. ఈ ఉద్యమంలో బీసీలలో ప్రతి కులం, ప్రతి రంగానికి చెందిన వారు సారథులుగా ఉన్నప్పుడు బీసీల హక్కుల సాధన, ఆశయాలు సాకారమయి తీరుతుంది. స్థానిక పంచాయతీ ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేయాలి. బిసి కుల జనగణన జరిగి జనాభాపరంగా రిజర్వేషన్లు పెరిగితే బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీ కులగణన, రిజర్వేషన్ పరిధి పెంపుపైకేంద్ర ప్రభుత్వాలు ఆలోచించాలి. బీసీల్లో చైతన్యం వచ్చింది. మెజార్టీ ఓటర్లయిన బీసీలు కలిస్తే ఏపార్టీ అయినా గెలుస్తుంది. ఏ పార్టీనైనా గద్దె దించేసత్తా ఉంటుంది. బిసి జనాభా ప్రకారం అవకాశాల కోసం పోరాటం సాగుతూనేఉండాలి. కులాల వారి లెక్కలు తీయాలని కేంద్రప్రభుత్వాన్ని అన్ని పార్టీలు మొత్తుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయకుండా బిసి వ్యతిరేక వైఖరి అవలంభించడం మానుకోవాలి. కేంద్రప్రభుత్వం దిగిరాకపోతే బిసినేతలు పార్లమెంటు సమావేశాలను బహిష్కరించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కల్పించిన సదుపాయాలకోసం కులగణన అవసరముంది. కులగణనతో ఒక్కోకులం జనాభా, సాంఘిక ఆర్థిక రాజకీయ వివరాలు సేకరించివారి కులాలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించేఅవకాశం ఉంటుంది. అలా చేస్తే బీసీల అభివృద్ధికి బాటలు వేసినవారవుతారు. ●

# ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేయొద్దు!

దండంరాజు రాంచందర్‌రావు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వరంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు దారులు తెరుస్తూ తద్వారా సంక్షేమ రాజ్యం స్థాపించవచ్చునని ఆలోచనలో ఉన్నది. ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కొత్త కొత్త విధానాలను అనుసరించడం ద్వారా ప్రైవేట్ రంగాలకు దారులు వేస్తున్నది. రాజకీయాలు, ఆర్థికాంశాలు ఎప్పటికీ విడదీయలేవు. ఇది ఏ దేశమైనా స్వభావం, స్వభావాన్ని నిర్ణయించి బహిర్గతం చేసే రాజకీయ ఆర్థిక వ్యవస్థ. బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రణాళిక అమలు కోసం ప్రభుత్వం భారతీయ రిజర్వుబ్యాంకుతో కలిసి పనిచేస్తుందని ఆర్థిక మంత్రి ప్రకటన ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేట్ చేతులకు అప్పగించాలనే ప్రభుత్వం మరోసంకల్పం. ఇది భారతదేశాన్ని బ్యాంకు జాతీయీకరణకు కాలానికి ముందు తీసుకెళ్తుంది. అసమానత, పేదరికం, సంపద, ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణను కొంత మంది చేతుల్లోకి తీసుకువెళుతుంది. 2014 నుండి ఆర్థికవ్యవస్థ బాగా క్షీణించడం, దాని మూలాలు దారుణంగా బలహీనపడడం, ఆర్థిక వ్యవస్థను ప్రైవేటీకరించే ఆత్మహత్యా విధానం, స్వావలంబన భారతదేశ ఆవిర్భావానికి అపారమైన దోహదపడిన ఘనత కలిగిన వ్యూహాత్మక, ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ద్వారా ఈ ప్రక్రియ మరింత వేగవంతంగా జరుగుతుంది. ప్రభుత్వరంగాన్ని పణంగా పెట్టి ప్రైవేట్, కార్పొరేట్ రంగాలను బలోపేతం చేసేందుకు ఇటువంటి చర్యలవల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండవు. ఆర్థికవ్యవస్థ, సమాజంపై ఇటువంటి విధానాల ప్రతికూల పరిణామాలు ఇప్పటికే తీవ్రంగా ఉన్నాయి. మార్కెట్ శక్తులు, ప్రైవేట్ రంగం, కార్పొరేట్లకు మరింత స్థలాన్ని అందించడం ద్వారా భారత పౌరులకు సామాజిక, ఆర్థిక న్యాయం ప్రమాదంలో పడింది. రైల్వేలు, బ్యాంకులు, నవరత్న కంపెనీలతో కూడిన ప్రభుత్వరంగ సంస్థలను ప్రభావితం చేస్తున్న మోడీ పాలన దూకుడు ప్రైవేటీకరణ ప్రక్రియ రాజ్యాంగం కల్పించిన సామాజిక, ఆర్థిక న్యాయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నది. మనదేశం విషయంలో ముఖ్యంగా ఆందోళన కలిగించే విషయమేమిటంటే కులం, మతం, ప్రాంతం, లింగం వంటి వాటితో ఇప్పటికే చీలిపోయిన సమాజానికి ఆర్థిక అసమానతలు మరింత జోడించబడుతున్నాయని కొందరు విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది రిజర్వేషన్ విధానంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. ఇది ఎస్సీ, ఎస్టీలు, ఒబిసిలు, వికలాంగులకు ప్రభుత్వరంగంలో ఉపాధి, విద్యను పొందకుండా చేస్తుంది. ప్రైవేట్



రంగంలో రిజర్వేషన్లు కల్పించే చట్టం లేదు. ఇది రాజ్యాంగం నిర్ణయించిన చర్యలకు స్వస్తి పలికి సామాజిక న్యాయానికి ముగింపు పలికే ప్రయత్నం. ప్రైవేటీకరణపై ఆధారపడిన ఆర్థిక ప్రక్రియ ప్రస్తుత లోపాలను, కులం, పితృస్వామ్యం, లింగం వంటి అసమానతల నిర్మాణాత్మక రూపాలను తీవ్రతరం చేసే సంక్షోభాలను సృష్టిస్తుంది. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, 2008 ఆర్థిక సంక్షోభం నుండి రక్షింపబడటానికి కారణం అది పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్‌పరం కావడంవల్లనే. ప్రభుత్వరంగసంస్థలు, బ్యాంకులను ప్రైవేటీకరించడం ద్వారా మోడీ పాలన భారతదేశాన్ని జాతీయ, ప్రపంచ పరిణామాల బహుళ సంక్షోభాలకు మరింత హానిచేస్తున్నది. ఇది ఆర్థికవ్యవస్థ, సమాజం, రాజకీయాల విస్తృత స్థాయిలలో సంక్షోభాలను తీవ్రతరంచేస్తుంది. భారతదేశాన్నిప్రపంచ శక్తుల నియంత్రణకు సులభమైన లక్ష్యంగా చేస్తుంది. భారతదేశం తన ఆర్థిక పరపతిని కోల్పోతుంది. విస్తారమైన ప్రజలు మరింత పేదరికం, తీవ్రమైన కష్టనష్టాలను ప్రజలు ఎదుర్కోవలసి వస్తుంది. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ఆర్థికవేత్త జోసెఫ్ స్టిగ్లిట్జ్ భారతదేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకులను నియంత్రించే నియంత్రణ యంత్రాంగాలు కొన్ని అభివృద్ధి చెందినదేశాలను ముంచెత్తిన అనేక సంక్షోభాల నుండి దేశాన్ని స్వేచ్ఛగా ఉంచడంలో ప్రయోజనకరమైన ప్రభావాలను కలిగి ఉన్నాయని చెప్పారు. కేంద్రం పాలన ఉద్దేశపూర్వకంగా ఇటువంటి వివేకవంతమైన పరిశీలనలను విస్మరించి, విధానపరమైన చర్యలతో ముందుకు సాగుతోంది. ఇది భారత ఆర్థికవ్యవస్థను కుంగదీసింది. ప్రజలకు మొత్తం సమాజానికి కీడు చేసే పరిణామాలకు దారితీస్తుంది. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రభుత్వరంగ ఆస్పత్రులు, ఆరోగ్య రంగంతోసహా ప్రభుత్వరంగంలోని సంస్థలు అత్యంత తక్కువ ఖర్చుతో ప్రజలను రక్షించడానికి ముందుకు వస్తాయని విధాన రూపకర్తలు ఆలోచన చేశారు. ప్రభుత్వరంగం దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించింది. ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయడానికి బదులు, దానిని నిర్వీర్యం చేసే ఘోరమైన తప్పిదానికి కేంద్రం పాల్పడుతోంది. ఇది మొత్తం దేశానికి ప్రాణాంతకం. గ్రామీణ, పట్టణ ప్రాంత శ్రామిక ప్రజలు కేంద్రపాలన కొనసాగింపునకు బలమైన ప్రతిఘటనను ఏర్పాటు చేయాలి. ఆర్థిక, సామాజిక న్యాయానికి భరోసా ఇచ్చే సంక్షేమ రాష్ట్రంగా కొనసాగడానికి భారతదేశాన్ని రక్షించాలి. రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడేందుకు సైద్ధాంతిక రాజకీయ నిబద్ధత కలిగిన రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చి దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలి. దేశాన్ని పెట్టుబడి ప్రైవేట్‌దారుల నుండి రక్షించుటకు స్వచ్ఛంద సంస్థలు, సామాజికవేత్తలు ఆర్థికరంగ నిపుణులు రాజకీయ నాయకులు ఏకమై ప్రభుత్వరంగం ప్రైవేట్‌పరం కాకుండా అడ్డుకోవాలి. ●

# ఛత్తీస్‌గఢ్ మద్యం సిండికేట్‌లో రూ.2వేల కోట్ల అవినీతి!




**రాయ్‌పూర్, మే 7:** రాష్ట్రంలో కొనసాగిన అక్రమ మద్యం సిండికేట్‌లో కీలకపాత్రపోషించింది ఐఎఎస్ అధికారి అనిల్ తుతేజా అని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న ఈ లిక్కర్ సిండికేట్ మద్యం వ్యాపారి అన్వర్ ధేబర్ ఆధ్వర్యంలో నడిచిందని, అవినీతి సొమ్ముకూడా ఎన్నికల కోసం వినియోగించారని ఆరోపించింది. 2019 నుంచి 2022 వరకూ లెక్కలురాని అక్రమ మద్యం అమ్మకాలు రాష్ట్రంలో సుమారు 30నుంచి 40శాతం వరకూ ఉందని వెల్లడించింది. రాయ్‌పూర్‌లో ముందురోజు ప్రత్యేకకోర్టులో దాఖలుచేసిన దరఖాస్తులు లిక్కర్ బిజినెస్‌మెన్ అన్వర్ ధేబర్‌కు రిమాండ్ ఇవ్వాలని కోరింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఆయను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా నాలుగురోజుల ఇడి కస్టడీకి ఆదేశించింది. అక్రమ మద్యం కేసుకు సంబంధించి ఛత్తీస్‌ఘర్‌లో ఇడి అధికారులు, ఆదాయపు పన్నుశాఖల ప్రాసిక్యూషన్ ఫిర్యాదు ఆధారంగా కేసుల నమోదుచేసింది. అనిల్ టుటేజా మరికొందరు అధికారులపై ఈ చర్యలు చేపట్టిన ఛత్తీస్‌గఢ్‌లో ఒకక్రిమినల్ సిండికేట్ పనిచేస్తోందని, కీలకమైన రాష్ట్రశాఖలు ప్రత్యేకించి ఎక్సయిజ్‌శాఖ, రాష్ట్రప్రభుత్వరంగ సంస్థల ఉన్నతస్థాయి నిర్వహణను నియంత్రించడం ద్వారా అక్రమంగా సొమ్ములు వసూలు చేస్తోందని ఇడి ఆరోపించింది. సిండికేట్‌లో ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు, ప్రైవేటువ్యక్తులు, రాష్ట్రప్రభుత్వ రాజకీయ అధికారులున్నారు. టుటేజా వ్యవహారాలను నిర్వహించేవారని అన్వర్‌తోపాటు ఈ అక్రమ సిండికేట్కు ఆయన కింగ్‌పిన్‌గా ఉన్నట్లు వెల్లడించింది. మద్యం వ్యాపారి అన్వర్ ద్వారా టుటేజాకు 14.41 కోట్లు డెలివరీచేసినట్లు నిర్దిష్టమైన డిజిటల్ ఆధారాలు న్యాయని వెల్లడించింది. మూడు రకాలుగా అక్రమ మద్యం సొమ్ము వసూలు చేసింది. రాష్ట్రంలో మద్యం సేల్ చేసినందుకు సరఫరాదారుల నుంచి అక్రమంగా కమీషన్ వసూలు చేయడం, ప్రభుత్వ దుకాణాలనుంచి అక్రిడి రికార్డ్ అకౌంటెడ్ కంట్రీ లిక్కర్ అమ్మకం రాష్ట్రంలో డిస్టిల్లర్లను నిర్వహించేందుకు అనుమతించేందుకు చెల్లించే వార్షిక కమీషన్ వీటిలో ఉన్నాయి. రాష్ట్రంలోని ఎక్సైజ్‌పాలసీని 2017లో సవరించారు.

ఛత్తీస్‌ఘర్ రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ దుకాణాలద్వారా రాష్ట్రంలో మద్యం రిటైల్‌చేసే బాధ్యతతో సృష్టించారు. 2019లో అన్వర్‌కోరిక మేరకే అరుణ్‌పతి త్రిపాఠిని సిఎస్‌ఎంసిఎల్ మేనేజింగ్‌డైరెక్టర్‌గా నియమించినట్లు ఇడి అభియోగాలు నమోదుచేసింది. సిఎస్‌ఎంసిఎల్ ద్వారా సేకరించిన మద్యంపై వసూలుచేసిన లంచం కమిషన్‌ను పెంచడానికి కార్పొరేషన్ నిర్వహించే దుకాణాల్లో ఎన్‌ఏఐ మద్యం అమ్మకానికి అవసరమైన ఏర్పాట్లుచేసేందుకు త్రిపాఠికిబాధ్యతలు అప్పగించారని, ఈ ఆపరేషన్‌లో త్రిపాఠికి అన్వర్ సీనియర్ ఐఎఎస్ అధికారులు మద్దతిచ్చారని వెల్లడించింది. 2019లో డిస్టిలర్లు ఒక్కోకేసు కమిషన్‌కింద 75 చెల్లించాలని డిస్టిలర్లను డిమాండ్‌చేసినట్లు ఇడి దర్యాప్తులో తేలింది. అయితే అన్వర్ ల్యాండెడ్ గోల్డెన్ దామాషా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారని ఇడి వివరించింది. సిండికేట్‌మద్యం కేసుల విక్రయాలపై భారీ మొత్తం కమిషన్‌వసూలుచేయడం ప్రారంభించింది. సేకరించిన మొత్తంలోఎక్కువభాగం అన్వర్‌కు ఇచ్చారు. ఆతను దానిలో ఎక్కువభాగాన్ని రాజకీయ పార్టీలకే పంపుతున్నారు. 2019నుంచి 2022వరకూ రాష్ట్రంలోని మొత్తం మద్యం విక్రయాల్లోసుమారు 30నుంచి 40శాతం ఈతరహా విక్రయాలే జరిగినట్లు ఇడి వివరాలలో తేలింది. డిస్టిల్లర్లు, స్థానిక ఎక్సైజ్ అధికారులకు చెల్లించిన తర్వాత అన్వర్ గరిష్టంగా మిగిలినమొత్తాన్ని తీసుకున్నారు. తనకు మరియు టుటేజాకు ఉద్దేశించిన 15శాతం వాటాను తీసివేసిన తర్వాత ఆతను రాష్ట్రం లోని అత్యున్నతరాజకీయ అధికారుల ఆదేశాల మేరకు రాజకీయ నాయకులకు సరఫరా చేసేవాడని ఇడి ఆరోపించింది. 2019నుంచి జరిగిన ఈ అవినీతిలో సుమారు రెండువేల కోట్లకుపైగా అవినీతి జరిగిందని ఇడి దర్యాప్తులో వెల్లడించింది. అన్వర్ తన పేరు బయటికి రాకూడదని తన అసోసియేట్ వికాస్ అగ్రవాల్‌ను ఏర్పాటు చేసిందని ఇడి వెల్లడిచింది. ఆతను దుబాయ్‌లో ఉన్నాడని, అక్రమంగా సంపాదించిన సొమ్మునంతా పెట్టుబడులు పెట్టామని చెప్పారు. తన క్యాంపెయిన్‌కు కేవలం రాజకీయ ప్రేరేపితమని అన్వర్‌తరపు న్యాయవాది రాహుల్ త్యాగి శనివారం వాదనలు చేసారు.



## అందరూ మహిళలతోనే వచ్చే యేడాది రిపబ్లిక్‌డే కవాతు!

**న్యూఢిల్లీ, మే 7:** వచ్చే ఏడాది నిర్వహించే గణతంత్ర దినోత్సవ పెరేడ్‌ను పూర్తిగా మహిళలతోనే పెరేడ్ నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన చేస్తోంది. ఇందుకు సంబంధించి కంటింజెట్లు, మార్చింగ్, బ్యాండ్లు, శకటాలు ప్రదర్శనలు అన్నింటిని కూడా పూర్తిగా మహిళలతోనే నిర్వహించాలని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఆదివారం ప్రకటించారు. మిలిటరీ, ఇతర అన్ని ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళాసాధికారతను పెంపొందించేందుకుగాను రిపబ్లిక్‌డే పెరేడ్‌ను వేదికగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రక్షణరంగంలోని అన్ని విభాగాలకు ఈమేరకు నోట్‌ను సర్క్యులేట్‌చేసారు. ప్రభుత్వశాఖలకు సైతం ఇదే సమాచారం అందించారు.

ఇప్పటివరకే ఆ దుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపింది. కర్తవ్యపథ్‌లో ఈ పెరేడ్‌ను నిర్వహిస్తారు. గత మార్చినెలలోనే అన్నిశాఖలకు, మిలిటరీలోని అన్ని విభాగాలకు లేఖలు పంపించారు. 2024 రిపబ్లిక్‌డే కవాతును కేవలం మహిళలతోనే నిర్వహించాలని నిర్ణయం చామని సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. హోంశాఖ, సాంస్కృతికశాఖ, పట్టణాభివృద్ధిశాఖలు ఈమేరకు ప్రణాళికలను వివరించారు. ఆర్మీ అధికారులు తమకు ఈలేఖ అందిందని, ఎలా అమలుచేయాలన్న అంశంపై పరిశీలన జరుపుతున్నట్లు తెలిపారు. రిపబ్లిక్‌డే అంటేనే భారత సాయుధ సంపత్తికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆదేరోజు దేశ స్వాతంత్ర్య సమరయోధులను కూడా సత్కరిస్తుంది. రక్షణ రంగాలకు, పారామిలిటరీ యూనిట్లు ఇప్పటికే కంటింజెంట్‌కమాండర్లు, డిప్యూటీ కమాండర్లుగా మహిళలనే నియమిస్తున్నాయి. 2015లో మొట్ట మొదటిసారి అందరు మహిళలే ఉన్న కంటింజెంట్‌ను త్రివిధ దళాల్లో రూపొందించి కవాతు చేయించారు.

2019లో కెప్టెన్ శిఖా సురభి మొట్టమొదటి మహిళా అధికారిగా ఆర్మీ స్టంట్ నిర్వహించారు. ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్‌లో ఆమె సభ్యురాలు. వచ్చే ఏడాది కెప్టెన్ తానియా షెర్గిల్ అందరు పురుషులే ఉన్న కంటింజెంట్స్ పర్యవేక్షిస్తారు. 2021లో ఫ్లైట్ లెఫ్టినెంట్ భావనా కాంత్ మొట్ట మొదటి మహిళా యుద్ధవిమాన పైలట్‌గా పెరేడ్‌లో పాల్గొన్నారు.



## మేఘాలయ అధికారపార్టీలో పిడిఎఫ్ విలీనం!

### సిఎం కోన్రాడ్ సంగ్మా సమక్షంలో విలీనపత్రాల అందచేత

**షిల్లాంగ్, మే 7:** పీపుల్స్ డెమొక్రటిక్‌ఫ్రంట్ ప్రస్తుతం మేఘాలయలోని అధికారంలో ఉన్న నేషనల్‌పీపుల్స్ పార్టీలో విలీనం అవుతున్నట్లుప్రకటించింది. ముఖ్యమంత్రి ఎన్‌పిపి చీఫ్ కోన్రాడ్ సంగ్మా సమక్షంలోనే ఈ విలీనం జరిగింది. పిడిఎఫ్ విలీనానికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేసింది. అలాగే పార్టీ ఎమ్మెల్యేలు బంటీదార్ లింగ్డో, గావిన్ మైలియమ్‌లు ఇపుడు ఎన్‌పిపిలో అధికారికంగా చేరినట్లయింది. ఈ విలీనం సమిష్టికృషిఫలితంగా జరిగిందని, రాష్ట్ర ప్రజలకోసం ఈ విలీనంచేసినట్లు ప్రకటించారు. ఎమ్మెల్యేలు బంటీదార్ లింగ్డో, గావిన్ ఎం మైల్లియమ్ ఇతర మద్దతుదారు పిడిపినుంచి ఎన్‌పిపి కుటుంబంలోకి వచ్చారని, ఎన్‌పిపి పట్ల ఉన్న విశ్వాసం నమ్మకంతోనే విలీనానికి సిద్ధం అయినట్లు తెలిపారు. ఈ విలీనంతో ఎన్‌పిపి ఎమ్మెల్యేలు 60 మందిసభ్యులున్న శాసనసభలో 28కిపెరిగింది. పార్టీ నిక్కచ్చి మెజార్టీ సాధించేందుకు కేవలం మూడుసీట్లు మాత్రమే తక్కువగా ఉంది. 2023లో మేఘాలయ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. గావని మైలిమ్ పిడిఎఫ్ అధ్యక్షుడుగా ఉన్నారు. అలాగే సోహ్రా అసెంబ్లీనియోజకవర్గంనుంచి నెగ్గారు. బంటీడార్ లింగ్డో కూడా మాక్రైన్రూ నియోజకవర్గం నుంచి గెలిచారు.

# ఒక్క ఆరోపణ రుజువు చేసినా ఉరేసుకుంటా : బ్రిజ్ భూషణ్





**న్యూఢిల్లీ, మే 7:** తనపై క్రీడాకారులు చేస్తున్న ఆరోపణల్లో ఏ ఒక్కటి రుజువు చేసినా తాను ఉరేసుకుంటానని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సవాల్ చేశారు. దేశానికి చెందిన టాప్ రెజ్లర్లు భజరంగ్ పునియా, వినేష్ ఫొగాట్, సాక్షి మాలిక్, తదితరులు బ్రిజ్‌భూషణ్‌ను అరెస్ట్ చేయాలని జంతర్‌మంతర్ వద్ద కొన్నిరోజులుగా ధర్నా చేస్తున్నారు. దీనిపై భూషణ్ స్పందించారు. ఒక్క ఆరోపణ నిరూపించినా ఉరేసుకుంటాను. ఈ విషయం ఇప్పుడు ఢిల్లీ పోలీసుల వద్ద ఉంది. అందువల్ల దీన్ని గురించి ఎక్కువ మాట్లాడను. వారి వద్ద వీడియో ఆధారం ఏమైనా ఉందా అని నేను తొలిరోజు నుంచి అడుగుతున్నాను. బ్రిజ్‌భూషణ్ రావణుడివంటివాడా అని మీరు రెజ్లింగ్‌కు సంబంధించినవారిని ఎవరినైనా అడగండి. రెజ్లింగ్ కోసం, దేశం కోసం నాజీవితంలో 11 యేళ్లు వెచ్చించాన్ను అని వ్యాఖ్యానించిన వీడియోను బ్రిజ్‌భూషణ్ విడుదల చేశారు.

సుప్రీంకోర్టు జోక్యంతో ఫిబ్రవరి 28న బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇది తమ తొలి విజయమని రెజ్లర్లు ఆ సందర్భంగా వ్యాఖ్యానించారు. గతంలో బ్రిజ్‌భూషణ్ మాట్లాడుతూ తాను అమాయకుడినని అన్నారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానన్నారు. న్యాయవ్యవస్థపై నమ్మకముందన్నారు. మీకు జంతర్‌మంతర్‌లో న్యాయం జరగదు. మీకు న్యాయం కావాలంటే పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి. కోర్టులను ఆశ్రయించండి. కానీ, వారు ఈ విషయాన్ని ఇప్పటి వరకూ చేయలేదు. దూషణలు కొనసాగిస్తున్నారు. న్యాయస్థానం ఏది నిర్ణయించినా మేం అంగీకరిస్తాం అని బ్రిజ్ భూషణ్ తెలిపారు.

**రెజ్లర్ల ఆందోళనకు రైతు సంఘం మద్దతు:** బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ రెజ్లర్లు చేపట్టిన ఆందోళనకు రైతు సంఘం, సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) మద్దతు ప్రకటించింది. రెజ్లర్ల ఆందోళనకు సంఘీభావం తెలియజేయడానికి సంఘం నేతలు ఆదివారం ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీ సరిహద్దు రాష్ట్రాల నుంచి ఖాప్ పంచాయతీ నేతలు కూడా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న జంతర్‌మంతర్‌కు చేరుకునేందుకు బయలుదేరడంతో ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలంటూ జంతర్‌మంతర్ వద్ద గత 11 రోజులుగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం వారికి సంఘీభావం తెలిపేందుకు పంజాబ్,హర్యానా,ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతు నేతలు ఢిల్లీకి బయలుదేరారు. ఈ క్రమంలో టిక్రీ సరిహద్దు వద్ద రైతులను పోలీసులు అడ్డుకున్నారు. ప్రైవేట్ వాహనాలను మాత్రమే అనుమతిస్తామని, ట్రాక్టర్లకు అనుమతి లేదని తిప్పి పంపుతున్నారు. ఒకరోజు సంఘీభావం తెలిపేందుకు తాము ఢిల్లీ వెళుతున్నామని, ఒవేళ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని రైతు నేతలు ఈ సందర్భంగా తెలిపారు.

రెజ్లర్లకు మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపడ్తామని ఎస్‌కెఎం తెలిపింది. ఈ నెల 11 నుంచి 18 వరకు అన్ని రాష్ట్ర రాజధానులు, జిల్లా, తాలూకా కేంద్రాల్లో సభలు, నిరసన ర్యాలీలను చేపడ్తామని పేర్కొంది. గతంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీసరిహద్దుల్లో ఈ సంఘం సుదీర్ఘకాలం పాటు ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# రష్యా కోరితే బఖుమట్ ప్రాంతం చెచెన్యా బలగాలకు అప్పగిస్తాం

### సుదీర్ఘకాలంగా రష్యానుంచి మాకు ఆయుధ కొరత ఉంది: రష్యా ప్రైవేటుసైన్యం వాగ్నార్‌చీఫ్ ప్రిగోఝిన్



**బాకుమట్(ఉక్రెయిన్), మే 7:** ఉక్రెయిన్‌పై గడచిన 14 నెలలుగా దండయాత్రచేస్తున్న రష్యాసేనలకు మద్దతుగా వచ్చిన ప్రైవేటు సైన్యం వాగ్నార్ తాము స్వాధీనం చేసుకున్న ప్రాంతాలు,యుద్ధ తంత్రం మొత్తం అప్పగించేస్తామని రష్యాకు అల్టిమేటమ్‌జారీ చేయడంతో ఇపుడు చెచెన్యాకు చెందిన తిరుగుబాటు సేనలను రంగంలోకి దించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ భావిస్తున్నారు. ఇప్పటికే చెచెన్యాకు చెందిన అఖ్మట్ తిరుగుబాటుసేనల ఆధ్వర్యంలో పోరాటం చేస్తే తాము అప్పగిస్తామని వాగ్నార్ చీఫ్ ప్రిగోఝిన్ స్పష్టంచేసారు. రష్యా రక్షణమంత్రిత్వశాఖ తమకు అవసరమైన ఆయుధసామగ్రిలో కేవలం 32శాతం మాత్రమే అందచేస్తోందని, గత ఏడాది అక్టోబరు నుంచి ఇదేపరిస్థితి ఉందని కేవలం ఆయుధ కొరత కారణంగానే తాము ఈ ప్రాంతాలను వీడనున్నట్లు తెలిపారు. బఖుమట్‌ను స్వాధీనంచేసుకున్న వాగ్నార్ యోధులకు రష్యా అధికారసేనలకు మధ్య వాగ్వాదాలు కూడా పెరుగుతుండటం ఇందుకు నిదర్శనం అని చెప్పారు. ముందురోజే వాగ్నార్‌నేత ప్రిగోఝిన్ తీవ్రస్థాయి విమర్శలతో షోయిగు, చీఫ్‌ఆఫ్ జనరల్‌స్టాఫ్ వలేరి గెరాసినమోవ్‌లపై విరుచుకుపడ్డారు. చెచెన్యాకు చెందిన కదిరోవ్ రమదాన్ ఆధ్వర్యంలోని ప్రైవేటుసైన్యం వస్తే తాము ఈప్రాంతాలను స్వచ్ఛందంగా అప్పగించేస్తామని కూడా ప్రిగోఝిన్ వెల్లడించారు. గతంలో పోపాస్నా, సివియరోడోనెట్స్క్ ప్రాంతాలుతోపాటు లిసిచాన్స్క్ ప్రాంతాల్లో పోరాటంతో తమ చెచెన్యా బృందాలతోపాటు వాగ్నార్ సైన్యం కూడా కలిసి పోరాటంచేసాయని కదిరోవ్ ఈ సందర్భంగా చెపుతూ వాగ్నార్ సైన్యం తీరును ప్రశంసించారు. గడచిన కొంతకాలంగా తమకు ఆయుధాలను సరిపడా అందించడంలేదని, దీనివల్ల యుద్ధం కొనసాగించడం, కీలకప్రాంతాలను స్వాధీనం చేసుకున్నా తమ అధీనంలో కొనసాగించడం కూడా కష్టం అవుతున్నదని, ఇందుకు కేవలం రష్యా రక్షణ మంత్రిత్వశాఖదే బాధ్యత అని వాగ్నార్‌చీఫ్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి రక్షణమంత్రి షెర్గేయి షోయిగుకు లేఖలు కూడా రాసారు. తాము స్వాధీనంచేసుకున్న ప్రాంతాలను రష్యా కోరితే చెచెన్ నేత రమజాన్ కదిరోవ్‌కు అప్పగిస్తామని కూడా వాగ్నార్‌చీఫ్ ప్రకటించారు.

ఈనెల పదవ తేదీలోపు ఉత్తర్వులు ఇస్తే తాము సిద్ధంగా ఉన్నామన్నారు. బఖుమట్‌తోపాటు అఖ్మట్ బెటాలియన్‌ను కూడా అప్పగిస్తామని చెప్పారు. అఖ్మట్ బెటాలియన్ చెచెన్యా శక్తివంతమైన నేత కదిరోవ్ చేతిలో ఉన్నాయి. రష్యాకు చెందిన ముస్లిం మెజార్టీ రిపబ్లిక్ ఆఫ్‌చెచెన్యాను కదిరోవ్ 15 ఏళ్లపాటు నిరాఘాటంగా పరిపాలించాడు. సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఆయుధాల కొరతకారణంగానే తమ కమాండర్లు, ఫైటర్లు వెనక్కిపోతామంటున్నారని చెప్పాడు.





## ఎంబిబిఎస్‌లో చేరిన 63యేళ్ల మహిళ..

**చెన్నై, మే 7:** ప్రజా సేవ చేయాలన్న ఉద్దేశంతో 63 యేళ్ల మహిళ పుదుచ్చేరిలోని కారైకాల్‌లోని ఓ వైద్య కళాశాలలో చేరి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. మధ్యప్రదేశ్‌లోని అమ్లు ప్రాంతానికి చెందిన సుజాత సైన్యంలో 8 యేళ్లు పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అధికారి హోదాలో కొన్నాళ్లు పని చేశారు. ఉద్యోగ విరమణ కాలంలో ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించారు. అందుకు వైద్య రంగమే తనకు సరైందని భావించారు. రెండుసార్లు నీట్ రాసి గతేడాది ఉత్తీర్ణత సాధించారు. పుదుచ్చేరి కారైకాల్‌లోని వినాయక మిషన్ వైద్య కళాశాలలో ఈ యేడాది జనవరిలో ఎంబిబిఎస్‌లో చేరారు. ఆమె తొలిరోజు తరగతి గదిలోకి అడుగు పెట్టగానే కొత్త ప్రొఫెసర్ వచ్చినట్లు భావించిన విద్యార్థులు లేచి నిలుచున్నారు. తానూ విద్యార్థినేనని ఆమె చెప్పినా వారు నమ్మలేదు. గుర్తింపు కార్డు చూపించడంతో ఆశ్చర్యపోయారు. ఆస్పత్రిలేని తన గ్రామంలో వైద్య సేవలు అందించాలన్నదే తన లక్ష్యమని ఆమె వెల్లడించారు. సుజాత భర్త వినోద్‌యాదవ్(66) ప్రముఖ పారిశ్రామికవేత్త. ఆమె కుమారుడు కూడా వైద్యుడు కావడం గమనార్హం.



# మణిపూర్‌లో డ్రోన్లతో నిఘా

**ఇంఫాల్, మే 7:** మణిపూర్‌లో ఎస్‌టి రిజర్వేషన్ల అంశంలో జరుగుతున్న ఘర్షణలపై నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఘర్షణలు తీవ్రంగా జరిగిన కేంద్రాల్లో ఒకటైన చురాచాంద్‌పూర్‌లో విధించిన కర్ఫ్యూను ఆదివారం మూడుగంటలపాటు సడలించారు. మణిపూర్‌లో తాజా పరిస్థితిపై రక్షణశాఖ ప్రతినిధి మాట్లాడుతూ సైన్యం గగనతల నిఘా వ్యవస్థను పెంచింది. అందుకోసం ఇంఫాల్ లోయలో డ్రోన్లను, హెలికాప్టర్లను మోహరించాం అని వెల్లడించారు.

ఉదయం 7 గంటల నుంచి కర్ఫ్యూను ఎత్తేయడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో నిత్యావసరాల కొనుగోలుకు వీధుల్లోకి వచ్చారు. తిరిగి ఉదయం 10 గంటల నుంచి కర్ఫ్యూను అమలు చేశారు. ఈ సందర్భంగా సైన్యం, అస్సాం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఇప్పటికే దాదాపు 10 వేలమంది సైనికులు, పారామిలిటరీ సిబ్బంది, కేంద్ర పోలీస్ బలగాలను మణిపూర్‌లో మోహరించారు. శనివారం సాయంత్రం కూడా 3 గంటల నుంచి 5 గంటల వరకు కర్ఫ్యూను సడలించారు.

రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాలతో చర్చలు జరిపిన తర్వాత చురాచాంద్‌పూర్ జిల్లాలో పరిస్థితి కొంత మెరుగైందని మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ తెలిపారు. మే 3 నుంచి రాష్ట్రంలో కర్ఫ్యూను అమలులోకి తెచ్చారు. ఘర్షణల వల్ల 13,000మంది ఊర్లు విడిచి సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వ శిబిరాలకు తరలివెళ్లగా, 54మంది మరణించారు.



**హింసపై స్పందించిన మణిపూర్ ఉక్కు మహిళ జోక్యం చేసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి:** తన సొంత రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘర్షణలపై మణిపూర్ ఉక్కుమహిళగా పేరున్న ఇరోమ్ షర్మిల స్పందించారు. ప్రస్తుత సమస్యకు మూల కారణాలను అర్థం చేసుకొని పరిష్కరించడానికి మణిపూర్‌ను సందర్శించాలని ప్రధాని మోడీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు షర్మిల విజ్ఞప్తి చేశారు. మణిపూర్ తగులబడుతోంది. మా ప్రజల బాధలు చూసి నేను విషాదంలో మునిగాను. మైతీలు, గిరిజనులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా..ఐక్యత ప్రదర్శించి హింసకు స్వస్తి పలకండి. మహిళలు తల్లి మనసుతో ఆలోచించి శాంతి నెలకొలిపేందుకు తమ శక్తిని వినియోగించాలి అని షర్మిల విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లో తన కళ్ల ఎదుట జరిగిన ఓ హింసాత్మక ఘటనతో చలించిపోయిన షర్మిల 16 యేళ్లపాటు నిరాహార దీక్ష చేపట్టి రికార్డు సృష్టించారు. ఉక్కు మహిళగా ప్రసిద్ధి చెందారు. మణిపూర్‌లో సైనిక దళాల ప్రత్యేక చట్టం(ఎఎఫ్ఎస్‌పిఎ) రద్దును ఆమె డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఆహారం తీసుకునేం దుకు ఆమె నిరాకరించడంతో ఇంఫాల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆమెను ఓ ప్రత్యేక గదిలో ఉంచి నాసోగాస్ట్రిక్ ఇన్‌ట్యూబేషన్ పద్ధతిలో ఆమెకు ముక్కు ద్వారా సెలైన్, ఇతర ఔషధాలను అందించారు. ఇరోమ్ షర్మిల 2000 నవంబర్ 5న చేపట్టిన నిరాహార దీక్షను 2016 ఆగస్టు 9న విరమించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2380, మృతులు 21

### దేశంలో మొత్తం బాధితులు 4,49,69,630

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2380 కేసులు నమోదయ్యాయి. మృతి 21 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,69,630కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,10,738మంది కోలుకోగా 27,212మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,680 చేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.76శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య81,67,342కి చేరగా, 80,16,930మంది వరకు కోలుకున్నారు. 1,48,536మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,00,135కి చేరింది. అందులో 68,21,448మంది కోలుకున్నారు. 71,871 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,190కి చేరింది. అందులో 40,46,159మంది కోలుకున్నారు. 40,351మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,09,751కి చేరింది. అందులో 35,70,251మంది కోలుకున్నారు. 38,074మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ బాధితులు

### 68.77 కోట్లకుపెరిగిన కరోనా కేసులు, 68.70 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మే 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి అన్నిదేశాల్లోను మొత్తం కలిపి 68.77కోట్లకుపైగా కేసులునమోదుకాగా 68.70 లక్షల మరణాలు సంభవించాయి. మరో 39,191 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.54 లక్షలమందిచనిపోయారు. మరో 67365 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.04లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6395 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.81 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుఒపోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 21.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమంది చనిపోయారు. మరో 15,666 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.06కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.54 లక్షలమంది చనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,057 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,735 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,804 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీప కల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,416 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 1.40కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,36,303 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## దేశం సంక్షోభంలో ఉంటే షరీఫ్, భుట్టోలు విదేశపర్యటనలా?

### లాహోర్‌లో పిటిఐ ర్యాలీలో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్



**లాహోర్, మే 7:** దేశం తీవ్రస్థాయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే ప్రధాని షరీఫ్, విదేశాంగమంత్రి బిలావల్ భుట్టోలు విదేశప్రయాణాలేమిటని పాక్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ ధ్వజమెత్తారు. నగరంలో జరిగిన పిటిఐ ర్యాలీలో ఇమ్రాన్‌మాట్లాడుతూ ప్రపంచంలో పాకిస్థాన్ అవమానాలకు గురవుతోందని, ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తున్నందున బిలావల్‌ను అడుగుతున్నాం. మీరు పర్యటనలకు వెళ్లబోయేముందు దేశం డబ్బును ఖర్చుయపెడుతున్నా దీనినుంచి ప్రయోజనమా నష్టమా అన్న దానిపై ఎవరినైనా ప్రశ్నించండి అని ఇమ్రాన్ అన్నారు. ప్రస్తుతం పాక్ ప్రధాని షరీఫ్‌యుకెలో కింగ్ ఛార్లెస్3 పట్టాభిషేకం వేడుకల్లో పాల్గొన్నారు. మరోవైపుభుట్టో ఎస్‌సిఒ సమావేశంలో పాల్గొనేందుకు గోవాకు వచ్చారు. ఎస్‌సిఒ విదేశాంగమంత్రుల మండలి సమావేశాలో బిలావల్ మాట్లాడుతూ తమ దేశం ఉగ్రవాదానికి బలయిందని అన్నారు. వ్యక్తిగతంగా తాను సైతం బాధితుడినేనని తన తల్లి బేనజీర్ భుట్టో కూడా ముష్కరుల చేతుల్లో హతమయ్యారని తెలిపారు. అయితే ఉగ్రవాదాన్ని దౌత్యసం బంధాల్లో ఆయుధంగా వినియోగించకూడదంటూ పరోక్షంగా భారత్ ను దెప్పిపొడిచారు. ఈ సదస్సులో భారత విదేశాంగమంత్రి జైశంకర్ మాట్లాడుతూ ఉగ్రవాదం అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. పాక్‌పేరు ప్రస్తావించకుండానే ఆదేశంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తీవ్రవాదాన్ని ఏరూపంలో ఉన్న సమర్థించకూడదని సీమాంతర ఉగ్రవాదం పెనుముప్పు అని ఆయన అన్నారు.



రామానుజుల విగ్రహానికి సంప్రోక్షణ చేస్తున్న రామానుజం, రాజేందర్, సతీష్ తదితరులు

## రామానుజుల శోభయాత్రను అడ్డుకోవడం అన్యాయం

### అఖిల భారత చాత్తాద శ్రీవైష్ణవ సమాఖ్య

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తిరుచానూరులో రామానుజుల వారి శోభ యాత్రను టిటిడి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అడ్డుకోవడం అన్యాయమని అఖిల భారత చాత్తాద శ్రీవైష్ణవ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు టి.రామానుజం అన్నారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 30న భగవత్ రామానుజ జయంత్యుత్సవాల్లో భాగంగా 80 కిలోల రామానుజ ఉత్సవవిగ్రహాన్ని తిరుపతి తిరుచానూరు మాడ వీధుల్లో శోభ యాత్రను నిర్వహిస్తున్నామని, ఈ క్రమంలో అధికారులు యాత్రను అడ్డుకుని శ్రీవైష్ణవుల మనోభావాలు దెబ్బతీశారన్నారు. దీనిపై అక్కడి ప్రభుత్వం స్పందించి పవిత్రమైన శోభాయాత్రకు అడ్డంకులు లేకుండా చూడటంతోపాటు ప్రతి యేడాది టిటిడినే శోభయాత్ర నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, హైదరాబాద్‌లో చాత్తాద శ్రీవైష్ణవుల కేంద్ర కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం ఇతర కులాల మాదిరిగా స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రామానుజుడి విగ్రహానికి సంప్రోక్షణ నిర్వహించారు. ఈ సమావేశంలో సమాఖ్య ప్రధాన కార్యదర్శి కర్పూరం రాజేందర్, సతీష్‌కుమార్, మచ్చవరం వెంకటేశ్వర్లు, కిషన్, రాజేష్, మధుసూదనస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్లను విధుల్లోకి తీసుకోని విద్యుత్ సంస్థలు

### కార్మిక శాఖను ఆశ్రయించిన కార్మిక సంఘాలు

### 15న ఇరువర్గాలతో కార్మిక శాఖ సమావేశం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తొలగించిన విద్యుత్ ఆర్టిజన్లను తిరిగి విధుల్లోకి తీసుకోకపోవడంతో కార్మిక సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. వేతన సవరణ తదితర డిమాండ్లను నెరవేర్చాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్‌కో, జెన్‌కో, విద్యుత్ పంపిణీ సంస్థలల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లను గత నెల 24, 25 తేదీల్లో సమ్మె చేశారు. ఎస్మా అమల్లో ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా సమ్మె చేస్తున్నారనే ఆరోపణలతో తెలంగాణ విద్యుత్ సంస్థలు సమ్మె సందర్భంగా 200 మంది ఆర్టిజన్లను విధుల నుండి తొలడించింది. ఇక ఆర్టిజన్ల సంఘాలతో విద్యుత్ సంస్థల యాజమాన్యం జరిపిన చర్చల సందర్భంలో తొలగించిన వారిని వారం పది రోజుల్లోగా తిరిగి విధుల్లోకి తీసుకుంటామని మామీ ఇచ్చాయి. అయితే సమ్మె విరమించి పది రోజులు దాటిపోయినా తొలగించిన ఆర్టిజన్లను తెలంగాణ విద్యుత్ సంస్థలు గడువు పూర్తి అయినా తిరిగి విధుల్లోకి తీసుకోలేదు. దీంతో విద్యుత్ ఆర్టిజన్లకు సంబంధించి తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్, ఇదేహాద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్‌లు కార్మిక శాఖను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ సంస్థలోలన తొలగించిన ఆర్టిజన్ల విషయమై ఈ నెల 15వ తేదీన విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, కార్మిక సంఘాలతో కార్మిక శాఖ సంయుక్త సమావేశాన్ని నిర్వహించనుంది.

## బీమా ప్రకటనల నిబంధనలు మరింత కఠినతరం

### బీమా నియంత్రణా సంస్థ ప్రతిపాదనలు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** బీమా ప్రకటనలకు సంబంధింన నిబంధనలను మరింత కఠినతరం చేయాలని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఆర్‌డీఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. వీటికి సంబంధించి పలు ప్రతిపాదనలు చేసింది. బీమా ఉత్పత్తుల ప్రమోషన్ కోసం మీడియా ప్రచారాలను రూపొందించడం, అటువంటి యాడ్స్‌ను ఆమోదించడంలో ఇన్స్యూరెన్స్ కంపెనీల సీనియర్ మేనేజ్‌మెంట్‌కు కీలక బాధ్యతలను అప్పగించడం ద్వారా నిబంధనలను కలిగి ఉండాలని తెలిపింది. దీని కోసం ఇన్స్యూరెన్స్ యాడ్స్, డిస్‌క్లోజర్ విషయంలో 2021 నిబంధనలలో సవరణ చేయాలని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ స్పష్టంగా పేర్కొంది. ఈ సవరణ ప్రకారం ప్రతీ బీమా సంస్థ ఆర్థిక వ్యవహారాలు, మార్కెటింగ్, కంప్లయన్స్ విభాగాల నుండి తప్పనిసరిగా కనీసం ముగ్గురు సభ్యులతో కూడిన ప్రకటనల కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ప్రధానంగా వినియోగదారుల కోసం ప్రకటనల రూపకల్పన, ఆమోదానికి సీనియర్ మేనేజ్‌మెంట్‌పై ఎక్కువ బాధ్యతలను అప్పగించడమే ఈ సవరణ లక్ష్యమని తేల్చిచెప్పింది. సవరణ తర్వాత ఏర్పడే యాడ్స్ కమిటీ ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ కమిటీకి రిపోర్టు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. అడ్వర్టైజ్‌మెంట్ కమిటీ సిఫార్సులను పరిశీలించిన అనంతరం ప్రకటనలను ఆమోదించేందుకు లేదా తిరస్కరించేందుకు బీమా ఉత్పత్తి నిర్వహ కమిటీకి తుది అధికారం ఉంటుందని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రతిపాదనల్లో వెల్లడించింది.

### గొర్రెల పంపిణీ పథకంతో ఇతర రాష్ట్రాలకు

# మాంసం ఎగుమతి స్థాయికి ఎదిగిన తెలంగాణ

- ఢిల్లీలో అవార్డులు ఇచ్చి

### గల్లీలో తిడుతున్న బిజెపి: మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గొర్రెల పంపిణీ పథకంతో ఒక నాడు మాంసం దిగుమతి చేసుకున్న రాష్ట్రం నేడు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగమని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో స్వర్గీయ పి.వి.నర్సింహారావు తెలంగాణ పశువైద్య కళాశాల భవన సముదాయాలకు అదివారం రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లా డుతూ రాష్ట్ర అభివృద్ధిని, పథకాలను కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతుందన్నారు. రాష్ట్ర పథకాలను, అభివృద్ధి పనులను కేంద్ర మంత్రులే మెచ్చుకుంటున్నారని తెలిపారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవార్డులు ఇస్తూ గల్లీలో మాత్రం బిజెపి నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మత్స్య సంపద అభివృద్ధిలో తెలంగాణ దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. 1962కు ఫోన్ చేస్తే పశువుల వద్దకు వెళ్లి సేవలు అందించడం జరుగుతుందన్నారు. 1962 మనం అందుబాటులోకి తెస్తే దాన్ని నఖలు కొట్టి దేశమంతా అమలు చేస్తున్నారని తెలిపారు. పశువైద్య కళాశాల సిద్దిపేటకు ఇచ్చినందుకు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు దేశానికే దిక్సూచిగా మారయన్నారు. మాజీ ప్రధాని పి.వి. నరసింహ్మారావు ఘాట్ నిర్మాణానికి నాటి కాంగ్రెస్ పెద్దలు ఢిల్లీలో అనుమతి ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదారాబాద్‌లో పి.వి.ఘాట్ నిర్మించడంతోపాటు వెటర్నరీ విశ్వ విద్యాలయానికి పి.వి నరసింహారావు పేరుపెట్టి గౌరవించుకోవడం జరిగిందన్నారు. విద్యకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.

**75 యేళ్లలో చేయలేని అభివృద్ధిని కెసిఆర్ తొమ్మిదేళ్లలో చేశారు: మంత్రి తలసాని**

75 యేండ్లలో ఎవరూ చేయని అభివృద్ధి పనులను సిఎం కెసిఆర్ నాయకత్వంలో సాగుతున్నాయని రాష్ట్ర పశుసంవర్థకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో బిజెపి నాయకులు అవకాలు, చెవకులు పేల్చడం సిగ్గుచేటన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో 372,000 మంది మత్స్యకారులకు సభ్యత్వం అందించడం జరిగింద న్నారు. మరో లక్ష మందికి సభ్య త్వాలు అందించ డానికి చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ప్రధాని మోడీ స్వంత రాష్ట్రంలో సైతం తెలంగాణ మాది రిగా 24 గంటల ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం లేదన్నారు. 18 యేండ్లు నిండిని మత్స్యకారులకు సభ్యత్వం, 18 యేండ్లు నిండి గొల్ల కుర్మలకు గొర్రెలను పంపిణీ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు లాంటి నాయకుడు దొరకడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ తదితరులు



పశువైద్య కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌యాదవ్

మాట్లాడారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అధార్ సిన్హా, పశుసంవర్థశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, బిఅర్ఎస్ శ్రేణులు మారెడ్డి రవీందర్‌రెడ్డి, సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి, జాప శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మత్స్యకారులకు సభ్యత్వ కార్డులను మంత్రులు పంపిణీ చేశారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెను విరమింపచేయాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రొబేషన్ కాలం ముగిసిన జూనియర్ పంచాయతీకార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెను విరమింప చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రొబేషన్ కాలం పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల్లో వారి పాత్ర అధికమన్నారు.

ప్రతి గ్రామ పంచాయతీకి కార్యదర్శిని నియమించే బదులు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం నియమిం చిందన్నారు. 4 సంవత్సరాలు ప్రొబేషన్ కాలం పూర్తి చేసిన తరువాత వారి ఉద్యోగాలు క్రమబద్ధీకరిస్తున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారని కూనంనేని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2019 ఏప్రిల్ నుంచి గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం 2022 ఏప్రిల్‌తో పూర్తయిందన్నారు. వారి ప్రొబేషన్ కాలాన్ని మరొక ఏడాది పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేశారని.. అది కూడా ఈ ఏడాది ఏప్రిల్ 11తో ముగిసిందని గుర్తు చేశారు. నాలుగేళ్ల ప్రొబేషన్ పూర్తయినప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం అన్యాయ మన్నారు. 2008 పంచా యతీరాజ్ చట్టం అనుసరించి పంచాయతీ కార్యదర్శుల మూలవేతనం గ్రేట్‌ఫోర్ ఉద్యోగులకు రూ. 21,582 ఇవ్వాల్సి ఉండగా.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రూ. 15000 మాత్రమే ఇస్తున్నారని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ.. 4 సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## త్వరలో రైతుల ఖాతాల్లో పిఎం కిసాన్ సొమ్ము

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం సొమ్ము రైతుల ఖాతాల్లో త్వరలో జమ కానున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తోంది. పిఎం కిసాన్ పథకంలో ఉన్న రైతులకు 14వ విడత సొమ్ములు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున అందనున్నాయి. మరోపక్క 13 ఇనస్టాల్ మెంట్ కింద ఫిబ్రవరి నెలలో 2 వేల రూపాయలను విడుదల చేసినప్పుడు కొంద మంది రైతులకు వివిధ కారణాల వల్ల వారి ఖాతాల్లోకి ఈ నిధులు జమ కాలేదు. ఈ సమయంలో దేశ వ్యాప్తంగా 8,80,28,357 మంది రైతుల ఖాతాల్లోకి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేసింది. అయితే కొందరి రైతులకు సంబంధించిన వివరాలు సక్రమంగా లేకపోవడం, అబ్దిదారుల పేర్లలో తేడాలు ఉండటం వంటి సాంకేతిక కారణాల వల్ల వారికి ఈ సొమ్ములు జమ కాలేదు. ఈ నేపథ్యంలో అటువంటి పొరపాట్లను సరిచేసిన తదుపరి త్వరలో విడుదల చేసే 14వ విడత నిధులతోపాటు, 13వ విడత సొమ్మును వారికి జమ చేయనున్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

# నీరా పేరుతో గౌడవృత్తిని నాశనం చేయొద్దు



సమావేశంలో అభివాదం చేస్తున్న గట్టు రామచంద్రారావు, రామారావుగౌడ్ తదితరులు

### ప్రతి కల్లుగీత కార్మికుడికి లైసెన్స్ ఇవ్వాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతల డిమాండ్

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** నీరా వల్ల గౌడ వృత్తికి నష్టజరగకుండా చూడాలని ప్రతి కల్లుగీత కార్మికుడికి లైసెన్స్ ఇవ్వాలని పలువురు అఖలపక్ష నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జైగౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ అధ్యక్షులు వట్టికూటి రామారావు ఆధ్వర్యంలో కల్లు,నీర తెలంగాణ ప్రభుత్వ పథకాలు అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి వైఎస్సార్‌టిపి నేత గట్టు రాంచందర్‌రావుగౌడ్‌తోపాటు వివిధ పార్టీలు, సంఘాలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా గటు రాంచందర్‌రావు మాట్లాడుతూ నీరాపేరుతో గౌడవృత్తిని నాశనం చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగేగౌడ వృత్తికి రక్షణ చట్టాలు ఉం డాలని డి మాండ్ చేశారు. గౌడ్‌లు రాజకీయంగా ఎదిగి హక్కులు సాధించుకోవాలన్నారు. జైగౌడ్ ఉద్యమ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ మాట్లాడుతూ ప్రతి కల్లు గీత కార్మికుడికి లైసెన్స్ ఇవ్వాలని కల్లుగీతకు బీమాకు, ఎక్స్‌గ్రేషియాకు తేడా ఉండవద్దన్నారు. చట్టసభల్లో గౌడ్‌లకు అవకాశం కల్పించాలని అన్ని పార్టీలను డిమాండ్ చేశారు. నీరపరిశ్రమల వల్ల గౌడ్‌లకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే గౌడ్‌లకు 15శాతం వాటాగా వైన్‌షాపులు కేటాయించాలని జిల్లాపార్టీపదవుల్లో ,ఎమ్మెల్యే ,ఎంఎల్‌సి ,ఎంపి స్తానాల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, గౌడ విద్యావంతుల వేదిక అధ్యక్షులు పల్లె ఉపేందర్‌గౌడ్, జైగౌడ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చిట్టిబొమ్మ కిశోర్, శేషగాని నరేష్‌గౌడ్ ,రవిగారి ప్రసాద్, బొంగు రఘుగౌడ్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో వ్యాపారులపైకి దూసుకెళ్లిన కారు

### మహిళ మృతి.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**రామాయంపేట, మే 7, ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంలో ఆదివారం తీవ్రవిషాదం నెలకొంది. హైదరాబాద్ వైపుకు వెళ్తున్న ఒక కారు రామాయంపేట ఆర్టీసి బస్టాండ్ వద్దకు చేరుకోగానే అదుపుతప్పి పండ్ల దుకాణాలపై దూసుకెళ్లి బీభత్సం సృష్టించింది. ఈ ప్రమా దంలో ఒక మహిళ మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, కారును డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో అదుపుతప్పి రోడ్డుపక్కన పండ్లు అమ్ముకుంటున్న వారిపైకి దూసుకెళ్లింది.

ఈ సంఘటనలో మామిడిపళ్లు అమ్ముకుంటున్న ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన రేణుక (55) మరణించగా, రామాయంపేటకు చెందిన జట గడుదుల సత్యనారాయణతో పాటు, కామారెడ్డి జిల్లా బాగిర్తిపల్లి గ్రామానికి చెందిన గంగమణి, యూపికి చెందిన ఇద్దరు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. కారు భీబాత్సనికి సంఘటన స్థలంలో పళ్లు చెల్లాచెదురుగా పడిపోయాయి. కారు



రామయంపేట వద్ద పండ్ల వ్యాపారులపైకి దూసుకెళ్లిన కారు

డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోని, బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### ఫిట్‌కాప్ యాప్ ద్వారా

## 16 వేల మంది పోలీసులకు ఆరోగ్య పరీక్షలు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** జంట నగరాలలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఉద్దేశించిన ఫిట్ కాప్ యాప్ ద్వారా గడచిన ఆరు నెలల వ్యవధిలో 16 వేల మందికి పైగా పోలీసుల ఆరోగ్య పరీక్షలు సమర్థవంతంగా చేయగలిగారు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న సిటీ పోలీసులు దీని ద్వారా నిత్యం తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించడంతో పాటు విధి నిర్వహణలో మరింత చురుకుగా పని చేసేందుకు దోహదపడుతుందని కొత్వాల్ ఆనంద్ తెలిపారు. స్వచ్ఛంద సంస్థ హెల్పింగ్ హ్యాండ్ ఫౌం డేషన్ (హెచ్‌హెచ్‌ఎఫ్) ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈ యాప్‌ను వాడుతూ కఠిన పరిస్థితుల్లో కూడా




ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ కీలక విధుల్లో రాణిస్తున్న పోలీసులకు రివార్డులు అందించిన కొత్వాల్ ఆనంద్

సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న 60 మంది సిటీ పోలీసులకు కొత్వాల్ ఆనంద్ అవార్డులతో పాటు టీ షర్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు విధుల నిర్వహణలో ఎంత ఒత్తిడితో వున్నా ఆరోగ్యం విషయం లో కచ్చితంగా శ్రద్ధ వహించాలని, ఆహారం విషయంలో మరింత జాగ్రత్తగా వుండాలని కోరారు.

ఈ సందర్భంగా అవార్డులు అందు కున్న పోలీసులు తమ అనుభవాలను వివరించారు. ఆరోగ్యం సవ్యంగా లేని పోలీసుల విషయంలో హెచ్‌హెచ్‌ఎఫ్ నిర్వాహకులు తమ వంతుగా సహాయం అందిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ పోలీసు విభాగం జాయింట్ కమిషనర్ (కో..ఆర్డినేషన్) డాక్టర్ గజారావు భూపాల్, డిసిపి సునితారెడ్డి, హెచ్‌హెచ్‌ఎఫ్ ముర్తబా తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లపై సిఎంకు ఎందుకింత వివక్ష?

- పంచాయతీల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి
- వారి హక్కుల్ని కాలరాస్తున్న సర్కారు: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచులకు ప్రభుత్వం చేసిన పనులకు నిధులు విడుదల చేయకపోవడంతో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నదని సిఎం కెసిఆర్ సర్పంచులపై ఇంత వివక్ష ఎందుకు చూపుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఛలో ఎన్‌ఆర్ఐ సెల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయువు పట్టైన గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతూ జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడంలో కీలకమైన సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అప్పుల ఊబిలోకి కూరుకుపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా గ్రామాల్లో హరితహారం వైకుంఠదామాలు డంపింగ్ యార్డులు పల్లె ప్రకృతి వనాలు క్రీడా మైదానాలు పారిశుధ్య నిర్వహణ తాగునీరు వంటి అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచులు, పాలక మండలి సభ్యులు విజయవంతంగా చేపడుతున్నారని అన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచులకు ఆరు మాసాలుగా నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుల పాలయ్యారు. ఒక్కొక్క సర్పంచ్‌కు రూ.20 నుండి రూ.50 లక్షల నిధులు రావాల్సి ఉంటాయి. బాధ్యతాయుతంగా పనిచేస్తున్న సర్పంచులు బిల్లులు రాక బలవన్మరణాలకు పాల్పడే పరిస్థితి నెలకొందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు వచ్చినప్పుడు డిజిటల్‌కీ సాయంతో మండల పంచాయతీ అధికారులు సర్పంచ్‌లకు సంబంధం లేకుండా నేరుగా కరెంటు చార్జీలు ట్రాక్టర్ వాయిదాలు చెల్లిస్తున్నారని, మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలు సైతం పంచాయతీలపైనే భారం వేస్తున్నారు. మండల పంచాయతీ అధికారికి ప్రభుత్వం చెల్లించాల్సిన రవాణా భత్యాన్ని సైతం పంచాయతీలు చెల్లిస్తున్నాయని అన్నారు. అభివృద్ధి పనుల బిల్లులు సమర్పించి ఆరు నెలలు గడుస్తున్నా నేటికి నిధులు విడుదల కాలేదు. ప్రభుత్వ శాఖల కరెంటు బిల్లులు పెండింగ్ పెడుతూ గ్రామ పంచాయతీలను ముక్కు పిండి వసూలు చేయడం ఏంటన్నారు. ఆరు నెలలుగా ఎసిడిపి నిధులు కూడా రావడంలేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వాపోయారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం యుటిలైజేషన్ సర్టిఫికేట్ సమర్పించడం లేదని కేంద్ర ప్రభుత్వం ఆరోపణలు చేసుకుంటా నిధుల విడుదల జాప్యం చేస్తూ సర్పంచులకు బలి చేస్తున్నారు. మహిళకు కేటాయించిన జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిలో మహిళకు కూర్చోబెట్టాలని హితవు పలికారు. వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అప్పులు తీసుకువచ్చి పనులు చేపట్టామని ఆరునెలలుగా నిధులు విడుదల కాకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రాంట్లు మాకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులు అప్పుల ఊబిలో నుండి బయట పడేలా ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సర్పంచులు కోరారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరినాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సూచీల్లో నంబర్ వన్‌గా నిలవాలి

- చికిత్స అనంతరం కూడా మానిటరింగ్ చేయాలి
- అవసరం ఉంటేనే పైఆసుపత్రులకు రిఫర్ చేయాలి
- ప్రైవేటులో సి-సెక్షన్లపై పరిశీలన చేయాలి
- వైద్య, ఆరోగ్య శాఖ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని ఆరోగ్య సూచీల్లోనూ మొదటిస్థానానికి చేర్చాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్య, ఆరోగ్య శాఖకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ప్రజారోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు మంత్రి తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నూతనోత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం పరిధిలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలపై మంత్రి హరీష్ రావు ఆదివారం నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, డీఎంఈ రమేష్‌రెడ్డి, డీహెచ్ శ్రీనివాసరావు, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే క్రమంలో ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మందులు, వైద్య పరికరాలు, సిబ్బంది కొరత సహా మరేఇతర ఇబ్బందులు లేకుండా చూసుకుంటుందన్నారు. ప్రభుత్వ కృషికి తోడు ఆరోగ్య శాఖలోని ప్రతి ఒక్క సిబ్బంది బాధ్యతతో సహకరించాలన్నారు. అందరం కలిసి పని చేయడం వల్ల ఆరోగ్య రంగంలో దేశంలోనే మూడో స్థానానికి చేరామని మంత్రి గుర్తు చేశారు. ఇంతటితో ఆగకుండా మొదటి స్థానానికి చేరడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.
జిల్లా ప్రజల ఆరోగ్య సంరక్షణ విషయంలో డీఎంహెచ్‌వోలు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలదే కీలక పాత్ర అన్నారు. ఒక రోగి పీహెచ్‌సీ పరిధి దాటి రిఫరల్ ఆసుపత్రి వద్దకు వచ్చి చికిత్స చేయించుకొని తిరిగి వెళ్లాక, ఆ పేషంట్ పరిస్థితిపై మానిటరింగ్ చేయాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. జిల్లా పరిధిలోనే మెడికల్ కాలేజీలు వచ్చాయి కాబట్టి అక్కడే మంచి వైద్యం అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. అవసరం అయితేనే ఉస్మానియా, గాంధీ, నిమ్స్ వంటి ఆసుపత్రులకు రిఫర్ చేయాలన్నారు. బస్తీ దవఖానాల్లో ఓపీ పెరగాలని, ఆదివారం మధ్యాహ్నం 2 గంటల వరకు దవఖానా తెరచే ఉంటుందని చెప్పేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎఎన్సీ చెకప్స్ సక్రమంగా నిర్వహించాలని, గర్భిణుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని మంత్రి హరీష్ రావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాధారణ డెలివరీలను ప్రోత్సహించాలన్నారు.
ప్రైవేటు ఆసుపత్రుల్లో సీజెరియన్లు ఎక్కువగా జరుగుతుండటం పట్ల పరిశీలన చేయాలని.. వాటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పనిచేసే వైద్య సిబ్బందికి ప్రోత్సాహకాలు ఉంటాయని.. ఇదే సమయంలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ.. రాష్ట్రానికి మంచి పేరు తేవాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆకాంక్షించారు.



## ఖర్గేను చంపుతామంటే ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమే

జుబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

మణికంఠ రాథోడ్‌ను బిజెపి నుంచి బహిష్కరించాలి

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను చంపడమంటే ప్రజాస్వామ్యాన్ని హత్యచేయడమే అని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఖర్గే నాయకత్వాన్ని ఎదుర్కోలేక వారి కుటుంబాన్ని హత్య చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. ఖర్గే, కుటుంబ సభ్యులను అంతమొందిస్తానంటూ బిజెపి నాయకుడు మణికంఠ రాథోడ్ మాట్లాడిన ఆడియో బయటకి వచ్చిన నేపథ్యంలో సంబంధిత అంశంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదివారం జుబ్లిహిల్స్ పోలీసు స్టేషన్‌లో రేవంత్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్‌తో కలిసి ఫిర్యాదుచేశారన్నారు. అనంతరం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మణికంఠ రాథోడ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జుబ్లిహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశామని స్పష్టంచేశారు. మల్లిఖార్జున ఖర్గే కుటుంబ సభ్యులను చంపితే అధికారంలోకి వస్తామని బిజెపి అనుకోవడం భ్రమ అన్నారు. హైదరాబాద్-కర్నాటక పరిధిలో వచ్చే చిత్తాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గతంలో మల్లిఖార్జున ఖర్గే ప్రాతినిధ్యం వహించారు. ఇప్పుడు ఆయన కుమారుడు ప్రియాంకఖర్గే ఎమ్మెల్యేగా ఉన్నారు. మరో సారి ప్రియాంక గెలవబోతున్నారన్నారు. ప్రియాంక మీద పోటీ చేసేందుకు అభ్యర్థి లేక 30 క్రిమినల్ కేసులు, నగర బహిష్కరణ శిక్షణ ఎదుర్కొంటున్న రౌడి షీటర్ మణికంఠ రాథోడ్‌ను నిలబెట్టింది. ప్రియాంక, ఖర్గేను ఓడించేందుకు జాతీయ నాయకులు అందరూ చిత్తాపూర్లో మోహరించారన్న రేవంత్‌రెడ్డి అక్కడ ఆయన ఓడిపోయేటువంటి అవకాశం లేదన్నారు.
మల్లిఖార్జున ఖర్గే 50 సంవత్సరాల నుంచి ప్రజాసేవలో ఉన్నారన్నారు. రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా పలు కార్యక్రమాలు చేపట్టారన్నారు. గుల్బర్గ జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన్ను పార్టీ అధ్యక్షునిగా ఓటు వేసి ఎన్నుకున్నారన్నారు.

# కొత్త పార్టీ యోచన లేదు

**కెసిఆర్‌ను ఢీకొట్టగలిగే పార్టీతోనే శీనన్న పయనం**

**సర్కార్ వ్యతిరేక ఓటును చెల్లాచెదురు కానివ్వం**

**అభిమానులే పొంగులేటికి అధిష్ఠానం**

**'ప్రభాతవార్త'తో సీనియర్ నేత తుళ్లూరి బ్రహ్మయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** తెరచాటు ఒప్పందాలు.. చీకటి చర్చలు శ్రీనన్న నైజం కాదని పొంగులేటి ప్రధాన అనుచరుడు, సీనియర్ నేత తుళ్ళూరి బ్రహ్మయ్య అన్నారు. అభిమానులు, అనుచరులనే అధిష్టానంగా భావించే పొంగులేటి వారికి తెలియకుండా ఎటువంటి రాజకీయపరమైన నిర్ణయాలు తీసుకోబోరని స్పష్టం చేశారు. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్త రాజకీయ పార్టీ పెట్టబోతున్నట్లు వస్తున్న ఊహాగానాల నేపథ్యంలో బ్రహ్మయ్య ప్రభాతవార్తతో మాట్లాడుతూ అవి కేవలం ఊహాగానాలేనని అన్నారు. కేసీఆర్‌ను గద్దె దించడమే తమ ఎజెండా అని ఇప్పటికే పొంగులేటి ప్రకటించారని ఈ క్రమంలో కొత్త పార్టీతో సర్కార్ వ్యతిరేక ఓటును చీల్చే చర్యలు తమ వైపు నుండి ఉండబోవని అన్నారు. కొత్త పార్టీ పెట్టాలని కొందరి అభిమానులు కోరుకోవడంలో తప్పు లేదని అయితే ప్రస్తుతం రాష్ట్రంలో అటువంటి అవసరం లేదని అన్నారు. ప్రధాన రాజకీయ పక్షాల నుండి ఆహ్వానాలు అందుతున్నప్పటికీ అనుచరులు, అభిమానుల అభిప్రాయాల సేకరణ కోసమే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో తొమ్మిది నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు పూర్తవగా, ఈ నెల 14న ఖమ్మం నియోజకవర్గంలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనంలో కూడా అందరి అభిప్రాయాలు తీసుకున్నాకే పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయంగా ప్రకటన చేస్తారని అన్నారు. నూతన రాజకీయ పార్టీ స్థాపన అన్నది మాత్రం ఊహాగానమేనని స్పష్టం చేశారు.

## 'ది కేరళ స్టోరీ'కి తమిళనాడులో భారీ షాక్

ప్రదర్శన నిలిపివేతకు థియేటర్ల యజమానుల నిర్ణయం

థియేటర్లపై దాడులు జరగొచ్చని ఆందోళన




**చెన్నై, మే 7:** వివాదాస్పద చిత్రం 'ది కేరళ స్టోరీ'కి తమిళనాడులో భారీ షాక్ తగిలింది. తమిళనాడులోని మల్టీప్లెక్స్ థియేటర్ల యజమానులు సినిమా ప్రదర్శనను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. చెన్నై, కోయంబత్తూర్, మదురై, సేలంతోపాటు పలు నగరాల్లోని మల్టీప్లెక్స్‌ల్లో సినిమా ప్రదర్శనను రద్దు చేశారు. ఈ సినిమాను ప్రదర్శించడం వల్ల శాంతి భద్రతల సమస్య తలెత్తే ప్రమాదమున్నదని, అది మిగతా సినిమా ప్రదర్శనలపైనా పడుతుందని, తమ ఆదాయానికి దెబ్బ తగులుతుందని 'థియేటర్ ఓనర్స్ అసోసియేషన్' సీనియర్ సభ్యుడొకరు తెలిపారు. అయితే, తమిళనాడు ప్రభుత్వం మాత్రం అధికారికంగా ఈ సినిమాపై నిషేధం విధించలేదన్నది గమనార్హం. ఈ సినిమా ప్రదర్శనను వ్యతిరేకిస్తూ తమిళనాడులోని నామ్ తమిళర్ కచ్చి(ఎన్‌టికె) శనివారం చెన్నైలో నిరసన చేపట్టింది. చెన్నైలోని అన్నానగర్ ఆర్చ్ సమీపంలోని స్కైవాక్ మాల్ వద్ద ఆ పార్టీ అధినేత, నటుడు, దర్శకుడు సీమన్ నేతృత్వంలో కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. సినిమాపై నిషేధం విధించాలని డిమాండ్ చేస్తూ జెండాలు పట్టుకొని థియేటర్లలోకి ప్రవేశించి నినాదాలు చేశారు. సినిమాను ప్రదర్శించవద్దని థియేటర్ల యజమానులకు, చూడొద్దని ప్రేక్షకులకు సీమన్ విజ్ఞప్తి చేశారు. ఓవేళ తమ హెచ్చరికల్ని కాదని ప్రదర్శిస్తే స్క్రీన్లతోపాటు థియేటర్లను ధ్వంసం చేస్తామని బెదిరించారు. ఈ నేపథ్యంలో థియేటర్ల యజమానులెవరూ ఈ సినిమా ప్రదర్శన పట్ల ఆసక్తి చూపడంలేదు. దర్శకుడు సుదీప్తోసేన్ తెరకెక్కించిన ఈ సినిమాలో కేరళలో తప్పిపోయిన 32వేలమంది యువతులు ఏమయ్యారు, ఎక్కడున్నారు అన్న ఇతివృత్తంతో కథ నడిపించినట్లు తెలుస్తోంది. ఈ సినిమాను నిషేధించాలని పలువురు కోర్టులను ఆశ్రయించినా ఫలితం దక్కలేదు. కేరళ హైకోర్టుతోపాటు సుప్రీంకోర్టు కూడా సినిమా విడుదలకే మొగ్గు చూపాయి.

## డబుల్ ఇంజన్ సర్కార్లలో ఎవరికి 40% కమీషన్?

ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ



**బెంగళూరు, మే 7:** కర్ణాటకలో అవినీతిపైప్రధాని మౌనం వీడాలని, మోడీ చెపుతున్న డబుల్ ఇంజన్‌ప్రభుత్వంలో ఏ ప్రభుత్వానికి 40శాతం కమిషన్ వచ్చిందో చెప్పాలని ఎఐసిసి మాజీ అద్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ఆదాని అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తినందువల్లనే ప్రధాని తనపై అనర్హత వేటువేసారని అన్నారు. గడచిన మూడేళ్లలో కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం ఉందని, కర్ణాటకలో అవినీతి పెచ్చుమీరిందని ప్రధానికి కూడా తెలుసునని రాహుల్‌పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగాల్లో ఎప్పుడూ డబుల్ ఇంజన్‌ప్రభుత్వం అని ఉదహరించేవారని, ఈసారి ఈ డబుల్ ఇంజన్‌ను తస్కరించారని ఎద్దేవాచేసారు. కర్ణాటకలోని అనేకల్ ప్రాంతంలోజరిగిన బహిరంగసభలో రాహుల్‌మాట్లాడుతూ కర్ణాటకలో 40శాతం కమిషన్ల ప్రభుత్వం నడుస్తున్నదని ప్రజలే బాహాటంగాచెపుతున్నారన్నారు. ఇపుడు మోడీజీ ఏ ప్రభుత్వం 40 శాతం కమిషన్ తీసుకుంటే కర్ణాటకప్రజలకు తెలియజెప్పాలని కోరారు. కర్ణాటకలోని కాంట్రాక్టర్ల సంఘం తమనుంచి ప్రభుత్వం 40శాతం కమిషన్ వసూలుచేస్తోందని, భారీగా లంచాలుపెరిగాయని మోడీకి ఫిర్యాదులుచేస్తే ఇప్పటివరకూ స్పందనలేదన్నారు. పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్లనియామకంలో భారీ ఎత్తున అవినీతిజరిగిందని, ఒకదానివెంట మరోటి కుంభకోణాలు వెల్లువెత్తాయని, అసిస్టెంట్‌ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్‌లోకూడా అవినీతి జరిగిందని రాహుల్ ఆగ్రహం వ్యక్తంచేసారు. మైసూరు శాండల్ కుంభకోణంలో ఎమ్మెల్యే కుమారుడు ఎనిమిదికోట్ల నగదుతో పట్టుబడ్డాడని, మరో బిజెపి ఎమ్మెల్యేల అయితే 2500 కోట్లు ఇస్తే ముఖ్యమంత్రి పదవి కూడా ఇస్తారని చెప్పారని రాహుల్ గుర్తుచేసారు. 91సార్లు తనను కాంగ్రెస్ నిందించిందని చెపుతున్నమోడీ ముందు కర్ణాటకప్రజలకు అవినీతిపై చర్యలను వివరించాలని, ఎంతమందిని జైలుకుపంపించారన్నది చెప్పాలని డిమాండ్‌చేసారు. పారిశ్రామికవేత్త ఆదానితో ఉన్న సంబంధాలేమిటని ప్రధానిమోడీని కోరామని పార్లమెంటులో తానుప్రశ్నించినందుకే తనపై అనర్హత వేటువేసారన్నారు. తాను ప్రశ్నించినందుకే అనర్హత వేటువేస్తే అవినీతి మయం చేసిన కర్ణాటకలో ఎంతమంది నేతలపై ప్రధాని వేటు వేయాలని ఆయన ప్రశ్నించారు. మూడేళ్లక్రితం దొంగతనంగా మీ ప్రభుత్వం వచ్చిందని, ఎమ్మెల్యేలను కొనుగోలుచేసి వారికి లబ్దిచేకూర్చి మీరుప్రభుత్వంలోకి వచ్చారన్నారు.

## అమెరికాలోని మాల్‌లో కాల్పులు

పోలీస్ అధికారిసహా 8మంది మృతి

**వాషింగ్టన్, మే 7:** అమెరికాలోని ఓ మాల్‌లో దుండగుడు జరిపిన కాల్పులకు ఓ పోలీస్ అధికారిసహా 8మంది చనిపోగా, ఏడుగురు గాయపడ్డారు. అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసులు తెలిపారు. ఎదురుకాల్పుల్లో దుండగుడు కూడా హతమయ్యాడని పోలీసులు తెలిపారు. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్ నగరశివారు అలెన్‌లోని ప్రీమియర్ మాల్‌లో ఈ ఘటన జరిగింది. దుండగుడి ఆకస్మిక చర్య అక్కడ షాపింగ్ చేస్తున్నవారిని ఉక్కిరిబిక్కిరి చేసింది. అమెరికా కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం 3..36 సమయంలో ఓ వ్యక్తి మాల్ బయట కారు ఆపి కాల్పులు జరుపుతూ లోనికి ప్రవేశించాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు దుండగుడిపై కాల్పులు జరపడంతో అతడు చనిపోయాడు. మృతుల్లో ఐదేళ్ల చిన్నారి నుంచి 61 యేళ్ల వయసువారున్నారని పోలీసులు తెలిపారు. గాయపడినవారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అమెరికాలో తుపాకీ సంస్కృతి పెరిగిపోయిందనేందుకు ఇలాంటి ఘటనలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ యేడాదిలో సగటున వారానికో కాల్పుల ఘటన జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## మళ్లీ రానున్న ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 7:** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో సత్తా చాటాలని భావిస్తున్న బిజెపి రాష్ట్రంలో వరుస పర్యటనలు, కార్యక్రమాలకు సిద్ధమవుతోంది. కర్ణాటక ఎన్నికల్లో బిజీబిజీగా ఉన్న ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితర కీలక నేతలు ఇక తెలంగాణపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ మళ్లీ తెలంగాణకు రాబోతున్నారని బిజెపి శ్రేణుల్లో సన్నాహాలు మొదలయ్యాయి. వరంగల్‌లో ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కును ప్రారంభించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. సోమవారంతో కర్ణాటకలో ఎన్నికల ప్రచారానికి తెరపడుతుండగా... మరుసటి రోజు తెలంగాణకు రాబోతున్నట్లు తెలుస్తోంది.

## మణిపూర్ నుంచి తెలంగాణ విద్యార్థులు నేడు ఉదయం రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 7:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనల నేపథ్యంలో తెలంగాణ విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ నెట్టుకు వస్తున్నారు. ఇంఫాల్ నీట్ సహా పలు విద్యాసంస్థల్లో తెలంగాణ విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం మణిపూర్‌లో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థులంతా గదులకే పరిమితమై తినేందుకు తిండి సైతం దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది.
మణిపూర్‌లో రాష్ట్రానికి సంబంధించిన 250 మంది విద్యార్థులను విమానం ద్వారా రాష్ట్రానికి తరలించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఆదివారం ఇంఫాల్ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానాన్ని విద్యార్థులను తరలించేందుకు ఏర్పాట్లు జరిగినప్పటికీ కుదరలేదు ఈ మేరకు తెలంగాణ సిఎస్ శాంతికుమారి మణిపూర్ సిఎస్‌తో మాట్లాడారు. మణిపూర్ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. సిఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్ సమన్వయం చేస్తూ వస్తున్నారు. దీంతో సోమవారం ఉదయం ఇంఫాల్ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానం రానున్నట్లుగా తెలుస్తున్నది. మరోవైపు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా హెలికాప్టర్‌ను ఏర్పాటు చేసింది. హెల్ప్‌లైన్ ఇన్‌చార్జ్‌గా డిఐజి సుమతిని నియమించినట్లు డిఐజి తెలిపారు. మణిపూర్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ మన పౌరులను ఇక్కడికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. కొందరు విద్యార్థులు సొంత చార్జీలు పెట్టుకుని కోల్‌కత్తా వెళ్లడంతో వారిని కూడా తీసుకొచ్చేందుకుమ ప్రత్యేక విమానం ఇంఫాల్ నుంచి కోల్‌కత్తా వెళ్లి హైదరాబాద్‌లోని శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు చేరనుంది.

## రాజకీయాల్లో అత్యంత నిజాయితీ నేత దామోదరం సంజీవయ్య

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హెచ్

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** రాజకీయాల్లో అత్యంత నిజాయితీ గల నాయకులు దామోదరం సంజీవయ్య అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి, ఏఐసిసి మాజీ అధ్యక్షులు దామోదరం సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్‌రావు, లక్ష్మణ్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయిల ఫైల్స్ ఇవ్వండి

కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నడుస్తున్న వివాదంపై తెలంగాణ హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న విద్యుత్ బకాయిలకు సంబంధించిన ఫైళ్లను సమర్పించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. ఏప్రాతిపదికన తెలంగాణ విద్యుత్ సంస్థలు బకాయిల సొమ్ము ను ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చారో వాటి వివరాలతో కూడిన ఫైళ్లను అందచేయాలని తెలిపింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సంబంధిత బకాయిల ఫైళ్లను అందచేసిన తదుపరి వాటిని పరిశీలించాకే తెలంగాణ పిటీషన్‌పై విచారణ చేస్తామని స్పష్టం చేసింది. అనంతరం విచారణను జూన్ 9వ తేదీ నాటికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారంజీలతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి విద్యుత్ వినియోగానికి సంబంధించి బకాయిల రగడ ఇరు రాష్ట్రాల మధ్య ఏర్పడింది. విద్యుత్ వినియోగించినందుకుగాను తమకు తెలంగాణ ప్రభుత్వం దాదాపు 7 వేల కోట్ల రూపాయల మేర బకాయిలను చెల్లించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. విద్యుత్ ఉత్పత్తి సరఫరా నిమిత్తం చెల్లించాల్సిన బకాయిలు తాలూకా అసలు 3,441.78 కోట్ల రూపాయలు, దీన్ని చెల్లించకుండా జాప్యం చేసినందుకుగాను సర్ చార్జి తదితర వాటికింద మరో 3,315.14 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 6,756.92 కోట్ల రూఊపాయలను చెల్లించాలని తెలంగాణ విద్యుత్ సంస్థలకు 2022 అగస్టు నెలలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులపై తెలంగాణ విద్యుత్ సంస్థంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం కూడా హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటీషన్ ఇటీవల విచారణకు వచ్చింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ కేంద్రానికి బకాయిల వివరాలను సమర్పించాలని ఆదేశించింది.

# సొంతగడ్డపై చేతులెత్తేసిన రాజస్థాన్ రాయల్స్

- నాలుగు వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ విక్టరీ




**జైపూర్, మే 7 :** సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది ఆరెంజ్ ఆర్మీ హోరాహోరీగా జరిగిన పోరులో థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది. చివరి ఓవర్‌లో హైడ్రామాకు దారితీసింది. చివరి బంతికి ఐదు పరుగులు అవసరమైన సమయంలో సందీప్ నోబాల్‌వేసాడు. ఆ బంతికి సమద్ ఔట్ అయ్యాడు. అయితే నోబాల్‌ఖకావడంతో నాలుగుపరుగులు విజయానికి అవసరం వచ్చింది. ఆ బాల్‌ఫ్రీహిట్ అవడంతో సమద్ సిక్సర్‌బాది హైదరాబాద్‌కు విజయాన్ని తెచ్చాడు. 2015 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి ఇదిగిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 217 పరుగులుచేసింది. దీనితో నాలుగు వికెట్ల తేడాతో హైదరాబాద్ విజయం సాధించింది. హైదరాబాద్ బ్యాటర్లలో అభిషేక్‌శర్మ 34 బంతుల్లో ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతో 55పరుగులుచేసాడు. రాహుల్‌త్రిపాఠి 29 బంతుల్లో రెండుఫోర్లు మూడు సిక్స్‌లతో 47 పరుగులుచేసాడు. అన్మోల్‌ప్రీత్ 25 బంతుల్లో నాలుగుపోర్లు ఒక సిక్స్‌తో 33 పరుగులుచేసాడు. గ్లెన్‌ఫిలిప్స్ ఐ ఏడు బంతుల్లో 25పరుగులు, ఒకఫోర్ మూడు సిక్స్‌లు కూడా బాదాడు. హెన్రిచ్‌క్లాసెన్ 12 బంతుల్లో రెండుఫోర్లు రెండుసిక్స్‌లతో 26 పరుగులుచేసి రాణించారు. చివరిలో ఏడు బంతుల్లో 17 పరుగులుచేసి హైదరాబాద్‌కు సమద్ విజయం తెచ్చాడు. రాజస్థాన్ బౌలర్లలో చాహల్ నాలుగు వికెట్లతో సత్తా చాటగా కుల్దీప్‌యాదవ్ రవిచంద్రన్ అశ్విన్ చెరోవికెట్ తీసారు. భారీ టార్గెట్‌తో వచ్చిన సన్‌రైజర్స్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది. యువ ఓపెనర్లు అన్మోల్‌ప్రీత్, అభిషేక్‌శర్మలు మంచి స్టార్ట్ ఇచ్చారు. ఈ యంగ్ ఓపెనర్లు వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. ఈ క్రమంలో తొలి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. అయితే ఈ జోడీకి చాహల్‌బ్రేకులువేసాడు. 25 బంతుల్లో 33 పరుగులుచేసిన అన్మోల్‌ప్రీత్‌సింగ్‌చాహల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 51 పరుగుల వద్ద తొలివికెట్‌నష్టపోయింది ఆరెంజ్ ఆర్మీ అయితే మొదటి వికెట్ చేజారినా తర్వాతకూడా మంచి భాగస్వామ్యం ఆరెంజ్ ఆర్మీకి లభించింది. మరో ఓపెనర్ అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠితో కలిసి స్కోరుబోర్డును ముందుకుతీసుకువెళ్లారు. ఈ ఇద్దరు వీలుచిక్కినపుడల్లా సిక్సర్లు ఫోర్లతో రెచ్చిపోయారు. ఈ క్రమంలో అభిషేక్ తన అర్ధసెంచరీపూర్తిచేసాడు. అయితే అర్ధసెంచరీ తర్వాత అభిషేక్‌శర్మ ను అశ్విన్ పెవిలతియన్ పట్టించాడు. అశ్విన్ బౌలింగ్‌లో చాహల్‌కు క్యాచ్ ఇచ్చి అభిషేక్‌క్రీజును వీడాడు. 34 బంతుల్లో ఈ యువబ్యాటర్ 55 పరుగులుచేసాడు. తర్వాత వచ్చిన హెన్రిచ్‌క్లాసెన్ వచ్చీరావడంతోనే మెరుపులు మెరిపించాడు. రెండుఫోర్లు రెండు సిక్సర్లతోస్కోరు బోర్డును పరుగులుపెట్టించాడు. అయితే ఈమెరుపులకు చాహల్ అడ్డుకట్టవేసాడు. 12 బంతుల్లో 26 పరుగులుచేసిన క్లాసెన్ చాహల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 157 పరుగులవద్ద మూడో వికెట్‌పడింది. ఇక అప్పటికే జోరుమీదున్న రాహుల్‌త్రిపాఠిని కూడా చాహల్ క్రీజునుంచి బయటికి పంపించాడు. త్రిపాఠి 29 బంతుల్లో 47 పరుగులుచేసి బౌండరీమాద జైస్వాల్‌కి క్యాచ్ ఇచ్చి ఔట్‌ఖ అయ్యాడు. ఇక అదే ఓవర్‌లో మార్క్‌రమ్‌ని కూడా ఔట్‌చేసి ఆరెంజ్ ఆర్మీకి భారీ షాకిచ్చాడు చాహల్. దీనితో 174 పరుగులవద్ద ఐదో వికెట్‌నష్టపోయింది. చాహల్ 18వ ఓవర్‌లోకేవలంమూడుపరుగులిచ్చి రెండువికెట్లుతీసాడు. దీనితో హైదరాబాద్ చివరి రెండు ఓవర్లలో 41పరుగులుచేయాల్సివచ్చింది. 19వ ఓవర్‌లో గ్లెన్‌ఫిలిప్స్ రెచ్చిపోయాడు. కుల్దీప్ వేసిన ఆ ఓవర్‌లో హ్యాట్రిక్ సిక్సర్లతోపాటు ఓ ఫోర్ బాదాడు. మొదటి నాలుగు బొంతుల్లో 22పరుగులుచేసిన ఫిలిప్ ఐదో బంతి భారీ షాట్ ఆడబోయి క్యాచౌట్ అయ్యాడు. చివరి ఓవర్‌లో 17పరుగులు అవసరం వచ్చాయి. ఆ ఓవర్ సందీప్ వేస్తే మొదటి నాలుగు బంతుల్లో 11పరుగులు చేసాడు సమద్. చివరి రెండు బంతులకు ఆరుపరుగులు అవసరం అయ్యాయి. ఐదో బంతికి సింగిల్‌మాత్రమే సందీప్ వదిలాడు. చివరిబంతికి సందీప్‌నోబాల్‌వే సాడు. చివరి బంతికి నాలుగు పరుగులు అవసరం అయ్యాయి. ఆ బాల్‌ఫ్రీహిట్‌ఇవ్వడంతో సమద్‌సిక్సర్‌బాది హైదరాబాద్‌కు విజయాన్ని అందించాడు. అంతకుముందు సొంతగడ్డపై రాజస్థాన్ రెచ్చిపోయింది. జట్టు టాపార్డర్ ఆకాశమే హద్దుగా చెలరేగడంతో హైదరాబాద్‌ముందు భారీ టార్గెట్‌ను సెట్‌చేసింది. టాస గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నిర్ణయానికి తగున్యాయంచేసారు. రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 214 పరుగులుచేసింది. ఆ జట్టు బ్యాటర్లలో జోస్‌బట్లర్ 59 బంతుల్లో 95 పరుగులుచేసాడు. పదిఫోర్లు, నాలుగుసిక్సర్లుకూడా లాగేసి అదిరిపోయే ఇన్నింగ్స్‌తో సూపర్‌కమ్‌బ్యాక్ ఇచ్చాడు. అయితే ఐదు పరుగులతేడాతో ఎంచరీమిస్ అయ్యాడు గత నాలుగు మ్యాచ్‌ల్లో బట్లర్ విఫలమైన సంగతి తెలిసిందే. సంజూశాంసన్ 38 బంతుల్లో 66పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు, ఐదు సిక్స్‌లు కొట్టాడు. యశస్విజైస్వాల్18 బంతుల్లో 35పరుగులుచేసాడు. ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతోరాణించాడు. రాజస్థానన బ్యాటింగ్‌ముందు ఆరెంజ్‌ఆర్మీ బౌలర్లు తేలిపోయారు. మార్కో జాన్సెన్, భువనేశ్వర్‌కుమార్‌లు చెరొకవికెట్‌తీసారు.

## 11న సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్

>> ఉద్యోగుల భర్తీ పేరుతో లక్షలాది మంది నిరుద్యోగులను దారుణంగా మోసం చేసిన తీరును ఈ నిరుద్యోగ మార్చ్ ద్వారా ప్రజల్లో ఎండగడతామన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామి గత ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పిన కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాటం చేస్తామన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ మంత్రి కెటిఆర్ రాజీనామా చేసే వరకు ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించే వరకు పోరాటం చేస్తామన్నారు. పరీక్షల రద్దుతో నష్టపోయిన నిరుద్యోగులందరికి రూ.లక్ష పరిహారం ఇచ్చే వరకు నిరుద్యోగుల పక్షాన పోరాడం అన్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రాలలో నిరుద్యోగ మార్చ్ అనంతరం వచ్చే నెలలో హైదరాబాద్‌లో మిలియన్ మార్చ్ నిర్వహించి ప్రభుత్వానికి కళ్లు తెరిపిస్తామన్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని నిరుద్యోగులందరికి మద్దతుగా ఉంటామన్నారు. రాష్ట్రంలోని బిజెపి అధికారంలోకి రాగానేఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభిస్తాం అన్నారు. యుపిఎస్‌సి తరహాలో వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి ప్రతియేటా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని, లీకేజీ ఆస్కారం లేకుండా పకడ్బందీగా పోటీ పరీక్షలను నిర్వహిస్తామన్నారు.

# 'జవాన్'తో సందడి చేయనున్న షారూఖ్



ఈ ఏడాది జనవరిలో పఠాన్‌తో బాక్సాఫీసు వద్ద సెన్సేషనల్ రికార్డులు క్రియేట్ చేశారు బాలీవుడ్ బాద్‌షా షారూఖ్‌ఖాన్.. ఇపుడు మరోసారి జవాన్‌గా ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమయ్యారు. మాస్ అండ్ కమర్షియల్ సినిమాలను తెరకెక్కించటంలో తనదైన ప్రత్యేకతను చాటుకున్న దర్శకుడు అట్లీ దర్శకత్వంలో జవాన్ చిత్రం రూపొందు తోంది.. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై గౌరీ ఖాన్ ఈచిత్రానిన భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. సెప్టెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో సినిమాను విడుదల చేయనున్నట్టు నిర్మాతలు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ఓమాస్క్ ధరించిన హీరో పదునైన ఈటెను పట్టుకుని ఎగురుతున్నాడు. పోస్టర్‌ను గమనిస్తే మరోసారి షారూఖ్ మాస్ అండ్ ఇన్‌టెన్స్ క్యారెక్టర్‌తో ఆకట్టుకోనున్నారని స్పష్టమవుతోంది..షారూఖ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈచిత్రంలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కీలకపాత్రలో నటిస్తున్నారు. లేడీ సూపర్‌స్టార్ నయనతార, ఈచిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది.. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పోస్టర్, టైటిల్, అనౌన్స్‌మెంట్ వీడియో సినిమాపై అంచనాలను పెంచేసింది.. మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# మ్యూజిక్ యూనివర్సిటీ వస్తే 200 మంది ఇళయరాజాలను తయారు చేస్తా: ఇళయరాజా...

శర్మన్ జోషి, శ్రియా శరణ్ సుహాసిని మూలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం మ్యూజిక్ స్కూల్.. మ్యాస్ట్రో ఇళయరాజా సంగీత సారథ్యం వహిస్తున్న మల్టీ లింగ్వువల్‌మ్యూజికల్ మూవీ మే 12న విడుదలకానుంది..తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. తెలంగాణ మంత్రి కెటిఆర్, ఇళయరాజా చేతులమీదుగా మ్యూజిక్‌స్కూల్ జ్యూక్ బాక్స్‌ను విడుదల చేశారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడారు.. ఇళయరాజాగారితో కలిసి ఈ వేదికపై ఇలా ఉండటానికి అరుదైన గౌరవంతా భావిస్తానని అన్నారు. ఆయనకు పెద్ద ఫ్యాన్‌ని అని అన్నారు. ఎంటైర్‌టీంకు అభినందనలు అని తెలిపారు. ట్రైలర్‌ను చూస్తుంటే చక్కగా తెరకెక్కించారని తెలుస్తోందన్నారు. పాపారావుగారు, నాకు 16-17ఏళ్లుగా తెలుసు




అన్నారు. తెలం గాణ ఉద్యమంలో మా వెనుక ఉండి బాగా సపోర్ట్‌చేశారన్నారు.. తెలంగాణ ఏర్పడ్డాక ఐదేళ్లపాటు సలహాదారుగాపనిచేశారని అన్నారు. ఈసినిమాకు మ్యూజిక్ స్కూల్ అని పేరు పెట్టారు కానీ, మ్యూజిక్ యూనివర్సిటీ లాంటి ఇళయరాజాగారి పక్క నిలబడే అవకాశం ఇపుడు కల్గిందన్నారు. ఈచిత్రం మంచిసక్సెస్‌కావాలనికోరుకుంటున్నానని అన్నారు. అలాగే తెలంగాణలో ఇళయరాజాగారుఏ మంచి మ్యూజిక్ యూనివర్సిటీని లీడ్ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నానని అన్నారు. ఆయన అంగీకరిస్తే అది మాకెంతో గర్వకారణమని అన్నారు.గౌరవంగా భావిస్తానని అన్నారు.. మే 12న రిలీజ్ అవు తున్న ఈచిత్రాన్నిచూసి పెద్ద సక్సెస్ చేస్తారని భావిస్తున్నానని అన్నారు. పాపారావుగారు మరెన్నో మంచిసినిమాలు చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇళయరాజా మాట్లాడుతూ, కెటిఆర్‌గారే స్వయంగా కోరితే కాదంటానా అన్నారు.. కచ్చితంగా చేస్తామనే చెబుతా మని అన్నారు. మ్యూజిక్ నేర్చుకుంటే వయొలిన్స్ ఉండదు అన్నారు. మోసం ఉండదన్నారు.ప్రజల మధ్య స్నేహం పెరుగు తుందన్నారు. ఫ్యామిలీతో మంచి అనుబంధం ఏర్పడుతుందన్నారు. మంత్రి కెటిఆర్ గారు చెప్పినట్టు ఇక్కడ మ్యూజిక్ యూనివర్సిటీ వస్తే. నేను ఒకటి రెండు కాదు.. 200 మంది ఇళయరాజాలను మీనుంచి తయారుచేస్తానని అన్నారు. మనదేశం నుంచి విదేశాలకు వెళ్లిగొప్పగా సంగీతాన్ని ప్రదర్శిం చాలని, నేనుచేసి చూపిస్తానని అన్నారు. మన దేశంలో ఎంతో శక్తివంతమైన ప్రజలున్నారని తెలిపారు. నేను దాని రుజువుచేస్తానని అన్నారు. కెటిఆర్‌గారి రిక్వెస్ట్‌నునేడు యాక్సెప్ట్ చేస్తున్నానని అన్నారు. చిత్ర దర్శకుడు పాపారావు బియ్యాలమాట్లాడుతూ, ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో షాన్, శ్రియాశరణ్, నిర్మాత దిల్‌రాజు, సునీల్ నారంగ్, అభిషేక్ నామా, ఆదిత్య గుప్తా, జయేష్ రంజన్ పాల్గొన్నారు.

# యూనిక్ కాన్సెప్ట్‌తో 'ఊరు పేరు భైరవకోన'

ప్రామిసింగ్ యంగ్ హీరో సందీప్ కిషన్, టాలెంటెడ్ దర్శకుడు విఐ ఆనంద్ ఫాంటసీ అండ్ అడ్వెంచరస్ యాక్షన్ మూవీ ఊరు పేరు భైరవకోన.. విడుదలకు సిద్ధమైంది..హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత . తాజా ఆదివారం టీజర్‌ను విడుదల చేశారు. శ్రీకృష్ణదేవరాయలు కాలంలో ఉన్న గరుడ పురాణంలోని నాలుగుపేజీలు కన్పించకుండా పోయాయని వివరించే పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమవుతుంది.. భైరవకోన అని పిలవబడే



ఈ ఫాంటసీ ప్రపంచంలోకి రావటమే తప్పితే.. బయటికి పోవటం ఉండదు.. హీరో సమాధానలు వెతకటానికి అక్కడకు చేరుకుంటాడు.. కథ కొత్తగా, కథనం ఎంగేజింగ్‌గా ఉంది.. ఫాంటసీ సబ్జెక్టులను అందించటంలో దిట్టఅయిన విఐ ఆనంద్‌భైరవకోనని అద్భుతంగా తీర్చిదిద్దారు. సందీప్ కిషన్ యాక్షన్ అవతార్‌లో కన్పించారు. రాజ్‌తోట అందించిన సినిమాటోగ్రఫీ ఆకట్టుకుంది.. శేఖర్‌చంద్ర బ్యాగ్రౌండ్ స్కోర్ విజువల్స్‌ను ఎలివేట్ చేసింది.. టీజర్ సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పింది.. వర్షా బొల్లమ్మ, కావ్య థాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈసందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడారు.. బర్త్‌డే రోజున టీజర్ విడుదల కావటం ఆనందంగా ఉందన్నారు.తొలిసారి చండీయాగం చేసి టీజర్ విడుదల చేయటం చాలా పాజిటివ్‌గా ఉందన్నారు. రాజేష్ దండాతో సినిమా చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాకు అన్నిటికన్నా బాగా కుదిరిన విషయం.. అనిల్‌గారని, నాకు ఎపుడూ తోడుండేది అనిల్ అన్నారు. ఆయన నుంచి చాలా విషయాలునేర్చుకున్నానని తెలిపారు. అనిల్‌గారు లేకుంటే ఈసినిమా ఇక్కడి దాకా వచ్చేది కాదన్నారు. టీజర్ అందరికీ నచ్చటం ఆనందంగా ఉందన్నారు. విఐ ఆనంద్ మాట్లాడుతూ, టైగర్‌సినిమా తనకు మంచి గుర్తింపు నిచ్చిందన్నారు. సందీప్ నమ్మకం వలనే ఈసినిమా సాధ్యమైందన్నారు. సందీప్ పుట్టినరోజున ఈ చిత్రం టీజర్‌విడుదల కావటం అనందంగా ఉందన్నారు. యూనిక్ కాన్సెప్ట్‌తో ఉంటుందని అదే సమయంలో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందన్నారు. సూపర్ నాచురల్ ఫాంటసీ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. నిర్మాత రాజేష్‌గారు ఎక్కడా రాజీపడకుండా పూర్తి సహకారంఅందించారని తెలిపారు. అనిల్ సుంకర, కావ్య థాపర్, నిర్మాత రాజేష్ దండా తదితరులుమాట్లాడారు.



# నెటిజన్లు ఫిదా!

రుహాని శర్మ.. 'చిలసౌ' మూవీతో తెలుగులోఎంట్రీ ఇచ్చింది.. ఈసినిమాలో ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇందులోనటించినందుకు గానూ ఉత్తమ డెబ్యూ నటిగా సైమా అవార్డును సొంతం చేసుకుంది..ఆపై హిట్‌మూవీతో అలరించింది.. ఇదిలా ఉండగా సోషల్‌మీడియాలోఆమె అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంటోంది.. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోలకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు.. గ్లామరస్ పిక్స్‌తో కుర్రాళ్లను ఆకట్టుకుంటోంది.. బ్లాక్ డ్రెస్‌లో ఉన్నఫొటోలను షేర్ చేసింది.. ఈడ్రెస్‌లో ఈ భామ మరింత హాట్‌గాకన్పిస్తోందనేకామెంట్లు వస్తున్నాయి.. ఈ ఫొటోకు ఇప్పటిదాకా 70వేలకు పైగా లైకులు పచ్చిపడ్డాయి.. అంతేకాదు కామెంట్లు కూడ వచ్చిపడుతున్నాయి.. లుక్స్‌తో కిల్ చేస్తోంది.. అంటూ కామెంట్ల వర్షం కురుస్తోందిపుడు.. కాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 1.2 మిలియన్లమంది ఫాలోవర్స్ ఉన్నారు.

# సూపర్‌స్టార్ మూవీలో సీనియర్ భామ



టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజాగా త్రివిక్రమ్ దర్శకతంలో ఓ సినిమా చేస్తున్నా రు. ఈసినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త విన్పిస్తోంది.. ఈసినిమాలో బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ కాజోల్ కీలకపాత్రలో నటిస్తోం దనే ప్రచారం వచ్చింది.. మరి ఆమె ఓ పాత్రలో కన్పిస్తుందో తెలియాలంటే కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే మరి. కాగా త్రివిక్రమ్ తన ప్రతి సినిమాలో సీనియర్ హీరోయిన్స్‌ను అత్త, తల్లి పాత్రలు చేస్తుంటారు..మరి ఇందులోకాజోల్ కు ఏ పాత్ర ఇస్తారో అని అభిమానుల్లో చర్చ సాగు తోంది.. కాగా ఈచిత్రంలోని ఓయాక్షన్ సీన్ కోసం సారథి స్టూడియోస్‌లో ఓభారీ సెట్ వేస్తు న్నారు.. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమాను తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడ ఒకేసారి రిలీజ్ చేసేందుకు యూనిట్ ప్లాన్‌చేస్తోంది.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ భారీఎత్తు ఈసినిమాను నిర్మిస్తోంది.. ఈసినిమా మహేష్ కెరీర్‌లో28వ చిత్రంగా రాబోతోంది. ఈచిత్రంలో పూజాహెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారనే విషయం తెలిసిందే.

# బోయపాటి, రామ్ చిత్రం డబ్బింగ్ ప్రారంభం



బ్లాక్ బస్టర్‌మేకర్ బోయపాట శ్రీను,ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీచిత్రం బోయపాటిరాపో.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. టాలీవుడ్ క్రేజీ ప్రాజెక్టుల్లో ఒకటిగా రూపొందుతున్న ఈచిత్రంలో అన్ని కమర్షియల్ ఎలిమెం ట్స్‌తోపాటు యాక్షన్, మాస్ ఎక్కువగా ఉండబోతున్నాయి... పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి భారీ బడ్జెట్‌తో అత్యంత నిర్మాణ విలువలతో ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన డబ్బింగ్ పనులు ప్రారంభమయ్యాయి.. ఈ మేరకు డబి ్బంగ్ స్టూడియో నుంచి దర్శకుడు బోయపాటి ఫొటోని మేకర్స్ రిలీజ్ చేశారు.. ఇటీవల విడుదల చేసిన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌కు మంచి స ్పందన వచ్చింది. మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో రామ్‌కు జోడీగా నటిస్తోంది. ఇందులో ప్రముఖ పాత్రల్లో కొంతమంది ప్రముఖ నటులు నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యా: నందిని రెడ్డి



సంతోష్ శోభన్ తదుపరి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అన్నీ మంచి శకునములే' లో కన్పించనున్నారు. నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ఫ్యామిలీ డ్రామాలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటించింది.. కాగా యూనిట్ కొన్ని వీడియోలను రిలీజ్ చేసింది.. ఇపుడు దర్శకురాలి వంతు వచ్చింది..అందమైన ఇంటిలో ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపటం కోసం నగరానికి దూరంగా ఉంటున్నట్టు నందిని రెడ్డి పేర్కొన్నారు. సినిమా అనేది తన జీవితంలో ఒక భాగం మాత్రమేనని తెలిపారు.. నందిని రెడ్డి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినపుడు కేవలం కొద్దిమంది లేడీ టెక్నీషియన్లు మాత్రమే ఉండేవారని పేర్కొంది.. తాను ఒంటరి తల్లి వద్ద పెరిగానని ఆమె పేర్కొంది.. దివంగత తండ్రి తన మొదటి సినిమా చూడలేకపోయినందుకు చాలా నిరాశకు లోనైనట్టు తెలిపింది.. సక్సెస్ అంటే నాకు నచ్చినకథలు, మా మార్గంలో చెప్పుకునే స్వేచ్ఛ అని పేర్కొన్నారామె..అన్నీ మంచి శకునములే చిత్రం తనకు ఎంతో ప్రత్యేకమని,ఎందుకంటే తన ఎమోషన్స్ ఎక్కువ భాగం ఉన్నాయని పేర్కొన్నారు. ఈచిత్రం ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యానని పేర్కొంది. ఈచిత్రం ఈనెల 18న విడుదలకానుంది.

# 'అఖండ-2' తాజా సమాచారం



యాక్షన్ చిత్రాల సంచలన దర్శకుడు బోయపాటి శ్రీను నటసింహ నందమూరి బాలకృష్ణతో 'అఖండ' సినిమా చేసి హిట్ అందుకున్నారు. అఖండలో శివుడ్ని, శివభక్తితోపాటు బాలయ్య తన నటవిశ్వరూపాన్ని మరోసారి అఖండ సినిమాతో నిరూపించారు. ఈసినిమా సీక్వెల్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే కొన్ని నెలల క్రితం అఖండ2 కచ్చితంగా ఉంటుందని బాలయ్య ప్రకటించారు కూడ. ఈనేపథ్యంలో ఈసినిమా షూటింగ్ పై ఓ రూమర్ నడుస్తోంది.. అక్టోబర్ నుంచి ఈసినిమాపూజా కార్యక్రమాలు జరుపుకుని షూటింగ్‌కు వెళ్తుందనే టాక్ విన్పిస్తోంది. కాగా జూన్10న బాలయ్య పుట్టినరోజు సందర్భంగా అఖండ 2 అధికారికంగా ప్రకటించనున్నారని టాక్ విన్పిస్తోంది.. ఈచిత్రంలో బాలయ్య ద్విపాత్రాభినయం చేయనున్నారని అంటున్నారు. బాలయ్య బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్టుగా ఈచిత్రానికి సరికొత్త స్టోరీని బోయపాటి ప్లాన్ చేశారని తెలిసింది..

# శ్రీమతిపై ఆసక్తికర ఫన్నీపోస్ట్



కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటించిన కేజీఎఫ్ చిత్రాలతో పాన్‌ఇండియా వైడ్‌గా ఆయన ఎలాంటి క్రేజ్‌ను సొంతం చేసుకున్నారో తెలిసిందే.. మరి ఇప్పటికీ అదే గెటప్‌లో ఉన్న యష్ తన తదుపరి చిత్రం చేయటానికి రెడీ అవుతున్నారు. ఇక ఈ అవైటెడ్ ప్రాజెక్టు స్టార్ట్ కావటానికి టైం తీసుకోనుండగా, ఈ గ్యాప్‌ను తన ఫ్యామిలీతో హ్యాపీగా గడుపుతున్నారాయన.. తాజాగా తన భార్యపై ఓ ఆసక్తికరమైన ఫన్నీ పోస్ట్‌ను షేర్ చేశారు. దీంతో ఫాలోవర్స్‌కు హ్యాపీ మూమెంట్ అందించారు. మరో ఓ రోడ్‌పై నడుస్తూ నా భార్య నాతో నడిచేటపుడు అనుకునేది ఒకటి..కానీ అయ్యేది ఒకటి అంటూ రెండు ఫొటోలు పెట్టారు.. కానీ రియాలిటీ ఏంటంటే ఇద్దరం కలిసి తమ పిల్లలు ఒకొకరిని మోస్తూ నడుస్తామని ఇంకో పిక్‌తో షేర్ చేసి ఈ ఫన్నీ మూమెంట్‌ని తాను షేర్ చేశారు.. దీంతో ఈఫొటోలు అభిమానుల్లో వైరల్‌గా మారాయి.

# డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ

స్టార్ భామ సమంత రూత్‌ప్రభు ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం శాకుంతలం.. ఈచిత్రానికి గుణశేఖర్ దర్శకత్వం వహించిన సంగతి విదితమే. .ఈచిత్రం థియేటర్లలో విడుదలైంది.. తాజా సమాచారం ప్రకారం శాకుంతలం అమెజాన్ ప్రైమ్ వీడియోలో మే 12నుంచి ప్రసారం కానుందని తెలిసింది.. ప్రైమ్ వీడియో నుంచి అధికారిక ప్రకటన ఇంకా విడుదల కాలేదు. శాకుంతలం చిత్రంలో అల్లు అర్జున్‌కుమార్తె అల్లు అర్హఅర్జున్ తొలిసారిగా వెండితెరపై ఎంట్రీ ఇచ్చింది. . ఈచిత్రంలో మోహన్‌బాబు, ప్రకాష్‌రాజ్, ఆదితి బాలన్, గౌతమి, అనన్య నాగళ్ల, అల్లు అర్హా, కబీర్ దుహన్ సింగ్ ముఖ్యపాత్రల్లో నటించారు..మణిశర్మ సంగీతం అందించారు.



# లియో సెట్స్‌లో మలయాళ నటి జాయిన్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్, సక్సెస్‌ఫుల్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్‌ప్యాక్డ్ చిత్రం లియో.. ఈ బిగ్గీలో త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈచిత్రం కొత్త షెడ్యూల్ చెన్నైలోజరుగుతోంది.. మలయాళ నటి శాంతి మాయాదేవి ఆదివారం



చెన్నైలో లియో సెట్స్‌లో జాయిన్ అయినట్టు సమాచారం.. లోకేష్ కనగరాజ్‌తో దిగిన సెల్ఫీని కూడ ఆమె షేర్ చేసింది.. ప్రియా ఆనంద్ , సంజయ్ దత్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, మిస్కిన్, అర్జున్, మాథ్యూ థామస్, మన్సూర్ ఆలీ ఖాన్, తదితరులు నటిస్తున్నారు.. సెవెన్ స్క్రీన్ స్టూడియోస పతాకంపై నిర్మిస్తున్న ఈచిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. లియో చిత్రం ఈ ఏడాది అక్టోబర్ 19న ప్రేక్షకుల ముందుకు రావటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# వేడిలో ధరించాల్సిన దుస్తులు..




వేడిలో బయటికి వెళ్లాల్సి ఉంటుంది. ధరించాల్సిన దుస్తులను అప్పటికప్పుడు ఎంపిక చేసుకోవాలంటే సమయం సరిపోకపోవచ్చు. దీనికి పరిష్కారం వార్డ్‌రోబ్‌ను వేసవికి తగ్గట్లుగా సర్దుకోవడమే అంటున్నారు నిపుణులు.

**లేత వర్ణాలు..** ఈ ఎండల్లో తెలుపు లేదా లేతవర్ణాల దుస్తులను ఎంచుకుంటే మంచిది. సిల్కు దుస్తులను ఈ సీజన్ పూర్తయ్యేవరకు పై అరల్లో సర్దుకోవాలి. వార్డ్‌రోబ్‌లో మెత్తని కాటన్ దుస్తులను చేతికందేలా కింది అరలో సర్దుకుంటే అత్యవసరంలో తీసుకోవడానికి వీలుగా ఉంటుంది. దళసరిగా లేకుండా తేలికగా ఉండేలా పొడవు లేదా పొట్టిగా ఉండే మాక్సీలు సౌకర్యంగా అనిపిస్తాయి. మెడచుట్టూ లేస్ లేదా ఎంబ్రాయిడరీ ఉన్న లే గులాబీ, నీలం ఆకుపచ్చ, ఊదా వర్ణాల్లో స్లిప్ డ్రెసెస్ వార్డ్‌రోబ్‌లో ఉండాలి. ఈ ఎంపిక సాదాగా అనిపిస్తూనే హుందాతనాన్ని తెచ్చిపెడతాయి. చేతులకు, కింది అంచులకు రఫెల్స్ ఉండే గౌన్ల ఎంపిక సమ్మర్ స్పెషల్ అవుతుంది.

**పూల డిజైన్లు..** వేసవిలో పూల డిజైన్లు మరింత ప్రత్యేకంగా ఉంటాయి. పగటిపూట, సాయంత్రం పార్టీ, డిన్నర్‌కు లేదా పిక్‌నిక్ అవుట్‌ఫిట్స్‌గా లేత, ముదురు వర్ణాల పూలడిజైన్ల వస్త్రశ్రేణి సందర్భానికి తగినట్లుగా నప్పుతుంది. తేలికైన సిల్కుపై చిన్నచిన్న లేత, ముదురు వర్ణాల్లో పూల సెల్ఫ్ డిజైన్లతోపాటు కాటన్ ఆర్గంజాపై లేలేత వర్ణాల ఫ్యాబ్రిక్ పెయింటింగ్ వేసిన గౌన్లు లేదా చుడీదార్ ఈ కాలానికి నప్పుతాయి. వీటిని వార్డ్‌రోబ్‌లో ప్రత్యేకంగా హ్యాంగర్స్‌కు విడివిడిగా సర్దుకుంటే అప్పటికప్పుడు సిద్ధం అవడానికి సౌకర్యంగా ఉంటుంది.

**క్లాసిక్‌గా..** పార్టీలు లేదా స్నేహితులను కలవడానికి వెళ్లేటప్పుడు నలుపు మినీ డ్రస్ చూడటానికి క్లాసిక్‌గా కనిపిస్తుంది. స్ట్రైప్స్‌తో బాడీ స్క్వేర్ నెక్‌తో ఉన్నదాన్ని ఎంపిక చేసుకుంటే మిమ్మల్ని అందరిలో ప్రత్యేకంగా నిలుపుతుంది. వార్డ్‌రోబ్‌లో ఈ క్లాసిక్ డ్రస్‌కు చోటివ్వడం తప్పనిసరి. మ్యాచింగ్ చెప్పులు, పొడవైన హ్యాండ్‌బ్యాగు ఈ తరహా వస్త్రశ్రేణికి అదనపు అందాన్నిస్తాయి. మృదువైన కాటన్ లోదుస్తులు, తేలికైన దుపట్టాలు, షాల్స్ ఎంపికతో వేసవిని ఉల్లాసంగా గడపొచ్చు. కాటన్ బూట్లు, కూలింగ్ గ్లాసెస్ తప్పనిసరి. ❑

# వెనుదిరగని తత్వమే విజేతగా..



**ఉన్నచోటే ఉండిపోవాలనుకునే తత్వం కాదామెది. స్వతంత్రంగా ఎదగాలనుకున్నారు. అవాంతరాలూ, అడ్డంకులూ ఎన్ని ఎదురైనా.. ముందుకే సాగారు. అవసరాన్ని బట్టి.. వ్యాపారవేత్త, లాయరు, డ్రైవరుగా మారిపోయారు. పరిస్థితి ఏదైనా వెనుదిరగని ఆ తత్వమే ఆమెను విజేతగా నిలబెట్టింది. తనే సుధార్చన.. ఆ ప్రయాణం ఆమె మాట్లోనే...**

జీవితంలో నాకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలన్న ఆశ, అనుకున్న పని పూర్తి చేయడానికి ఎంతటి కష్టానికైనా వెనుకాడని తత్వమే నన్ను వ్యాపారవేత్తగా నిలబెట్టాయి. మాది విజయనగరం జిల్లా, కాత్తపాలెం. డిగ్రీ పూర్తవగానే పెళ్లయ్యింది. మావారు కోటి. మాకిద్దరు పిల్లలు. ఇంజినీరింగ్ చేస్తున్నారు. జీవితం హాయిగా సాగిపోతున్నా.. ఏదో అసంతృప్తి స్వయం కృషితో ఎదిగినవారికే జీవితం విలువ తెలుస్తుందని నాన్న ఎప్పుడూ చెబుతుండేవారు. అదే నాకు సొంతంగా ఏదైనా చేయాలన్న కోరికను కలిగించింది. ఎన్నో మార్గాలు అన్వేషించా. దుస్తుల వ్యాపారం ఆకర్షించడంట ఇంట్లోనే కుటుంబ సభ్యులు ఇచ్చిన రూ.50 వేల పెట్టుబడితో వ్యాపారం మొదలు పెట్టా. తక్కువ వ్యవధిలోనే గుర్తింపూ వచ్చినా.. ఎక్కడో, ఎవరో తయారు చేసిన వాటిని అమ్మడంలో నా ప్రత్యేకత ఏముంది అనిపించి ఆలోచనలో పడ్డా.

**రెండో అడుగు...** ప్లాస్టిక్ వస్తువుల నిషేధం జోరుగా సాగుతోంది. ప్రత్యామ్నాయాలపై దృష్టిపెడితే భవిష్యత్తు బాగుంటుందని పేపరు ప్లేట్లను తయారు చేద్దామనుకున్నా. శిక్షణనీ తీసుకున్నా.

సంస్థ ఏర్పాటుకి రెండెకరాల భూమిని కొని, రుణం తీసుకుని ఉత్పత్తి మొదలుపెట్టా. కొంతమంది మహిళలకు ఉపాధినీ కల్పించా. కానీ, దీంతో వీరందరికీ ఏడాదంతా పనులు చూపించడం అసాధ్యం. అందుకే మరో వ్యాపారాన్నీ చేయాలనుకున్నా. మా ప్రాంతం నుంచి ఏటా దేశవిదేశాలకు మామిడి కాయలూ, పండ్లూ ఎగుమతి అవుతాయి. వాటి ప్యాకింగ్‌కి అట్టపెట్టెలు ఢిల్లీ, విశాఖ వంటి చోట్లే దొరకడం గమనించా, స్థానికంగా తయారు చేసే గిరాకీతోపాటు రైతులకూ చార్జీలు కలిసొస్తాయని తయారీ ప్రారంభించా. చుట్టుపక్కల ప్రాంతాల రైతుల నుంచి పెద్ద ఎత్తున ఆర్డర్లు మొదలయ్యాయి. గత అప్పులన్నీ తీరడమే కాదు. ఆదాయమూ మొదలైంది. ప్రస్తుతం రూ.కోటి వరకూ వ్యాపారం చేస్తున్నా. తాజాగా ఎంఎస్ ఎంఈ యువ పారిశ్రామికవేత్త పురస్కారాన్ని అందుకోవడం మరచిపోలేని అనుభవం.



**కష్టాలు ఎదురైనా...** ఇప్పుడంతా సవ్యంగా సాగుతోంది కానీ.. పరిశ్రమ ప్రారంభంలో ఇబ్బందులెన్నో! రూ.50 లక్షలతో మెషినరీ బుక్ చేస్తే.. సంస్థ సకాలంలో యంత్రాలనే ఇవ్వకపోగా ఏకంగా చేతులెత్తేసింది. దీంతో కోర్టును ఆశ్రయించాను. కొన్నాళ్లయ్యాక కేసు గెలవలేమంటూ నా తరపు న్యాయవాది వెనకడుగు వేశారు. నావైపు న్యాయం ఉంది. కచ్చితంగా గెలవగలననే ధైర్యం నాది. అందుకే నా కేసు నేనే వాదించుకుంటానని జడ్జి అనుమతి తీసుకున్నా. సాక్ష్యాధారాలను చూపించి కేసు గెలిచా. నా యంత్రాలు నేను దర్కించుకున్నా. అంతటితో అయిపోలేదు. తీరా వాటిని బిగించాక నిపుణులు శిక్షణ తీసుకొని నేను మొదటి కార్మికురాలినయ్యా. తర్వాత ఇంకొందరికి నైపుణ్యాలు నేర్పి పని మొదలుపెట్టా. కాస్త గాడిలో పడ్డామనుకోగానే కరోనా! ఎక్కడి పనులక్కడే ఆగిపోయాయి. అయినా నిబ్బరం కోల్పోలేదు.

దీన్నుంచీ గట్టెక్కడానికి కలెక్టర్ అనుమతితో తయారీ కొనసాగించా. కానీ సరకుని గమ్యస్థానానికి చేర్చేందుకు డ్రైవర్లు దొరకలేదు. ఈ సారి డ్రైవర్ లవతారం ఎత్తా, ఐషర్, బొలేరో వాహనాలను నడుపుతూ పండ్ల పెట్టెలను గమ్యస్థానానికి చేర్చాను. ఎలాగైతేనేం నేననుకున్న మార్గం మొండిగా సాగుతూ మరో 20 మంది మహిళలకు కల్పిస్తుండటం గర్వంగా అనిపిస్తుంఇ. కష్టాలెదురయ్యాయని ప్రయాణం ఆపొద్దు. మరింత పట్టుదలతో సాగితే విజయం సాధ్యమే. అందుకు నేనే ఉదాహరణ. ❑

## చెలి చిట్కా



గోడలపై పెన్సిల్, పెన్ను మరకలు పోవాలంటే శుభ్రమైన వస్త్రాన్ని పాలలో ముంచి తుడిస్తే సరి. ❑

# 40ల్లో పొదుపు చేయండిలా..



**యుక్త వయసులో పెళ్లి, పిల్లలు, ఇంటి బాధ్యతల కారణంగా ఉద్యోగాన్ని పక్కన పెట్టేస్తాం. ఇక పొదుపు ఎక్కడ వీలవుతుంది. కానీ మనకంటూ ప్రత్యేకంగా పొదుపు చాలా ముఖ్యం. 40ల్లోకి వచ్చాక పొదుపు చేయాలనుకున్నా మంచి ఆలోచనే. దానికి కొన్ని పద్ధతులు పాటించమంటున్నారు నిపుణులు.**

- ఇప్పుడు పెట్టుబడి పెట్టేందుకు చాలానే అవకాశాలున్నాయి. మార్కెట్ గురించి తెలియసజేసే వీడియోలు చూడండి. అనుభవజ్ఞుల సలహా తీసుకోండి. వాటి గురించి పూర్తి అవగాహన వచ్చాక కొద్ది మొత్తంలో మార్కెట్లో పెట్టుబడిగా పెట్టండి.
- అత్యవసరానికి కొంత డబ్బును తీసి ప్రతి నెలా పక్కన పెట్టుకోండి. ఇది తప్పనిసరిగా చేయాల్సిన పొదుపు. ఎందుకంటే అత్యవసరంగా ఏమైనా అవసరమైతే అప్పటికప్పుడు అప్పు చేయాల్సి వస్తుంది. అలా కాకుండా అందుబాటులో నగదు ఉంటే ఇబ్బంది ఉండదు.
- ఇంతకు ముందు తీసుకున్న రుణాలు, క్రెడిట్‌కార్డు, లోన్‌లు తేర్చేయాలి. లేకపోతే మీరు పొదుపు మీద దృష్టి పెట్టలేదు. ఈ వయసులో పొదుపు చేయాలే కానీ అప్పులు కాదని గుర్తుంచుకోండి.
- జీవిత బీమా తప్పనిసరిగా తీసుకోండి. కుటుంబీకులకు ఆసరాగా ఉంటుంది. అనవసరపు ఖర్చులను దాటవేయండి. అత్యవసరం అనుకున్న వాటికి మాత్రమే ఖర్చు చేయండి. వీకెండ్ ఏమైనా ప్లానింగ్ చేయాల్సి వస్తే నెల ప్రారంభంలోనే దీని గురించి ప్రణాళిక వేసుకుంటే సరి. ❑

# గుమ్మడికాయ పులుసు



**కావలసినవి :** గుమ్మడికాయ ముక్కలు – ఒకటిన్నర కప్పు, పచ్చిమిర్చి– ఒకటి, ఉల్లిపాయలు–రెండు, కరివేపాకు–కొద్దిగా, ఆవాలు–అరటీస్పూన్, జీలకర్ర–అర టీస్పూన్, మెంతులు–చిటికెడు, చింతపండు–రెండు టేబుల్‌స్పూన్లు, కారం– ఒక టీస్పూన్, ధనియాలపొడి – ఒక టీస్పూన్, బెల్లం–రెండు టేబుల్‌స్పూన్లు, ఉప్పు – రుచికి తగినంత, కొత్తిమీర– ఒక కట్ట, నూనె – సరిపడా.

**తయారీ విధానం :** చింతపండును నీటిలో శుభ్రంగా కడిగి పులుసు సిద్ధం చేసి పెట్టుకోవాలి. ఒకపాన్‌లో నూనె వేసి కాస్త వేడి అయ్యాక ఆవాలు, జీలకర్ర, మెంతులు వేసి వేగించాలి. కరివేపాకు, పచ్చిమిర్చి వేసి మరికాసేపు వేగనివ్వాలి. ఇప్పుడు ఉల్లిపాయలు వేసి కాస్త ఉప్పు చల్లాలి. ఉల్లిపాయలు వేగిన తరువాత గుమ్మడికాయ ముక్కలు వేసి వేగించాలి. పసుపు, కారం వేసి మరో రెండు నిమిషాలపాటు వేగనివ్వాలి. ఇప్పుడు బెల్లం, చింతపండు రసం పోసి కలియబెట్టాలి. చిన్న మంటపై మరగనివ్వాలి. పులుసు మరుగుతున్న సమయంలో ధనియాల పొడి వేయాలి. రుచి చూసి తగినంత ఉప్పువేసుకోవాలి. చివరగా కొత్తిమీర చల్లి దింపుకొంటే ఘుమఘుమలాడే గుమ్మడికాయ పులుసు రెడీ. ❑

# పూల కోసం బ్యాగులు






టీపాయి, భోజనబల్లపై పెట్టిన ఈ బ్యాగులను చూస్తే అప్పుడే మార్కెట్ నుంచి పూలను కొనొక్కొచ్చి అక్కడ పెట్టినట్లు అనిపిస్తుంది కదూ. ఇవన్నీ సంచుల్లా కనిపించే అందమైన పూలకూజాలు. రంగురంగుల గులాబీలు, చామంతులు, వర్ణబరితమైన తులిప్‌లు, జర్బెరాలతో నిండుగా కనిపిస్తూ ఎక్కడుంచినా చాలు. ఆ చోటంతా అందం పరుచుకుంటుంది. అలాగే చేప పిల్లలు కదలాడుతూ.. నిజమైన అక్వేరియంలా ఉన్న పరాదర్శకమైన బ్యాగులు కూడా ఫవర్‌వాజ్‌లే. ఇటికి కొత్తదనాన్నిస్తున్న ఈ బ్యాగులన్నీ భలేగున్నాయి కదూ.








# వేసవిలో తాటి ముంజల మేలు


**వేసవిలో దొరికే ముఖ్యమైన పండ్లలో తాటి ముంజలు కూడా ఒకటి. ఇవి చూడటానికి జెల్లీలా, పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా ఉంటాయి. తియ్యగా నోట్ల వేసుకుంటే కరిగిపోయేలా ఉండే వీటి లోపలి భాగంలో నీరు ఉంటుంది. అలాగే వీటిని కన్నడలో 'తాటి నుంగు' అని తమిళంలో 'నుంగు' నా అంటారు. ఈ పండు శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని ఐస్ యాపిల్ అని కూడా అంటారు ఎండాకాలం ప్రారభం కాగా తాటి ముంజలు మార్కెట్లో మనకు దర్శనమిస్తాయి. మరి శరీరాన్ని చల్లబరిచే ఈ తాటి ముంజుల్లో ఉండేపోషకాలు. ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి. అవేంటో తెలుసుకుదాం..**

**చలువ కోసం ...** ఈ పండు క్యాలరీలు తక్కువ మొత్తంలో, శరీరానికి కావాల్సిన శక్తి ఎక్కువ మొత్తంలో ఉంటాయి. కాబట్టి వేసవిలో చలువ కోసం తాటి ముంజల్ని తినడం చాలా అవసరం. కొంతమందికి ఎండాకాలంలో వేడికి ముఖంపై చిన్న చిన్న మొటిమల్లా వస్తూంటాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే కూడా తాటి ముంజల్ని తినాల్సిందే.

**డీహైడ్రేషన్ నుంచి ఉపశమనం...** ఎండాకాలంలో ఎన్ని నీళ్లుతాగినా అది చెమట రూపంలో బయటికి వెళ్లిపోయి డీహైడ్రేట్ అయిపోవడం సర్వసాధారణం. కాబట్టి ముంజల్లో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల వీటిని తింటే ఈ సమస్య నుంచి మనల్ని కాపాడుకోవచ్చు. వేసవిలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, చక్కెరలను ఇవి బ్యాలన్స్ చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ బి, ఐరన్, క్యాల్షియం శరీరానికి చాలా అవసరం. ఈ పండ్లు ఆకారంలో లీచీ పండును పోలి ఉంటాయి. రుచి లేత కొబ్బరిలా ఉంటుంది.

**గర్భిణులకూ మంచిదే...** ప్రెగ్నెన్సీ సమయంలో కొంతమందికి ఏది తిన్నా జీర్ణం కాక పోవడం లాంటి సమస్య ఎదురవుతుంది. అలాంటి వారు ముంజల్ని తినాలి. ఫలి తంగా జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అంతేకాకుండా.. ఈ సమయంలో ఎదురయ్యే మలబద్ధకం, ఎసిడిటీ.. లాంటి ఆరోగ్య సమస్యల్ని కూడా దూరం చేస్తాయి ఈ పండ్లు.

**బరువునూ తగ్గిస్తాయి..** తాటి ముంజల్లో శరీరానికి కావాల్సిన ఎ,బిసి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం.. వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటి లో అధిక మొత్తంలో నీరు ఉండటం వల్ల శరీర బరువును తగ్గించడంలో ఇవి ఎంతగానో తోడ్పడతాయి. అలాగే చికెన్‌పాక్స్‌తో బాధపడే వారికి దురద నుంచి ఉపశమనం అందించి, శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.



**విషపదార్థాలు మాయం...** తాటి ముంజలు కాలేయ సంబంధ సమస్యల్ని కూడా తగ్గిస్తాయి. ఈ పండులో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విషపదార్థాలను తొలగిస్తుంది.

**క్యాన్సర్ల నుంచి...** తాటి ముంజలు.. వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేసే ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటి వాటిని నిర్మూలిస్తాయి. కాబట్టి ఈ పండుని ఎక్కువగా తినడం వల్ల క్యాన్సర్ల నుంచి కూడా దూరంగా ఉండొచ్చు. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచి.. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలన్స్ చేయడంలో కూడా ముంజులు కీలక పాత్ర పోషిస్తాయి.

**అలసట దూరం...** వేసవిలో అలా కాసేపు బయటికి వెళ్లొస్తేనే అలసిపోతాం కదా! అంతేకాదు.. విపరీతమైన చెమట కూడా పట్టేస్తుంది. ఫలితంగా శరీరం అధిక మొత్తంలో నీటిని కోల్పోతుంది. ఈ క్రమంలో శరీరం కోల్పోయిన నీటిని తిరిగి అందించి, అలసట నుంచి ఉపశమనం పొందడానికి ఒక సులువైన మార్గం.. తాటి ముంజల్ని తినడం.

**పొట్టు తీయకుండా తినాలి. ..**చాలా మంది ముంజలపైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయి. అనారోగ్యంతో బాధపడు తున్న వారికి అవి చాలా అవసరం. అలాగే ఈ పొట్టు వల్లే శరీరానికి ఎక్కువ చలువ చేస్తుంది. కాబట్టి తాటి ముంజల్ని పొట్టు తీయకుండా తింటేనే ఆరోగ్యానికి మంచిది. వేసవిలో మాత్రమే దొరికే తాటి ముంజల వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. ❑

# కైలాస పర్వతం

దేవదేవుడైన శంకరుడి మందిరం మణి విభూషితం గానూ, బంగారు మయంగానూ, స్ఫటిక నిర్మితం గానూ ఉన్న గోపురాలతో అలరారుతూ ఉంటుంది. అక్కడ పట్టు వస్త్రాలను కప్పి ఉన్న మణిమయ సింహాసనాలు ఉంటాయి. ఆ సింహాసనాలపైనే పరమేశ్వరుడు ఆసీనుడై ఉంటాడు. బ్రహ్మ, ఇంద్ర, ఉపేంద్రుల తో పూజలందుకుంటున్న భూతేంద్రులు, ప్రమథ గణాలు అక్కడ ఉంటాయి. భూతేంద్రులు, సిద్ధులు, ప్రమథులు, రుషులు, గంధర్వులు, బ్రహ్మాది దేవతలు మంగళ వాద్య రవళుల నడుమ నిత్యం పరమేశ్వరుడిని కొలుస్తూ ఉంటారు. అక్కడికి సమీపంలో యక్షేశ్వరుడైన కుబేరుడు నివసిస్తూ ఉంటాడు. కుబేర నగరంలో కోటి సంఖ్యలో యక్షులతోపాటు పుణ్యాత్ములు నివసిస్తుంటారు. కేబుర శిఖరం నుంచి మందాకినీ నది ప్రవహిస్తూ ఉంటుంది. ఆ నదిలోకి దిగేందుకు అనువుగా కావలసిన చోట్ల బంగారు మెట్లు నిర్మితమై ఉంటాయి. మందాకిని నదిలో సుగంధ భరిత పుష్పాలు వికసించి మనోహరంగా ఉంటాయి. యక్ష, గంధర్వ, అప్సర స్త్రీలు, దేవ, దానవ, కిన్నెరులు ఆ నదిలో ఆనందంగా సాన్న పానాలను చేస్తుంటారు. మందాకినీ నదికి ఉత్తరభాగంలోను, కనక నందానది కి తూర్పు భాగంలోనూ నందా నదికి నైరుతి దిక్కున ఉండే రుద్రపురిలో సాంబసదాశివుడు అమ్మవారితో హాయిగా విహరిస్తుంటాడు అని లింగ పురాణం ఇలా శివనివాస స్థానాన్ని పేర్కొంటోంది. ❑

ఆధ్యాత్మికం

# చిన్నప్పటి నుంచే వక్తలుగా..

**చిన్నారులకు చిన్న పుటి నుంచే ప్రసంగ నైపుణ్యాలను నేర్పించాలంటున్నారు నిపుణులు. అది వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని సూచిస్తున్నారు. ఎలా శిక్షణనివ్వాలో చెబుతున్నారిలా.**



**రాయడంలో...** మనసులోని ఆలోచనలు వ్యక్తీకరించడం చిన్నారులకు రావాలి. ఇందుకోసం ముందుగా తమ అభిప్రయాయాలను ఓ కాగితంపై వరుసగా రాయమని చెప్పాలి. ఇలా చేస్తే సరైన పదాలు వినియోగించడం అలవడుతుంది. చిన్న చిన్న పొరపాట్లున్నా విమర్శించకూడదు. ప్రశంసించి సరైన పదాలుంటే మరింత బాగుంటుందని చెప్పాలి. అలా కొత్త పదాలను నేర్పాలి. ఆ తర్వాత ఆ వ్యాసాన్ని చూస్తూ చూదవడం కాకుండా మాట్లాడుతున్నట్టు చెప్పేలా నేర్పాలి. అదే ప్రసంగం అని చెప్పాలి. ఇలా చేస్తుంటే వారి ఆలోచనలను ఇతరులెందుట స్పష్టంగా, సూటిగా చెప్పడానికి సంకోచించరు. ఇది వారికి మంచి వ్యాయామంలా మారుతుంది.

**పలు రకాలుగా.. వేదిక ఏదైనా సరే..** అందరినీ నవ్వించేలా, అలాగే అసలైన విషయాన్ని వారికి చేరవేసేలా మాట్లాడటం ఓ కళ అని పిల్లలకు తెలియజేయాలి. ప్రసంగం మధ్యలో సందర్భోచితంగా ఓ కథను చెప్పడం నేర్పాలి. అలా ఓ ప్రసంగంలో పలు రకాల హావభావాలుండాలనే నియమం ఉంటుందని అవగాహన కలిగించాలి. ఇందుకోసం సమయం ఉన్నప్పుడల్లా వారితో కథలు చెప్పించాలి. ఇది మాట్లాడే నైపుణ్యాలను పెంచుతుంది. ఇవన్నీ భయాన్ని దూరం చేసి ఎంతమంది ఎదుటైనా ధైర్యంగా మాట్లాడగలిగేలా చేస్తాయి.

**ఇంటికే..** కొందరు పిల్లలు ఇంట్లో అందరి ఎదుట గట్టిగా, ధైర్యంగా మాట్లాడతారు. తీరా బయటకెళ్లేసరికి భయం ఆవరిస్తుంది. లేదా సిగ్గుపడుతూ వెనుకడుగు వేస్తుంటారు. ఇటువంటి వారికి రోజూ చిన్న వ్యాయామంగా స్నేహితుల ముందు ఏదైనా ఒక విషయంపై మాట్లాడమని చెప్పాలి. ఆ అంశంపై ముందుగా వివరాలు సేకరించడం నేర్పాలి. నిర్ణీత సమయం అని లేకుండా సరదాగా సాగేలా చూస్తే చాలు. క్రమేపీ వారిలో కూడా భయం పోతుంది. మంచి వక్తలుగా మారతారు. ❑

# మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ విజయభేరి

## 56 పరుగుల తేడాతో లక్నోసూపర్‌జెయింట్స్ ఓటమి




**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ విజయ యాత్ర కొనసాగిస్తోంది. ప్రత్యర్థి ఎవరైనా సరే ధీటుగా ఎదుర్కొం టున్నది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌ను హార్ధిక్ పాండ్యాసేన చిత్తుగా ఓడించింది. 227 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 171 పరుగులుమాత్రమేచేసింది. దీనితో 56 పరుగుల తేడాతో సూపర్‌విక్టరీకొట్టింది గుజరాత్‌జట్టు. లక్నో బ్యాటర్లలో ఓపెనర్లు డీకాక్ 41 బంతుల్లో 70 పరుగులు, ఏడుఫోర్లుమూడు సిక్సర్లతో చెలరేగాడు.కైల్‌మేయర్స్ 32 బంతుల్లో ఏడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 48 పరుగులుచేసి ఇద్దరుమాత్రమే రాణించారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు.

గుజరాత్ బౌలర్లలో నాలుగు వికెట్లతో మోహిత్‌శర్మ దుమ్మురేపాడు. షమీ, నూర్ అహ్మద్, రషీద్‌ఖాన్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నోసూపర్‌జెయింట్స్‌కు సూపర్‌బోణీ వచ్చింది. ఆజట్టు ఓపెనర్లు రెచ్చిపోయి ఆడారు. క్వింటన్ డీకాక్, కైల్‌మేయర్స్ ఇద్దరూ పోటీపడిమరీ బౌండరీలు బాదేశారు. ఈ ఇద్దరి ధాటికి గుజరాత్ బౌలర్లు డిఫెన్స్‌లో పడ్డారు. ఈ క్రమంలో మొదటి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ప్రమాదకరంగా మారుతున్న ఈజోడికి బ్రేకులు వేసాడు మోహిత్‌శర్మ. 32 బంతుల్లో 48 పరుగులుచేసిన కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాట పట్టాడు. కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాటపట్టాడు. కైల్‌మేయర్స్ ఇచ్చిన క్యాచ్‌ని రషీద్‌ఖాన్ అద్భుతంగా పట్టాడు. దీనితో 88 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాతవచ్చిన దీపక్‌హుడా మళ్లీ నిరాశనే మిగిల్చాడు. 11 బంతుల్లో 11పరుగులుచేసి షమీ బౌలింగ్‌లోక్రీజును వీడాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా డీకాక్ తన అర్ధసెంచరీపూర్తిచేసాడు. అయితే ఆతనికి మరో ఎండ్‌లో సహకారంలేదు. మార్కస్ స్టొయినిస్ నాలుగు పరుగులు మాత్రమేచేసి మోహిత్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. దీనితో 130 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. తర్వాత దూకుడు మీదున్న క్వింటన్ డీకాక్‌కూడా 70 పరుగులుచేసి రషీద్‌ఖాన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

తర్వాత నికొలస్ పూరన్ మూడు పరుగులుమాత్రమేచేసి నూర్ అహ్మద్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత ఆయుష్ బదోని కాసేపు మెరుపులు మెరిపించాడు. అయితే అప్పటికే ఆలశ్యమయింది. చివరిలో బదోని కృణాల్‌పాండ్యాలను మోహిత్‌శర్మ ఔట్‌చేయడంతో లక్నో కథముగిసింది. అంతకుముందు గుజరాత్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. గుజరాత్‌జోరుకు లక్నో బౌలర్లు అల్లాడిపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 227పరుగులుచేసింది.

గిల్ 51 బంతుల్లో 94 పరుగులుచేసి నాటౌట్‌గానిలతిచాడు. ఏడుసిక్స్‌లు, రెండుఫోర్లుకూడా లాగేసాడు. వృద్ధిమాన్‌సాహా 43 బంతుల్లో 81 పరుగులుచేసాడు. పది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో రాణించాడు. ఇద్దరిధాటికి ఓదశలో గుజరాత్ ఇన్నింగ్స్ 250 పరుగుల దిశగాసాగింది. అఈయితే మిడిల్‌ఓవర్లలో గుజరాత్ బ్యాటర్లు కాస్త స్లో అవడంతో రెండుపరుగుల టార్గెట్‌కుమాత్రమే పరిమితం అయింది. హార్ధిక్ పాండ్యా 15 బంతుల్లో 25పరుగులు, డేవిడ్‌మిల్లర్ 12 బంతుల్లో 21పరుగులునాటౌట్‌గా నిలిచాడు. లక్నోబౌలర్లలో మోహిసిన్‌ఖాన్,అవేశ్‌ఖాన్‌లు చెరోవికెట్‌తీయగలిగారు.



## ఆర్సీబీ బౌలర్ సిరాజ్ తీరుపై నెటిజన్ల ఫైర్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్ ఆటతోనే కాకుండా తరచూ ఆటగాళ్లమధ్యజరిగే ఘర్షణలతోనూ వార్తల్లో నిలుస్తోంది లక్నో సూపర్‌జెయింట్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీగంభీర్‌మధ్యజరిగిన గొడవ మర్చిపోకముందే మరోవివాదం తలెత్తింది. ఢిల్లీతోజరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ ఢిల్లీ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తో వాగ్వాదానికి దిగాడు. మధ్యలోకలగచేసుకున్న డేవిడ్ వర్నార్‌తోసైతం గొడవపడ్డాడు. ఢిల్లీకేపిటల్స్ ఓపెనర్లు ఫిల్‌సాల్ట్, డేవిడ్ వార్నర్లు మ్యాచ్‌లో ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లు కొడుతూ స్కోరుబోర్డును పరుగులుపెట్టించారు. ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ బౌలింగ్‌లోనూ దంచికొట్టాడు. బౌండరీతో సిరాజ్‌కు వర్నార్ వెల్కమ్ పలికితే సాల్ట్‌సైతం భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. ఐదో ఓవర్‌లో సిరాజ్ మళ్లీ బౌలింగ్‌కు వచ్చాడు. ఆ ఓవర్‌లో తొలిరెండు బంతులను స్టాండ్స్‌లోకి పంపిన సాల్ట్‌మూడో బంతికి నాలుగుపరుగులుచేసాడు. నాలుగోబంతి ఎత్తులోనుండి వెళ్లడంతో అంపైర్ వైడ్‌గా ప్రకటించకపోవడంతో సాల్ట్ లెగ్ ఎంపైర్‌వైపు చూసాడు. లెగ్ అంపైర్ బంతిని చెక్‌చేసి వైడ్‌అని ప్రకటించాడు. అపుడు సిరాజ్‌నుచూసి సాల్ట్ ఏదో అన్నాడు. దీనితో సిరాజ్ ఆగ్రహంగా సాల్ట్‌పైకి దూసుకెళ్లాడు. మధ్యలోకి వచ్చిన వర్నార్‌కు సిరాజ్‌వేలు చూపిస్తూ వార్నింగ్ ఇచ్చాడు. తర్వాత సాల్ట్‌వైపుచూస్తూ తన నోటిపై వేలుపెట్టి నోరుమూసుకో అనేవిధంగ ఆసైగచేసాడు. అక్కడే ఉన్న ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్ సిరాజ్‌ను అక్కడినుంచి తీసుకెళ్లాడు. దీనితో ఇపుడు సిరాజ్‌పై పలువురు నెటిజన్లు మండిపడుతున్నారు.

## పిన్నవయసులోనే జైస్వాల్ రికార్డు



**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్ ఐపిఎల్ 16వ సీజన్‌లో తన ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఆదివారం ఎస్సార్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో జైస్వాల్ కొత్తరికార్డు సాధించాడు. 27 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద ఐపిఎల్‌లో వెయ్యిపరుగులు పూర్తిచేసిన పిన్నవయసు బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. రెండో పిన్నవయస్కుడని జైశ్వాల్‌ను క్రికెటర్లుప్రశ ంసించారు. 21 ఏళ్ల 130 రోజుల్లో 34 ఇన్నింగ్స్‌లో జైశ్వాల్ ఈఫీట్‌సాధించాడు. జైస్వాల్‌కంటేముందు రిషబ్‌పంత్ 20ఏళ్ల 218 రోజులు 35 ఇన్నింగ్స్‌లో వెయ్యిపరుగులుమార్క్ అందుకుని తొలిస్థానంలోనిలిచాడు.

## దాదాతో కోహ్లీ షేక్‌హ్యాండ్ నెట్టింట వైరల్!

**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ అధ్యక్షుడు టీమిండియా మాజీ సారథి సౌరబ్ గంగూలీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ మధ్య నెలకొన్న వివాదానికి తెరపడింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో గతనెల 15న ఢిల్లీకేపిటల్స్ రాయల్‌ఛాలెంజర్స్ జట్లమధ్య జరిగిన తొలిమ్యాచ్ సందర్భంగా గంగూలీకి కరచాలనం ఇచ్చేందుకు విరాట్ విముఖత చూపించాడు. సోషల్‌మీడియాలో ఆసంఘటన వైరల్ అయింది. తాజాగా శనివారం మరోసారి రెండుజట్లమధ్యపోరుజరిగింది. ఇందులో బెంగళూరుపై ఢిల్లీ అద్భుత విజయం సాధించింది. ఈ క్రమంలోనూ ఆర్సీబీ బౌలర్ సిరాజ్ ఢిల్లీ బ్యాటర్‌సాల్ట్‌లమధ్య స్వల్ప వాగ్వాదంచోటుచేసుకుంది. అయితే అంపైర్లు ఆటగాళ్లకు సర్దిచెప్పడంతో ఆది అంతటితో ఆగిపోయింది. మ్యాచ్‌ముగిసిన తర్వాత మాత్రం ఆసక్తికరసంఘటన జరిగింది. గతమ్యాచ్‌లో సౌరభ్ గంగూలీ కోహ్లీ ఒకరినొకరు ఆగ్రహంగా చూసుకోడం కరచాలనంచేసుకోడానికి విముఖత చూపించడంవంటివి జరిగితే ఈసారి మాత్రం గంగూలీ వద్దకువెళ్లిన విరాట్ ఆతడితో కరచాలనంచేసి కాసేపు ముచ్చటించాడు. దీనితో సోషల్‌మీడియాలో ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేసారు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈసారి లక్నోతో మ్యాచ్‌జరిగితే గౌతమ్ గంభీర్ కోహ్లీ ఇలాగే కలిసిపోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షించారు.



## సన్స్‌ఆఫ్ సెహ్వాగ్‌తో కోహ్లీ సరదా!

**మొహాలి:** ఢిల్లీకేపిటల్స్, ఆర్సీబీ జట్లమధ్య జరిగినపోటీలో విరాట్‌కోహ్లీని చూసేందుకు ఢిల్లీనుంచి కూడా అభిమానులు తరలివచ్చారు. గతంలో ఢిల్లీలో కోహ్లీ నివసించడం పశ్చిమ్‌విహార్‌లోని అద్దె ఇంట్లో ఉండే ఆతడితో పరిచయస్తులు అందరూ ఈమ్యాచ్ వీక్షించేందుకువచ్చారు. తర్వాత గుర్‌గాంవ్‌లోని డిఎల్‌ఎఫ్ ఫేజ్‌వన్‌లో సొంత ఇంటికి మారారు. బాలి వుడ్ నటి అనుష్కశర్మతో పెళ్లి తర్వాత తన కాపురం మొత్తం ముంబయికి షిఫ్ట్‌చేసాడు కింగ్‌కోహ్లీ. ఆలిబాగ్ ఏరియాలోని బంగ్లాలో నివసిస్తున్నాను. ఒకరకంగా విరాట్‌కోహ్లీ లోకల్‌బాయ్‌కావడంతో ఆతడినిచూడటానికి పెద్ద ఎత్తున ఫ్యాన్స్ వచ్చారు. మాజీ క్రికెటర్లుకూడా స్టేడియంలోకనిపించారు. టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్‌కుమారులు స్టేడియానికి వచ్చాఉడు. ఆర్యవీర్ సెహ్వాగ్, వేదాంత్ సెహ్వాగ్ విఐపి బాక్స్‌లోకూర్చుని మ్యాచ్ తిలకించారు. మ్యాచ్‌ముగిసిన తర్వాత ఇద్దరూ కోహ్లీని కలిసారు. వారితో సరదాగా ఫోటోలకు కోహ్లీ ఫోజులిచ్చాడు.

## జట్టులోంచి పోతాడనుకుంటే తల్లకిందులుచేస్తాడు!

### లక్నో జట్టుపై చెలరేగిన వృద్ధిమాన్‌సాహా



**అహ్మదాబాద్:** ఐపిఎల్ ఆరంభ సీజన్‌నుంచి ఆడుతున్న అతికొద్ది మంది క్రికెటర్లలో వృద్ధిమాన్‌సాహా ఒకడు. వికెట్‌కీపర్ అనే ట్యాగ్‌లైన్ ఉండటంతో సాహా ఇన్నేళ్లయినా ఐపిఎల్‌లోకొనసాగుతూ వస్తున్నాడు. ఈ 16 ఏళ్లలో ఎన్నోజట్లకు ఆడిన సాహా మంచి అనుభవం గడించాడు. గతేడాది సాహా గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లడం అరంగేట్రం ఏడాదిలోనే ఆజట్టు ఛాంపియన్‌గా నిలవడంతో సాహా జట్టులో రెగ్యులర్‌ప్లేయర్‌గా మారిపోయాడు.

తాజాగా ఐపిఎల్ 16వ సీజన్‌లో సాహా అంతగా రాణించిందిలేదు. ఒకటో రెండోమ్యాచ్‌ల్లో తన ప్రభావంచూపించిన సాహా త్వరగానే ఔట్ అయ్యాడు. వచ్చీరావడంతో బౌండరీలు సిక్సర్లు కొట్టాలనేప్రయత్నంతో వికెట్ పారేసుకున్నాడు. కెఎస్‌భరత్ లాంటి నాణ్యమైన వికెట్‌కీపర్ ఉన్నా పాండ్యామాత్రం సాహాకే అవకాశం ఇచ్చాడు. సాహాలో ఉన్న ప్రత్యేకత ఇక ఆడటంలేదు. జట్టులోచోటు ఉండదన్న పరిస్థితుల్లో బ్యాటింగ్‌తోరాణిస్తాడు. లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అదేజరిగింది. ఈ సైఈజన్లఓ సాహా తొలిసారి తన బ్యాటింగ్‌పవర్‌చూపించాడు. 43 బంతుల్లోనే 81 పరుగులుచేసినసాహా ఇన్నింగ్స్‌లో పదిఫోర్లు నాలుగుసిక్సర్లు లాగేసాడు.

# క్రెడిట్ కార్డులతో బీమా చెల్లింపులకు నో!

**న్యూఢిల్లీ, మే 7:** నగదు రహిత లావాదేవీలు ఇటీవల విపరీతంగా పెరిగిపోయాయి. రానున్న మూడేళ్లలో రోజువారీ పేమెంట్స్‌లో సగం డిజిటల్ చెల్లింపులేనని నివేదికలు చెబుతున్నాయి.




క్రెడిట్ కార్డుల వినియోగం మధ్య విపరీతంగా పెరిగిపోతోంది. బీమా చెల్లింపుల నుంచి వివిధ రకాల వ్యాపార లావాదేవీల వరకు వినియోగ దారులు వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే దీనికి అతి త్వరలో బ్రేక్ పడనుంది. బీమా పాలసీపై తీసుకున్న లోన్ల తిరిగి చెల్లింపు విధానంపై ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ తరహా లావాదేవీల్లో క్రెడిట్ కార్డు ద్వారా పేమెంట్ చేసే ఆప్షన్ నిలిపివేయాలని అన్ని జీవిత బీమా సంస్థలను ఉద్దేశించి సర్క్యులర్ విడుదల చేసింది. ఈ సూచనను వెంటనే అమల్లోకి తేవాలని ఆదేశించింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్, 1999లోని సెక్షన్ 14 కింద ఈ సర్క్యులర్‌ను ఐఆర్‌డిఎఐ జారీ చేసింది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ కూడా నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) టైర్-2 ఖాతాలలో సబ్‌స్క్రిప్షన్‌లు, కంట్రీబ్యూషన్‌ల కోసం క్రెడిట్ కార్డు చెల్లింపులు ఆమోదించడాన్ని నిలిపివేస్తున్నట్లు ఆగస్టు 2022 లో ప్రకటించింది. అప్పు తీసుకోవడమే పరమావధి అన్నట్లు అంతగా అవసరంలేకున్నా బీమా పాలసీపై కస్టమర్లు రుణాలకు వెళ్తున్నట్లు ఐఆర్‌డిఎఐ గుర్తించిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రక్రియ పేపర్ లెస్‌గా ఉండడంతో చాలాసులభంగా ఈలోన్లు ఆమోదం పొందుతున్నట్లు నిపుణులుపేర్కొంటున్నారు. అత్యవసర ఆర్థిక పరిస్థితుల్లో మిక్కిలి ఉపయోగకరమైన ఎంపికను తక్షణ అవసరాల కోసం ఎక్కువగా యాక్సెస్ చేస్తున్నట్లు రెగ్యులేటరీ దృష్టికి వెళ్లనట్లు భావిస్తున్నారు.

## లాభాలను పంచుతున్న స్మాల్‌క్యాప్ షేర్లు

**ముంబై, మే 7:** వరుసగా స్మాల్ క్యాప్ షేర్లు తమ ప్రతాపాన్ని నిరూపించుకుంటున్నాయి. తమను నమ్మి ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడి దారులకు దీర్ఘకాలంలో మంచి రాబడులను అందిస్తున్నాయి. స్టాక్ ఎంపికలోనే ఇదంతా ఉంటుందని నిపుణులు చెబుతుంటారు. మంచి ఫండమెంట్స్ చూసుకుని షేర్లలో పెట్టుబడులు పెట్టడం చాలా ముఖ్యం. కిల్బర్న్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ షేర్లు గడచిన 20 యేళ్ల కాలంలో పెట్టుబడి దారుల డబ్బును ఈ స్మాల్ క్యాప్ కంపెనీ 85 రెట్లు పెంచేసింది. తనను నమ్ముకున్న ఇన్వెస్టర్లకు కనకవర్షం కురిపిస్తూ మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. రూ.382.44 కోట్లు విలువైన స్మాల్‌క్యాప్ కంపెనీ గడచిన మూడు సంవత్సరాల్లో కూడా పెట్టుబడిదారులకు ఏకంగా 740 శాతం రాబడిని అందించింది. ఈ కంపెనీ పారిశ్రామిక ఉత్పత్తులను తయారు చేసే వ్యాపారంలో నిమగ్నమై ఉంది. మూడేళ్ల కిందట బిఎస్ఇలో షేర్ విలువ రూ.12.55 వద్ద ఉండగా, ప్రస్తుతంమార్కెట్లో స్టాక్ ధర రూ. 106.05 వద్ద ఉంది. ఎవరైనా ఇన్వెస్టర్ మూడేళ్ల కిందట కిల్బర్న్ ఇంజినీరింగ్ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం రూ.8.45 లక్షలకు చేరుకుంది. అలాగే ఎవరైనా 20 యేళ్ల కిందట ఈ కంపెనీలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం దీర్ఘకాలం కొనసాగించి నట్లయితే రూ.85.5 లక్షలకు చేరుకుని ఉండేది.




## 10 నెలల గరిష్టానికి విదేశీ నిల్వలు!

**ముంబై, మే 7:** భారత విదేశీ మారక నిల్వలు 10 నెలల గరిష్టానికి చేరాయి. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తాజా గణాంకాల ప్రకారం ప్రస్తుత యేడాది ఏప్రిల్ 28తో ముగిసిన వారానికి విదేశీ మారక నిల్వలు అంతకుముందు వారంతో పోలిస్తే 4.5బిలియన్ డాలర్లు పెరిగి 588.78 బిలియన్ డాలర్లకు చేరాయి. రూపాయి మారకానికి మద్దతిస్తూ ఆర్‌బిఐ జోక్యం చేసుకోవడంతో నిల్వలు పెరిగాయి. విదేశీ మారక నిల్వల్లో సింహ భాగమైన కరెన్సీ ఆస్తుల విలువ 4.996 బిలియన్ డాలర్లు పెరిగి 519.485బిలియన్ డాలర్లకు చేరిందని ఆర్‌బిఐ తెలిపింది. అయితే బంగారం నిల్వలు 494 మిలియన్ డాలర్లు తగ్గి 45.657 బిలియన్ డాలర్లకు చేరాయి. దేశంలో 2021 అక్టోబర్‌లో ఎప్పుడూ లేనంతగా విదేశీ మారకపు నిల్వలు 645 బిలియన్ డాలర్ల గరిష్ట స్థాయికి చేరాయి. అయితే అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయిపై ఒత్తిడి తలెత్తడంతో ఆర్‌బిఐ చర్యలు చేపట్టింది. దానికోసం పెద్ద ఎత్తున డాలర్లు ఖర్చు చేసింది. దాంతో ఇటీవల విదేశీమారకపు నిల్వలు కొంత మేర తగ్గాయి. ఈ క్రమంలో ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడం, ద్రవ్యోల్బణం కట్టడి, మూలధన వ్యయంపై దృష్టి, కరెంట్ ఖాతా లోటు తగ్గడం వంటి అంశాలు విదేశీ మారక నిల్వలు పెరిగేందుకు దోహదపడ్డాయని ఆర్‌బిఐ పేర్కొంది.



## అదానీ, టాటా పవర్‌లకు లాభాల జోరు

**ముంబై, మే 7:** దేశంలో ప్రైవేట్ విద్యుత్ రంగ సంస్థ అదానీ పవర్ తాజాగా తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. దీనికి ముందు టాటాల నేతృత్వంలో నడుస్తున్న టాటా పవర్ కూడా అద్భుతమైన ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో అదానీ పవర్ కంపెనీ రూ.5,242 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.4,645.47 కోట్లుగా ఉంది. యేడాది ప్రాతిపదికన 13శాతం అధిక లాభాన్ని నమోదు చేసింది. 2023 మొత్తం ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికాల్లో కలిగి కంపెనీ రూ.10,727 కోట్లను నికర లాభంగా నమోదు చేసింది. ఇక టాటా పవర్ కూడా లాభాల విషయంలో ఏ మాత్రం తగ్గనంటూ మంచి ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో నికర లాభం రూ.939 కోట్లుగా నమోదు చేసింది. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 48శాతం అధికమైంది. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరుపై రూ.2 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి కంపెనీ లాభం 3,810 కోట్ల రూపాయలుగా నిలిచింది.




## వాణిజ్యం

**ముంబై, మే 7:** యుపిఐ చెల్లింపులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న మొత్తాలకూ యుపిఐని వినియోగించడం ఇప్పుడు సర్వ సాధారణమైంది. ఏ చిన్న వస్తువు కొన్నా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి బ్యాంకు ఖాతాలోని డబ్బులు

## ఫోన్‌పేలో యుపిఐ లైట్ ఫీచర్

చెల్లించొచ్చు. ఇందుకోసం యుపిఐ పిన్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు పిన్ ఎంటర్ చేసే పని కూడా లేకుండా మరింత సులభంగా చెల్లింపుల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) యుపిఐ లైట్ ఫీచర్‌ను తీసుకొచ్చింది. గతేడాది సెప్టెంబర్‌లోనే దీనిని ప్రవేశపెట్టింది. ఇప్పటికే పేటిఎం ఈ ఫీచర్‌ను ప్రారంభించింది. తాజాగా ఫోన్‌పే కూడా అదే జాబితాలో చేరింది. యుపిఐ లైట్ అంటే చిన్న మొత్తాల డిజిటల్ చెల్లింపుల కోసం తీసుకొచ్చిన ఫీచర్. సాధారణంగా పేమెంట్ చేయాలంటే యుపిఐ పిన్ తప్పనిసరి. ఈ ఫీచర్ యాక్టివేట్ చేసుకుంటే సింగిల్ క్లిక్‌తో పిన్ ఎంటర్‌చేసే పనిలేకుండా చెల్లింపులు చేయొచ్చు. ఇందుకోసం వ్యాలెట్‌లో కొంత మొత్తం యాడ్ చేయాల్సి ఉంటుంది. ఒకేసారి గరిష్టంగా రూ.2వేల వరకు అమౌంట్ యాడ్ చేసుకోవచ్చు. ఒకసారి రూ.200 వరకూ లావాదేవీని సింగిల్ క్లిక్‌తో పూర్తి చేయొచ్చు. ఒకవేళ బ్యాంకు సేవల్లో అంతరాయం ఉన్నా పేమెంట్ చేయడానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. సత్వరమే లావాదేవీ పూర్తి చేయొచ్చు.




## చాట్‌జిపిటీకి ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి ఓకే..

**వాషింగ్టన్, మే 7:** ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో ప్రస్తుతం సంచలనాలు సృష్టిస్తోంది ఏఐ టూల్ చాట్‌జిపిటి. ఇది మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాబోతోందని, లక్షల ఉద్యోగాలు రానున్న కాలంలో పోనున్నాయని వార్తలు వెల్లువెత్తుతున్నాయి. అయితే దీనిపై ఇన్ఫోసిస్ ఫౌండర్ ఎన్ నారాయణ మూర్తి తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. టెక్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన 76 యేళ్ల నారాయణ మూర్తి పెరుగుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలి జెన్స్ ఉపయోగం గురించి మాట్లాడారు. జ్ఞానాన్ని పెంచుకునేందుకు చాట్‌జిపిటి ఆధునిక కాలంలో మంచి సాధనమని మూర్తి వెల్లడించారు. మానవ మెదడు చాలా శక్తివంతమైనదని, ఇది చాట్‌జిపిటి లాంటి ఏఐ టూల్స్ కంటే అత్యుత్తమంగా అవసరానుగుణంగా మార్పులు చేసుకోగలదని అన్నారు. అందువల్ల వేగంగా చాట్‌జిపిటి విస్తరించడంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఇలాగే 80ల దశకంలో కోడ్ జనరేటర్లు వచ్చినప్పుడు యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోతుందని ఆందోళనలు వెల్లువెత్తాయని, అయితే మానవ మేధస్సు వాటి కంటే అత్యుత్తమ పనితీరుతో పెద్ద సమస్యలకు పరిష్కారా లను చూపారన్నారు.




## బ్లూస్టోన్‌లో టీమ్‌సెక్ 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి!

**బెంగళూరు, మే 7:** రతన్ టాటా మద్దతు గత బెంగళూరుకు చెందిన ఆభరణాల కంపెనీ బ్లూస్టోన్‌లో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని సింగపూర్ స్టేట్ ఇన్వెస్టర్ టీమ్‌సెక్ ఆలోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ పెట్టుబడి ద్వారా బ్లూస్టోన్‌లో సుమారు 20శాతం వాటా ఆ కంపెనీకి సొంతం కానుంది. తర్వాత క్రమంగా ఈ పెట్టుబడి 500 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని తెలిసింది. కరోనా మహమ్మారి తర్వాత క్రమంగా ఆభరణాలకు డిమాండ్‌పెరుగుతుంది. చైనా తర్వాత ఇండియా రెండవ అతిపెద్ద ఆభరణాలను వినియోగించే దేశంగా ఉంది. బ్లూస్టోన్ స్టోర్లను విస్తరించడానికి ఇదే సరైన సమయం. ఈ ఒప్పందం ద్వారా భారత్ మార్కెట్లో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ వ్యాపారం పుంజుకుంటుందని బ్లూస్టోన్ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని చర్చలు సఫలమైతే జులై-సెప్టెంబరు నాటికి డీల్ కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. బ్లూస్టోన్ 2024 నాటికి 300 స్టోర్లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ ఒప్పందం గురించి టీమ్‌సెక్ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.